epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం
29-12-2024 ఆదివారం
సంపుటి: 30 సంచిక: 331
పేజీలు: 10+4 వెల: 8.00
WWW.VAARTHA.COM
fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

# మరింత నాణ్యమైన వైద్య సేవలు


శనివారం వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు నిర్ణయం: సిఎం చంద్రబాబు**

**108 అంబులెన్స్ సిబ్బంది, డ్రైవర్లకు అదనంగా రూ.4వేలు**

**ఇన్సూరెన్స్ పద్ధతిలో ఎన్టీఆర్ వైద్యసేవ**

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సిఎం చంద్రబాబు వెల్లడించారు.,. వైద్య ఆరోగ్యశాఖను మళ్లీ గాడిన పెట్టి, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పలు కీలక ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతెలిపారు. ఉండవల్లి లోని తననివాసంలో వైద్య ఆరోగ్య శాఖపై >>2


శనివారం న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్ పార్థివ దేహంవద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ తదితరులు

# మన్మోహన్‌కు కన్నీటి వీడ్కోలు

## న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

2లో



**మెల్‌బోర్న్‌లో నితీష్‌రెడ్డి సిక్సర్ల రికార్డు..**

**కడప జిల్లాలో**

## ఘోర విషాదం

**ఒకే కుటుంబంలో నలుగురు మృతి**

2లో






# మెల్‌బోర్న్‌లో నితీష్‌రెడ్డి సిక్సర్ల రికార్డు..

**మెల్‌బోర్న్, డిసెంబరు 28:** బాక్సింగ్‌డే టెస్టులో యువ ఆటగాడు నితీష్‌కుమార్‌రెడ్డి తన మొదటి హాఫ్ సెంచరీ సాధించి 'పుష్ప' తరహాలో సంబరాలు చేసుకున్న తర్వాత, సెంచరీ చేయడం విశేషం.అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024,25 నాలుగో టెస్ట్ మ్యాచ్ మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతోంది. తాజాగా భారత యువ ఆటగాడు నితీశ్‌కుమార్ రెడ్డి సెంచరీ చేయడం చర్చనీయాంశంగా మారింది. నితీష్‌కుమార్‌కి ఇదే తొలి టెస్టు సెంచరీ కాగా, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సూపర్, గ్రేట్ అని మెచ్చుకుంటూ కామెట్లు చేస్తున్నారు. ఆస్ట్రేలియాపై నితీష్ కుమార్‌రెడ్డి తన టెస్టు కెరీర్‌లో తొలి అర్ధసెంచరీని నమోదు చేసి, తాజాగా సెంచరీ కూడా పూర్తి చేశాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న తన టెస్ట్ కెరీర్‌లో మూడో మ్యాచ్‌లో ఆరో ఇన్నింగ్స్‌లో ఆయన ఈ అర్ధసెంచరీని సాధించాడు. మిచెల్ స్టార్క్ వేసిన వైడ్ డెలివరీలో నితీష్ బంతిని ఆఫ్ సైడ్‌లోకి ముందుకు పంపించాడు. ఆ క్రమంలో నితీష్ మొదటి టెస్ట్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఈ అద్భుతమైన షాట్ తర్వాత నితీష్ టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ పుష్ప సినిమా స్టైల్‌లో తన క్రికెట్ బ్యాట్‌ను తగ్గేదేలే అంటూ ఒక స్టిల్ ఇచ్చాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో నితీష్ భారత్ తరఫున టెస్టు క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఆడిన ప్రతి టెస్టు మ్యాచ్‌లో నితీష్ 40కి పైగా పరుగులు చేశాడు.

**నితీష్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు :**

బోర్డర్ గవాస్కర్ టెస్ట్ ట్రోఫీ 2024లో ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్‌లో జరుగుతున్న నాలుగవ టెస్టు మ్యాచ్‌లో సెంచరీ సాధించిన విశాఖపట్నం యువకుడు కె.నితిష్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. టెస్టు మ్యాచ్‌లలో ఈ ఘనత సాధించిన భారతీయ క్రికెటర్లలో మూడో అతి పిన్న వయస్కుడు కావడం మరింత సంతోషం కలిగిస్తున్నదన్నారు. రంజీలో ఆంధ్రా తరఫున ఎన్నో విజయాలు సాధించిన నితీష్ అండర్ 16లో సైతం అద్భుత విజయాలు అందుకున్న విషయం మనకు తెలిసిందేనని అన్నారు. ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని, భారత క్రికెట్ జట్టులో ఉండి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప జేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

**మంత్రి లోకేశ్ అభినందనలు:** మెల్‌బోర్న్ టెస్టులో శతకం సాధించిన నితీశ్‌కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. విశాఖ కుర్రాడు నితీష్‌రెడ్డి ఆసీస్‌పై అద్భుత శతకం చేశారని కొనియాడారు. ఒత్తిడిలోనూ నితీష్ అద్భుత శతకం సాధించారని, అతని ధైర్యం, పట్టుదల, సంకల్ప శక్తిని చూసి గర్విస్తున్నామన్నారు.

**నితీష్‌కు రూ.25 లక్షలు నగదు ప్రోత్సాహం:**

ఎసిఎ తరఫున క్రికెటర్ నితీశ్‌కు రూ.25 లక్షలు నగదు ప్రోత్సాహకాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. నితీష్‌కు అభినందనలు తెలిపిన శివనాథ్, త్వరలోనే సిఎం చేతుల మీదుగా నగదు బహుమతిని అందిస్తామని అన్నారు. దేశంలోనే అత్యాధునిక వసతులతో స్టేడియాన్ని అమరావతిలో నిర్మిస్తామని, ఐపిఎల్ మ్యాచ్‌లు ఆడేలా విశాఖ స్టేడియం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఎపికి కూడా ఐపిఎల్ టీమ్ ఉండేలా ఎసిఎ ఆలోచన చేస్తోందని వెల్లడించారు.



శనివారం మెల్‌బోర్న్ టెస్ట్‌లో సెంచరీ చేసిన నితీష్ కుమార్ రెడ్డి



నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ పాడెమోసిన రాహుల్ గాంధీ



శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# మన్మోహన్‌కు కన్నీటి వీడ్కోలు

### న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్‌ఘాట్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

### కడసారి భౌతిక కాయాన్ని దర్శించి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు ఖర్గే, సోనియా, రాహుల్, తెలంగాణ సిఎం రేవంత్ తదితర ప్రముఖ నేతలు

### భూటాన్ రాజు వాంగ్చుక్, మారిషస్ విదేశాంగమంత్రి తదితర విదేశీ ప్రముఖులు సైతం హాజరు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహానికి లక్షలాది మంది కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు ముగిశాయి. ఎఐసిసి ప్రధాన కార్యాలయం నుంచి ఆర్మీ ఫిరంగిరైలులో పార్థివదేహాన్ని ఉంచిన అంతిమయాత్ర ఊరేగింపుగా సాగిన తర్వాత ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. మన్మోహన్ చితికి ఆయన పెద్దకుమార్తె ఉపిందర్‌సింగ్ నిప్పంటించారు. మన్మోహన్‌సింగ్‌ను గురుతుల్యుడుగా భావించే కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ పాడె మోశారు. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, కిరణ్‌రిజిజు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా హాజరై మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తుది వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. ఆ సమయంలో మూడు సైన్యాలు మాజీ ప్రధానికి సెల్యూట్ చేశాయి. ఈక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహాన్ని త్రివర్ణ పతాకంతో కప్పి ఉంచారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగమంత్రి, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు సందర్శనార్థం శనివారంఉదయం ఎఐసిసి ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంకగాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపి మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడి నుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటేఉన్నారు. 92 యేళ్ల మన్మోహన్‌సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటి వద్ద అకస్మాత్తుగా స్పృహకోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు

**అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతాపం..**

అంతకుముందు మన్మోహన్‌సింగ్ మరణానికి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్‌సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

# ప్రభుత్వ కార్యాలయాలు వైఎస్సార్సీ జాగీర్లు కాదు

### 11 మంది ఎమ్మెల్యేలనే ఇచ్చినా వైఎస్సార్సీకి బుద్ధిరాలేదు: డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

**గాలివీడు, డిసెంబర్ 28(ప్రభాతవార్త):** ప్రభుత్వ కార్యాలయాలు వైఎస్సార్సీ జీగీర్లు కాదని, అధికారులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడుతో కలిసి గాలివీడు పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జవహర్‌బాబుపై జరిగిన దాడిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపిపి కుమారుడు జల్లా సుదర్శన్‌రెడ్డి ఎంపిపి ఛాంబర్ తాళాలు ఇవ్వాలని అడుగగా ఎంపిపి పద్మావతమ్మ వస్తే ఇస్తానని, ఇతరులకు ఇవ్వలేమని సమాధానమివ్వగా ఉద్వేగంతో ఊగిపోయిన జల్లా సుదర్శన్‌రెడ్డి ఆయన అనుచరుడు వెంకటరెడ్డి మరో 15 మంది అనుచరులతో ఎంపిడిఒను తన గదిలో నిర్బంధించి ఎంపిడిఒ ఛాతిపై సుదర్శన్‌రెడ్డి తన్ని కింద పడవేసి పిడిగుద్దులతో, కుర్చీలతో అమానుషంగా దాడి చేశారన్నారు. అక్కడితో ఆగక అడ్డొచ్చిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా చితకబాదారన్నారు. వెంటనే అప్రమత్తమైన కార్యాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది తలుపులు బద్దలు కొట్టి ఎంపిడిఒను రక్షించారన్నారు. అంతటి దాడికి పాల్పడిన సుదర్శన్‌రెడ్డి తన అనుచరులు దర్జాగా మరో గంట వరకు ఎంపిడిఒ కార్యాలయంలో స్వైరవిహారం చేయడం వారి బరితెగింపుకు నిదర్శనమన్నారు. సత్వరం స్పందించిన ఎస్ఐ రామకృష్ణ, సీఐ కొండారెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకుని దాడులకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. వైసీపీ నాయకుడు జల్లా సుదర్శన్‌రెడ్డికి ఇలాంటి దాడులు కొత్తేమీ కాదని గతమంతా కూడా నేరచరిత్రేనన్నారు. గతంలో గాలివీడు మండలంలో ఎంపిడిఒలుగా విధులు నిర్వహించిన ప్రతాప్, శ్రీనివాసులురెడ్డి, శేఖర్‌నాయక్‌లపైకూడా అనేకమార్లు తన అనుచరులతో దాడులకు పాల్పడ్డారన్నారు. వైకాపాకు ప్రజలు 11 మంది ఎమ్మెల్యేలను కట్టబెట్టి బుద్ధి చెప్పినా ఇంకా వారికి బుద్ధి రాలేదన్నారు. ఉపాధి పనులకు అనుమతుల విషయంలో వైకాపా మండలాధ్యక్షులు అడ్డు తగులుగుతున్నారని ఇకపై అభివృద్ధికి అడ్డుతగిలితే సహించబోమని 14 రోజుల సమయం ఇచ్చి అప్పటికీ వారు స్పందించి వారి గౌరవాన్ని వారు దక్కించుకోకపోతే కలెక్టర్ విచక్షణా అధికారులు ఉపయోగించకునేలా చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. ఎంపిడిఒ జవహర్‌బాబుపై దాడులకు పాల్పడిన వారందరికీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. ఇలంటి దాడులపై ఇప్పటికే జిల్లా ఎస్పీ చట్టపరంగా నిక్కచ్చిగా వ్యవహరించాలని సూచించామన్నారు. అవసరమైతే డిజిపితో చర్చించి కఠినమైన చర్యలు తీసుకునేలా ముందుకెళ్తామన్నారు. ఇక్కడి చర్యలు ఏ స్థాయిలో ఉంటాయో చెప్పడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు అండగా మేము ఉంటామన్న భరోసా కల్పించడానికే వచ్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుఎంతో సహనంతో ఉన్నారని, అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారన్నారు.వైసీపీ నాయకులు పిచ్చిపిచ్చి వేషాలు వేసి అధికారు లను భయబ్రాంతులకు గురిచేస్తే అన్నమయ్య జిల్లాలోనే క్యాంపు ఆఫీసును ఏర్పాటు చేసుకుని రౌడీమూకలను ఏరివేస్తానని హెచ్చరించారు.

# మరింత నాణ్యమైన వైద్యసేవలు

>> శనివారం సిఎం సమీక్ష చేశారు. వైద్య శాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై వైద్య ఆరోగ్య శాఖ దృష్టిపెట్టాలని సిఎం సూచించారు. 104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలసుకునే విధానాన్ని పైలెట్‌గా ప్రారంభించాలని సిఎం నిర్ణయాంచారు. ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్ కార్డ్ ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సిఎం అన్నారు. వైద్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రచించాలని సిఎం సూచించారు.కొత్త అంబులెన్స్‌ల కొనుగోలుకు నిర్ణయం, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం, 108, 104 సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవను బీమా విధానంలో తీసుకువచ్చి నాణ్యమైన వైద్యసేవలు అందించే విషయంపైనా అధికారులతో సిఎం చర్చించారు. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో కీలకమైన 104 అంబులెన్స్‌లను బలోపేతం చేసేందుకు ల్యాబ్ టెక్నీషియన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల టెస్టులు చేసే సౌలభ్యాన్ని మళ్లీ తీసుకురానున్నారు. 108 సిబ్బందికి అదనంగా రూ.4 వేలు108 సర్వీసులో సిబ్బంది, డ్రైవర్ 12 గంటల పాటు డ్యూటీలో ఉంటారని.. వీరికి జీతంతో కలిపి అదనంగా రూ.4 వేలు చెల్లించేవారు. అయితే గత ప్రభుత్వం రూ.2 వేలు మాత్రమే ఇచ్చింది. దీన్ని తిరిగి పెంచి....గతంలో ఇచ్చినట్లు ఇకపై జీతానికి అదనంగా రూ.4 వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. 58 మహాప్రస్థానం వాహనాలను సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా అందుబాటులోకి తేనున్నారు. దీనికి యేడాదికి రూ.9.45 కోట్లు అదనంగా ఖర్చు అవనుంది. ఆరోగ్య బీమాతో నాణ్యమైన వైద్య సేవలుఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్లమందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా....ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభిచనున్నారు. పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్‌లో ఉన్న బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులు అందరికీ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను కూడా పరిశీలించి అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అదే విధంగా జన్ ఔషధి మందుల షాపులను ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో ఘోర విషాదం

**పులివెందుల, డిసెంబరు 28, ప్రభాతవార్త :** వ్యవసాయం అనుకూలించక కాలం కలిసి రాక అప్పుల ఊబిలో చిక్కుకుని కనికరం లేని కఠినాత్ముల హింసను భరించలేక ఒక అన్నదాత కుటుంబం అంతా ఆశువులు బాసిన సంఘటన పులివెందుల నియోజకవర్గం లోని సింహాద్రిపురం మండలంలోని దిద్దెకుంట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సింహాద్రిపురం మండల ఎస్సై తులసి నాగ ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దిద్దెకుంట గ్రామానికి చెందిన కొమ్మెర నాగేంద్ర(40), భార్య వాణి(38), కుమారుడు భార్గవ్(13) కుమార్తె గాయత్రి(12) లు శుక్రవారం రాత్రి ఆత్మ హత్య చేసుకున్నారు. దిద్దెకుంట నుంచి రావుల కొలను గ్రామంలోని తమ పొలం వద్దకు మొదటగా భార్యను, తర్వాత కుమార్తెను చివరగా కుమారుని తీసుకెళ్లి తాడుతో మెడను చిదివేసి హత్య చేసిన అనంతరం తాను ఉరి వేసుకుని మృతిచెందడం జరిగింది. ఇంట్లో ఎవరూలేకపోవడంతో నాగేంద్ర తల్లి పొరుగు వారికి సమాచారం ఇవ్వడంతో అందరూ వెతకగా పొలంవద్ద మృతదేహాలు కనిపిం చాయి. వెంటనే మృత దేహాలను పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బావ మరిది రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**అప్పుల బాధ తోనే ఆత్మహత్య :**

అప్పులు అధికం కావడంతోనే తనతో పాటు కుటుంబ సభ్యులందరని నాగేంద్ర చంపి తానూ ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. తనకు ఉన్న 1.42 ఎకరాల పొలంలో చీనీ సాగు చేస్తున్నారు. అదేవిధంగా మరో 15 ఎకరాలు కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో కౌలుకు తీసుకున్న పొలం నుంచి ఆశించిన మేర దిగుబడులు రాకపోవడంతో పాటు పెట్టుబడి వ్యయం పెరిగి అప్పుల పాలయ్యారు. దాదాపు రూ20 లక్షలు బయటివ్యక్తులనుంచి అప్పులు తీసుకున్నట్లు తెలిసింది. ఏది కలసి రాకపోవడం అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడి పెట్టడంతో చేసేది ఏమీ లేక ఆత్మ హత్య చేసుకోవాలని నాగేంద్ర నిర్ణయించుకున్నట్లుంది. తానుచనిపోతే తనకుటుంబం కూడా వీధిన పడుతుందని కుటుంబంతో సహా ఉరివేసుకుని మృతి చెందాడు.

## వారం - వర్జ్యం

తేది : 29-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి తె.4.02
జ్యేష్ట రా.11.21
వర్జ్యం : తె.4.04-5.45
దు.సా.4.18-5.02
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. మిత్రుల పరిచయాలు.

**వృషభం:** పనులన్నీ ఆశావహంగా పూర్తికాగలవు. ప్రయత్నాలలో పురోగతిని సాధిస్తారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ధనలాభం కలుగుతుంది.

**కర్కాటకం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విషయాలు గ్రహిస్తారు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలు చర్చిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** వ్యతిరేక వాతావరణంలోను అనుకూల ఫలితాలను సాధిస్తారు. పలుకుబడి పెరుగుతుంది.

**వృశ్చికం:** స్వంత మనుషులు ఆత్మీయులని భావించిన వారి కోసం మీ పరపతిని ఉపయోగిస్తారు.

**ధనుస్సు:** జీవితసారం ఏమిటి అనే వైరాగ్యధోరణిని కనబరుస్తారు. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉండవు.

**మకరం:** ప్రత్యర్థుల నుండి గట్టిపోటీని ఎదుర్కొంటారు. అయినా నిలబడతారు.

**కుంభం:** విదేశీయాన ప్రయత్నాలు సానుకూలపడతాయి. ముందుచూపుతో వ్యవహరించగలుగుతారు.

**మీనం :** స్వయంకృతాపరాధాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Results of 28/12/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 539295
2nd Prize Rs.7000/- 87356
3rd Prize Rs.3500/-
36020 43097 43458 53659 57872
59876 64967 67835 78321 99806
4th Prize Rs.200/-
1257 1448 1709 2365 3022
3313 4120 4776 4876 7242
5th Prize Rs.100/-
0529 0700 1347 2155 3244
4008 4612 5406 7451 7723
6th Prize Rs.50/-
0106 1930 3847 5793 7307 8782
0322 2000 3881 5890 7459 8783
0481 2049 3906 6265 7540 8902
0629 2126 3935 6308 7690 8911
0680 2226 4001 6313 7696 8963
0745 2396 4081 6497 7721 9067
0759 2448 4242 6517 7804 9107
0841 2620 4402 6549 7853 9215
0907 2667 4716 6582 7894 9416
0933 2693 4947 6594 8047 9457
0954 2770 5254 6641 8066 9542
1096 3224 5275 6748 8135 9621
1178 3483 5319 6915 8379 9771
1364 3489 5390 6991 8407 9778
1658 3522 5416 7066 8505 9885
1774 3641 5494 7097 8670
1908 3724 5618 7190 8700

**SINGAM SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 893644
2nd Prize Rs.7000/- 60152
3rd Prize Rs.3500/-
01019 23961 35313 54708 61616
70069 75408 87257 89014 93318
4th Prize Rs.200/-
0027 0960 1004 1718 2213
3403 4897 7052 8078 8444
5th Prize Rs.100/-
0881 4118 4409 5464 5590
7136 7994 8038 8099 9319
6th Prize Rs.50/-
0126 1892 3372 5033 6391 8527
0147 2058 3467 5108 6590 8543
0174 2075 3659 5138 6602 8551
0350 2108 3807 5477 6903 8569
0448 2114 3906 5508 7039 8790
0718 2151 3942 5703 7151 9104
0749 2329 4053 5715 7490 9130
0783 2340 4176 5742 7686 9237
0847 2363 4198 5888 7747 9331
0917 2472 4209 5908 7757 9368
0984 2743 4251 5935 7786 9732
1013 3023 4432 5971 7871 9733
1027 3026 4470 6045 7977 9824
1028 3072 4608 6262 7986 9934
1416 3240 4721 6331 8207 9944
1480 3339 4727 6338 8320
1675 3345 4731 6343 8333

**KUIL SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 512139
2nd Prize Rs.7000/- 45792
3rd Prize Rs.3500/-
18231 26859 31383 36010 46575
46779 48671 69051 75624 98514
4th Prize Rs.200/-
0096 0905 1723 3117 5465
5524 6582 7655 9224 9717
5th Prize Rs.100/-
0766 1871 3751 3937 4457
5126 5533 6188 7979 9387
6th Prize Rs.50/-
0093 1575 3520 4550 6116 8726
0246 1623 3528 4678 6282 8942
0278 1773 3601 4791 6392 8958
0305 1799 3669 4811 6485 9152
0365 1980 3758 4872 6684 9296
0491 2030 3903 5057 6919 9392
0666 2445 4022 5069 6953 9511
0791 2588 4057 5108 7166 9544
0804 2631 4071 5129 7654 9618
0839 2971 4203 5221 7901 9668
1115 2991 4278 5320 7983 9710
1138 2993 4299 5479 8079 9756
1207 3126 4381 5799 8125 9771
1314 3226 4435 5821 8161 9808
1330 3345 4495 5891 8238 9849
1458 3396 4542 5927 8473
1540 3482 4548 6049 8537

**ROSA SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 477333
2nd Prize Rs.7000/- 56917
3rd Prize Rs.3500/-
15954 18628 22083 28468 41180
57990 77448 83632 92976 97142
4th Prize Rs.200/-
0073 0541 0792 1905 2679
2735 2783 4387 4598 7605
5th Prize Rs.100/-
1046 1910 2042 2250 2935
5979 6153 6910 7552 9680
6th Prize Rs.50/-
0042 2091 3202 4792 6995 9016
0489 2125 3436 4811 7020 9084
0538 2320 3587 5056 7091 9192
0691 2469 3597 5060 7137 9349
0754 2472 3648 5130 7145 9374
0939 2492 3651 5221 7253 9390
1089 2552 3696 5351 7449 9440
1144 2576 3710 5552 7510 9445
1198 2695 3749 5924 7683 9527
1333 2720 3975 6002 7776 9762
1341 2846 3988 6199 8056 9796
1343 2857 4318 6628 8125 9816
1534 2886 4345 6657 8346 9821
1731 2924 4401 6706 8403 9885
1739 2982 4545 6840 8780 9918
1918 3069 4567 6948 8956
2063 3107 4694 6991 8986

**KUMARAN SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 824939
2nd Prize Rs.7000/- 52816
3rd Prize Rs.3500/-
42573 43550 56383 56865 58362
62376 64854 73337 84817 93462
4th Prize Rs.200/-
1703 1708 2972 4225 5465
5979 8015 8266 8740 8971
5th Prize Rs.100/-
1276 3016 4641 6851 7566
7846 9022 9427 9766 9891
6th Prize Rs.50/-
0208 1269 2413 4921 6663 8466
0212 1454 2627 4928 6911 8709
0299 1469 2817 4982 6980 8823
0373 1504 3079 5012 7148 8899
0605 1564 3117 5088 7189 8929
0633 1668 3254 5215 7207 8951
0761 1679 3372 5336 7398 8970
0899 1797 3525 5368 7433 8979
0921 1825 3599 5445 7444 9273
0937 2043 3799 5803 7521 9366
0945 2070 4139 5934 7775 9437
1016 2073 4150 5971 7798 9473
1062 2099 4712 6223 7860 9529
1118 2217 4734 6380 8038 9621
1211 2241 4792 6390 8133 9947
1229 2285 4805 6636 8253
1240 2405 4919 6657 8389

**VISHNU SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 136798
2nd Prize Rs.7000/- 48252
3rd Prize Rs.3500/-
10398 27423 28094 28474 30534
30535 49815 68873 79472 85548
4th Prize Rs.200/-
0889 3129 4270 4423 4781
4907 5202 5833 5948 8343
5th Prize Rs.100/-
1714 2232 4594 5792 6623
6975 8280 8296 8560 9642
6th Prize Rs.50/-
0240 2109 3896 5409 7284 8583
0337 2144 4017 5442 7364 8783
0338 2216 4075 5589 7383 8832
0543 2245 4137 5699 7421 8835
0710 2289 4208 5719 7467 8880
1237 2424 4297 5728 7478 8948
1362 2507 4347 6015 7509 8980
1431 2672 4852 6130 7566 9223
1448 2741 4878 6386 7683 9279
1494 2799 4969 6392 7727 9355
1509 2915 4990 6420 7942 9384
1575 3108 5175 6589 8062 9438
1577 3332 5196 6590 8097 9519
1719 3485 5216 6789 8105 9783
1760 3531 5286 6826 8150 9801
1923 3589 5333 6927 8154
1972 3731 5381 7116 8430

## THE GOVERNMENT OF BODOLAND

Results of 28/12/2024
M.R.P. ₹.2/-

**DEAR SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 982690
2nd Prize Rs.7000/- 10764
3rd Prize Rs.3500/-
01293 09616 15369 39233 64204
67663 71620 81118 81396 88789
4th Prize Rs.200/-
0411 1587 1843 2992 3103
3217 3663 3869 4782 8957
5th Prize Rs.100/-
1067 4360 5215 5519 6702
7042 8005 8094 8175 9542
6th Prize Rs.50/-
0049 1666 3274 4777 7062 9081
0141 1757 3345 5043 7126 9119
0150 1821 3376 5044 7188 9144
0400 1936 3404 5259 7457 9207
0550 1962 3443 5329 7707 9369
0662 2044 3552 5454 7734 9379
0737 2598 3691 5502 7757 9410
0791 2630 3704 5666 7793 9493
0849 2646 3814 5902 7896 9509
0928 2772 3890 5986 7915 9655
1070 2927 3942 5996 8406 9660
1122 3039 3970 6017 8532 9770
1141 3047 3974 6058 8640 9826
1261 3054 4197 6092 8660 9852
1391 3099 4271 6207 8771 9943
1414 3143 4533 6332 8828
1465 3224 4598 6780 9041

**THANGAM SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 378175
2nd Prize Rs.7000/- 77153
3rd Prize Rs.3500/-
35162 38039 39686 46896 55732
72162 86552 92344 94653 97166
4th Prize Rs.200/-
0777 2110 2705 5444 6467
7155 7434 8285 8388 8438
5th Prize Rs.100/-
0565 1792 3295 3520 5103
5489 5826 6048 9058 9146
6th Prize Rs.50/-
0141 2174 3749 5120 6369 8073
0161 2184 3781 5171 6378 8219
0193 2198 3794 5370 6398 8327
0389 2384 3974 5425 6419 8348
0593 2394 4060 5448 6572 8489
0747 2407 4079 5556 6671 8647
0801 2410 4146 5647 6702 8917
0850 2564 4306 5664 6951 8962
1073 2751 4316 5894 7061 9011
1298 2921 4323 5918 7226 9328
1343 2943 4450 5942 7351 9359
1553 3036 4542 6003 7369 9685
1726 3344 4680 6028 7480 9691
1810 3434 4729 6079 7534 9789
1937 3473 4886 6151 7569 9923
1956 3524 4983 6258 7841
2142 3592 4992 6363 7878

**ABBLE SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 764302
2nd Prize Rs.7000/- 15646
3rd Prize Rs.3500/-
03246 03508 18933 27511 31797
41157 49586 57450 65959 72110
4th Prize Rs.200/-
1750 2886 3087 3412 3902
5517 6383 6611 8612 9441
5th Prize Rs.100/-
0095 0588 2997 3065 5302
5363 7121 8707 9069 9639
6th Prize Rs.50/-
0487 2275 3363 5561 7128 8941
0511 2383 3469 5648 7182 8945
0708 2534 3772 5758 7467 8980
0840 2548 4091 5798 7486 9088
0969 2670 4214 5824 7519 9156
1064 2752 4323 5842 7647 9176
1092 2783 4329 5915 7939 9204
1146 2826 4355 6005 7983 9385
1281 2827 4434 6159 8170 9424
1346 2862 4609 6309 8184 9685
1466 2869 4680 6617 8209 9757
1541 2957 4748 6643 8279 9839
1605 2970 4773 6769 8565 9900
1653 3031 4790 6848 8646 9908
1762 3139 4817 6914 8752 9974
2218 3225 4933 6958 8861
2225 3357 5052 7102 8915

**NALLANERAM SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 635760
2nd Prize Rs.7000/- 59686
3rd Prize Rs.3500/-
02649 19916 20642 66019 68711
70335 71107 71862 72961 94872
4th Prize Rs.200/-
2623 2906 3126 4452 5114
5278 6380 7523 8212 8775
5th Prize Rs.100/-
0914 1725 1792 2077 3748
5881 6618 7550 8666 9066
6th Prize Rs.50/-
0358 2003 3957 5038 6621 8466
0378 2033 3983 5096 6716 8720
0632 2087 4015 5154 6747 8758
0688 2207 4038 5169 6907 8891
0702 2226 4075 5449 6946 9068
0741 2291 4154 5557 6962 9140
0743 2348 4231 5568 6993 9158
0847 2442 4429 5755 7131 9302
0956 2630 4581 5799 7426 9539
1003 2941 4738 5858 7499 9728
1157 2976 4792 5950 7560 9761
1293 2991 4861 6014 7692 9852
1312 3080 4867 6486 7850 9971
1390 3113 4881 6501 7856 9984
1453 3253 4897 6520 7936 9987
1822 3449 4924 6529 8300
1852 3722 5014 6619 8336

**SWARNALAXMI SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 527319
2nd Prize Rs.7000/- 62434
3rd Prize Rs.3500/-
16474 27485 38256 49195 51133
51516 62190 73166 84504 95202
4th Prize Rs.200/-
0048 1773 4117 5547 5740
5858 6884 7505 7685 7698
5th Prize Rs.100/-
0933 0975 1542 2391 3018
4926 5685 6946 8729 8866
6th Prize Rs.50/-
0003 1718 3570 5428 7384 8493
0058 1858 3716 5702 7467 8549
0210 1986 3753 5741 7563 8603
0338 2002 3764 5778 7579 8682
0394 2044 3774 6172 7599 9188
0462 2221 3899 6289 7647 9237
0464 2403 3932 6480 7711 9278
0519 2427 3942 6655 8094 9284
0579 2475 4013 6694 8109 9330
0640 2485 4067 6755 8111 9430
0757 2592 4074 6855 8187 9450
0773 2758 4105 6956 8210 9593
0811 2846 4904 6975 8311 9675
1005 2964 5010 7008 8329 9796
1197 2987 5197 7020 8360 9862
1400 3111 5214 7153 8401
1539 3186 5384 7237 8434

**LION SERIES Dr No:26**
1st Prize Rs.100000/- 237858
2nd Prize Rs.7000/- 72729
3rd Prize Rs.3500/-
15308 26901 37334 48525 48874
59429 61430 61911 72346 83379
4th Prize Rs.200/-
1243 1728 4398 5690 6001
6540 7184 7528 8702 8830
5th Prize Rs.100/-
0223 0934 1636 3836 4329
4591 5222 6576 8196 9474
6th Prize Rs.50/-
0187 2427 3522 4627 6767 8782
0351 2592 3526 4650 6793 8783
0398 2627 3599 4922 6863 8804
0560 2633 3631 5152 6898 8844
0607 2658 3640 5160 6955 8917
0823 2670 3689 5301 7272 9454
0875 2979 3863 5313 7296 9517
0939 2988 3891 6085 7415 9560
1051 3158 3952 6096 7443 9634
1212 3204 4036 6098 7502 9659
1353 3254 4117 6105 7670 9689
1626 3267 4156 6131 8016 9732
1679 3297 4159 6224 8071 9780
1797 3405 4344 6501 8290 9878
2079 3417 4400 6579 8556 9953
2185 3445 4482 6731 8562
2360 3457 4565 6742 8563

# తిరుమల సమాచారం

## 50రోజుల్లో రూ.55లక్షలు విరాళాలు

### కియోస్క్‌యంత్రం ద్వారా దాతలు అందజేత



**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశ విదేశాల నుండి ప్రతిరోజూ దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్న టిటిడి అన్నప్రసాదం విభాగానికి దాతలు భారీగానే విరాళాలిస్తున్నారు. సామాన్యభక్తులు కూడా తమ విరాళాలను 1రూపాయి నుండి లక్షరూపాయల లోపు అందించేందుకు వీలుగా అన్నప్రసాదం భవనంలో కియోస్క్‌యంత్రాలు(సెల్ఫ్ ఆపరేటెడ్ ఆన్‌లైన్ పేమెంట్)ద్వారా 50 రోజుల్లో 55లక్షలు రూపాయులు విరాళాలందాయి. అన్నప్రసాదానికి విరాళాలివ్వాల్సిన భక్తుల కోసం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నేతృత్వంలో వివిధ బ్యాంకుల కియోస్క్ యంత్రాలను ఏర్పాటుచేసిన విషయం విదితమే. ఈ మిషన్లద్వారా అన్నప్రసాదం ట్రస్ట్‌కు 55లక్షలు రూపాయలు విరాళం అందడం ఆనందదాయకం, తిరుమలలోని అన్నప్రసాదం భవనం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాల్లో కూడా ఈ మిషన్లు ప్రారంభించారు. ఈ మూడు ఆలయాల్లో ఈ మిషన్ల ద్వారా 15రోజుల్లో 5లక్షలు రూపాయలు విరాళంగా అందినట్లు అదనపు ఇఒ వెంకయ్య చౌదరి తెలిపారు. తాజాగా శనివారం తిరుపతి పేరూరు సమీపంలోని వకుళమాత ఆలయంలోనూ కియోస్క్ ఏర్పాటుచేశారు. రానున్న వారంరోజుల్లో విజయవాడ, చెన్నై, హైదరాబాద్ లోని శ్రీవారి ఆలయాల్లో భక్తులకు కియోస్క్ యంత్రాలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం అన్నప్రసాదానికి మాత్రమే విరాళం ఇచ్చే అవకాశం ఉంది. త్వరలో టిటిడి ఆలయాల్లో అన్ని సేవలకు కియోస్క్ మిషన్ల ద్వారా నగదు రహిత చెల్లింపులు చేసే విధానం టిటిడి అందుబాటులోకి తీసుకురానుంది.

## రేపటి నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజుల ముందు దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే అధ్యయనోత్సవాలు 30వతేదీ సోమవారం నుండి మొదలవుతున్నాయి. రానున్నజనవరి 23వతేదీ వరకు అధ్యయనోత్సవాలు వైభవంగా జరిపిస్తారు. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్టిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తు అని, మిగిలిన 10రోజులు రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వరోజు రామానుజ నూత్రందాది. 24వ రోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

## పవన్ మన్యం పర్యటనలో ఫేక్ ఐపిఎస్




**పార్వతీపురం మన్యం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ మన్యం, సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలానికి వచ్చిన సమయంలో ఆయన వెన్నంటే ఉండి ఐపిఎస్ ఆఫీసర్‌లా ప్రవర్తించాడో వ్యక్తి పర్యటన అనంతరం కింద స్థాయి సిబ్బందితో ఫొటోలకు ఫోజులు ఇచ్చాడు. అదికారులు కూడా అతను నిజమైన ఐపిఎస్ అనుకున్నారు. అయితే ఫొటోలు బయటకు రావడంతో అసలు ఆ ఐపిఎస్ ఎవరు అన్న డౌట్ వచ్చింది. డిపార్ట్‌మెంటు మొత్తం ఆరా తీశారు. దీంతో నకిలీ అని గుర్తించారు. వెంటనే అతను ఎవరో గుర్తించి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. విజయనగరం రూరల్ పోలీసులు నకిలీ ఐపిఎస్ ఆఫీసర్ గరివిడి మండలానికి చెందిన బలివాడ సూర్యప్రకాష్ అనే వ్యక్తిగా గుర్తించారు. ఘటనపై సీరియస్ అయిన ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అసలు డిప్యూటీ సీఎం పర్యటనను పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అది సున్నితమైన ప్రాంతం కావడంతో పోలీసులు అసలు పర్యటన విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోమన్నారు. కానీ పవన్ వెళ్ళాల్సిందేనని పట్టుబడటంతో ఏర్పాట్లు చేశారు. పర్యటన సక్సెస్ అయ్యింది. అయితే అసలు భద్రత ఏం డొల్లగా చేశారన్నది ఇప్పుడు బయటపడింది. ఏ ఉద్దేశ్యంతో అతను పవన్ కల్యాణ్‌తో కలిసి ఐపిఎస్‌గా తిరిగారు బయటకు లాగుతున్నారు. అయితే ఇది చిన్న సెక్యూరిటీ బ్రీచ్ కాదు ఎవరైనా హాని తలపెట్టాలన్న ఉద్దేశ్యంతో ఇలా చేరి ఉంటే పరిస్థితి ఏమయ్యేదన్న ఆలోచన వస్తేనే పోలీసు వర్గాల్లో ఆందోళన నెలకొంది. ఎందుకు గుర్తించలేకపోయారన్న దానిపైన విచారణ జరుగుతుందన్నారు.



శనివారం పంటలు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

## ఖరీఫ్‌లో ఆశాజనకంగా వరి దిగుబడి

**ఏలూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఏలూరు జిల్లాలో 2024-25 ఖరీఫ్ సీజన్‌కు పంటకోత ముగింపు దశలో ఉన్నట్లు జిల్లా అర్థగణాంక అధికారి కుమారి బి.శ్రీదేవి పేర్కొన్నారు. దిగుబడి ఆశాజనకంగా ఉన్నట్లు తెలియజేసారు. ఇప్పటివరకు జిల్లాలో సరాసరి దిగుబడి ఎకరానికి 32 నుండి 35 బస్తాల వరకు వచ్చినట్లుగా తెలియజేశారు. ఇప్పుటి వరకు జిల్లాలో మొత్తం 318 యూనిట్లలో 1344 ప్రయోగములు నిర్వహించవలసి యుండగా దాదాపు అన్నిచోట్ల పంటకోత ప్రయోగములు పూర్తి అయ్యాయని తెలిపారు. పంటకోత ప్రయోగములు పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్ర సంచాలకులు, అర్థ గణాంక శాఖ వారి కార్యాల యం నుండి ఉప సంచాలకులు జే.సౌజన్య ముగ్గురు సహాయ సంచాలకులు యు. రమేష్‌బాబు,రామారావు, ఎస్.భీమరాజు, ఇద్దరు ఉపగణాంక అధికార్లు. ఎస్పై శేషుబాబు, జి.వి.వెంకటేశ్వర రావు, ఇద్దరు సహాయగణాంక అధికార్లు శ్రీనివాస ప్రసాద్ ఎ.వి.ఎస్.నాగబాబులతో కలసి రాష్ట్ర కార్యాలయం నుండి పర్యవేక్షణ నిమిత్తం శనివారం ముదినేపల్లి, మండపల్లి, ఏలూరు, పెదపాడు మండలములలో పంటకోత ప్రయోగముల పర్యవేక్షణ చేశారు.పర్యవేక్షణ ప్రయోగముల ద్వారా దిగుబడి ఆశాజనకంగా ఉన్నట్లు ఎకరా నికి సరాసరి దిగుబడి 35బస్తాలు వరకు దిగుబడి నమోదు అయినట్లు రాష్ట్ర అర్థగణాంక శాఖ ఉప సంచాలకులు కె.సౌజన్య తెలిపారు.




శనివారం మీడియతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ నాయకర్

## ఉనికి కోసమే వైఎస్సార్సీ కొత్త నాటకం: నాయకర్

**నరసాపురం,డిసెంబరు,28: ప్రభాతవార్త:** ఉనికిని చాటుకోవడం కోసమే జగన్,వైసిపి నేతలు సరికొత్త నాటకానికి తెరతీశారని ప్రభుత్వ విప్. నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం నరసాపురం ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామాంజనేయరాజు (రామ రాజు)తో కలిసి నాయకర్ మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో పెంచిన విద్యుత్తు చార్జీలకు ఇప్పుడు ప్రతిపక్ష హో దాలో నిరసన కార్యక్రమాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారో గుర్తు చేసుకోవాలని అన్నారు. ఎన్డీయే కూటమి హయాంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన ఉంటుందని, నియోజకవర్గంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో నియోజవర్గంలో అవసరమైన ప్రాంతాల్లో రహదారులు నిర్మాణం త్వరితగతిన చేపడుతున్నామన్నారు.

సమా వేశంలో నాయకులు కొల్లాటి గోపి,జక్కం శ్రీమ న్నారాయణ తదితరులు ఉన్నారు.

## ఆ పదిరోజులు టిక్కెట్లు, టోకెన్లు ఉంటేనే దర్శనానికి రావాలి



### జనవరి 15నుండి సుప్రభాతసేవ పునరుద్ధరణ

### జనవరి 9న ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో వైకుంఠ దర్శన టోకెన్లు

### టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినంతో బాటు మరో ఎనిమిదిరోజులు ఆలయంలో తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. గోవిందమాల ధరించిన భక్తులు కూడా తిరుపతిలో టోకెన్లు పొంది స్వామివారిని దర్శించుకోవాలని స్పష్టం చేశారు. జనవరి 10నుండి 19వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనం సందర్భంగా పదిరోజులు ఎలాంటి సిఫార్సులేఖలు స్వీకరించబడవని, విఐపి బ్రేక్ రద్దుచేశామన్నారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేయడం జరుగుతుందన్నారు. శనివారం ఉదయం 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం ముందు దేశవ్యాప్తంగా ఉన్న భక్తులనుద్దేశించి వైకుంఠద్వార దర్శనాలు, ఏర్పాట్లు, సౌకర్యాలు, టోకెన్లు జారీ, టిటిడి తిరుమలలోని ఆలయ విశేషాలు గురించి ఇఒ శ్యామలరావు వివరించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులతో కలసి పలు అంశాలను వెల్లడించారు. రానున్న నూతన ఆంగ్లసంవత్సరంలో జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజుల పాటు భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనం కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆ పదిరోజులపాటు సామాన్యభక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తామన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 1.40లక్షలు విడుదల చేశామని, శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి 1,500టిక్కెట్లు, మిగిలిన రోజుల్లో రోజుకు 2వేల టిక్కెట్లు,గదులు కోటాను భక్తులు అందుకున్నారన్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు ఆ పదిరోజులు మహాలఘు దర్శనం ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్‌చేసుకున్న దాతలను 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్‌ద్వారా దర్శనానికి అనుమతిస్తామన్నారు. సామాన్యభక్తుల సౌకర్యార్థం జనవరి 8వతేదీ నుండి 11వతేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు, మిగిలిన రోజుల్లో దాతలు యధావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో జనవరి 9నుండి టైమ్‌స్లాట్ టోకెన్లు మంజూరుచేస్తామన్నారు. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 15వతేదీ నుండి ఆలయంలో స్వామివారికి సుప్రభాతసేవ పునరుద్ధరణ జరుగుతుందన్నారు. ఈనెల 30వతేదీ సోమవారం నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతుందన్నారు. 2025 సంవత్సరం టిటిడి క్యాలండర్లు, డైరీలు తిరుమల,తిరుపతితో బాటు చెన్నై,హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం లోని శ్రీవారి ఆలయాలు, ముంబై, న్యూఢిల్లీ, వేలూరులోని సమాచార కేంద్రాల్లో అందు బాటులో ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌ద్వారా వీటిని బుక్ చేసుకుని పొందే సౌకర్యాన్ని కల్పించా మన్నారు. జనవరి 13వతేదీ నుండి అలహా బాద్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసి, భక్తులకు స్వామివారి దర్శనం, కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహి స్తామని ఇఒ శ్యామలరావు తెలిపారు. ఉత్తరాది భక్తులు స్వామివారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారిని దర్శించుకునే అవకాశం టిటిడి కల్పిస్తున్న దన్నారు. జనవరి 18,26,ఫిబ్రవరి3,12తేదీల్లో శ్రీవారి కల్యాణాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## లడ్డూప్రసాదం తడిగా ముద్దగా ఉంది!

### ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుకింగ్‌లో పేమెంట్ గేట్‌వే సమస్య

### 'డయల్ యువర్ ఇఒ' కు భక్తులు



**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కోరినరోజు, ప్రశాంత దర్శనం చేసుకునేలా ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు లభిస్తున్నాయి కానీ వసతి లభించడంలేదని,లడ్డూప్రసాదం తడిగా ముద్దగా ఉంటోందని హైదరాబాద్‌కు చెందిన మురళి ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళంనుండి కిరణ్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి టిక్కెట్లు బుకింగ్‌లో పేమెంట్ గేట్‌వే వద్ద సమస్య వస్తోందని, వర్చువల్ టైమ్‌లో తేడాలున్నాయని తెలిపారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ శ్యామలరావు సమాధానమిస్తూ ఆన్‌లైన్‌లో నాలుగైదు లక్షలమంది బుకింగ్‌కు ప్రయత్నించడం వల్ల ఎస్ఇడి టిక్కెట్లు కొద్దినిమిషాల్లోనే అయిపోతాయి. ఇక దేవుని లడ్డూప్రసాదం దిట్టం ప్రకారమే తయారుచేస్తున్నామని, ఒకసారి పరిశీలిస్తామన్నారు. టిక్కెట్లు బుకింగ్ పేమెంట్ సమస్యపై సంబంధిత అదికారులు మాట్లాడి పరిశీలిస్తారని తెలిపారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ 'కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి భక్తులు ఫోన్‌ద్వారా తమ సూచనలు,సలహాలు, ఫిర్యాదులు, అభిప్రాయాలను టిటిడి ఇఒ దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నిటిపై ఇఒ శ్యామలరావు టిటిడిలోని అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిఎస్ఒ ఎస్వీవిరామ్‌కుమార్, డిప్యూటీ ఇఒలు లోకనాథం, హరీంద్రనాథ్, భాస్కర్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమతో కలసి సమాధానమిచ్చారు. తిరుమలలో వయోవృద్దులకు పాతపద్ధతిలోనే ఆధార్‌కార్డుతో శ్రీవారి దర్శనం కల్పించాలని విశాఖపట్నంనుండి సత్యానందరెడ్డి,శ్రీకాళహస్తినుండి లక్ష్మి కోరారు. దీనిపై స్పందించిన ఇఒ ఆన్‌లైన్‌లోనే వయోవృద్దులు, దివ్యాంగులు శ్రీవారి దర్శనం టోకెన్లు పొందాలని, ఆఫ్‌లైన్‌లో అనుమతించడం వీలుకాదన్నారు. ఎస్వీబిసిలో భాగవతం నిలిపివేశాని, పునరుద్దరించాలని బల్లారి నుండి రఘు, కాకినాడ నుండి కృష్ణమూర్తి, వనస్థలిపురం నుండి సాయికుమార్, హైదరాబాద్‌నుండి నరసింహారావు మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా ప్రసారం చేసిన ఈ భాగవతం నిలిపివేయడం సరికాదన్నారు. ఇందుకు ఇఒ స్పందించి పరిశీలించి తగిన విధంగా ప్రసారం చేస్తామన్నారు. హైదరబాద్‌నుండి ప్రకాశ్‌రావు,చిత్తూరునుండి రాజశేఖర్ మాట్లాడుతూదేవదేవుని దర్శనం కోసం తిరుమల ఆలయంలోనికి వచ్చిపుడు అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది దురుసుగా ప్రవర్తించారని, సన్నిధిలో శ్రీవారి సేవకులు, మహిళ సిబ్బందిని నియమించాలని సూచించారు. దీనిపై ఇఒ శ్యామలరావు స్పందనగా భక్తులతో దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, మహిళ ఉద్యోగులను నియమిస్తామని తెలిపారు. వరంగల్‌నుండి సుమన్, రాజంపేటనుండి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ అంగప్రదక్షణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేయాలని, ఆన్‌లైన్‌లో టోకెన్లు పొందిన భక్తులు చాలావరకు రావడం లేదని తెలిపారు. ఇఒ సమాధానంగా ఆఫ్‌లైన్‌లో అంగప్రదక్షణ టోకెన్లు జారీచేయడం కుదరదని తేల్చేశారు. శ్రీరంగంనుండి దేవకి మాట్లాడుతూ 90రోజుల ముందుగా తిరుమలేశుని దర్శన టిక్కెట్లు విడుదల చేసి, టిక్కెట్లు పొందిన భక్తులు ఆ రోజు రాలేకుంటే ఆ టిక్కెట్లపై అదే నెలలో మరోరోజు స్వామివారిని దర్శించుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ శ్యామలరావు సమాధానంగా స్వామివారి దర్శనానికి సంబంధించి అన్ని రోజులు అన్ని స్లాట్‌లు బుక్‌అయిపోతాయని, దీనికారణంగా మరో అదకాశం వీలుకాదని తెలిపారు. కాగా గత నవంబర్‌నెలలో 20.35లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా కానుకల రూపంలో హుండీ ఆదాయం 111.30కోట్లు రూపాయలు చేకూరింది. 97.01లక్షల లడ్డూలు విక్రయించారు. 7.31లక్షలమంది భక్తులు మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించారు.

## దేశ ఆర్థికతకు వెన్నుదన్ను ఎస్‌బిఐ

### ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి



శనివారం తిరుపతి కరకంబాడిలో నూతన పరిపాలన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చల్లా శ్రీనివాసులు శెట్టి

**తిరుపతి,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యున్నత బ్యాంకింగ్ వ్యవస్థ భారతీయ స్టేట్ బ్యాంకు వినియోగదారులకు సేవలందించడమే కాదని, భారతదేశ ఆర్థిక చరిత్రకు వెన్నుదన్నుగా నిలిచిన సంస్థఅని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగబ్యాంకుగానే ఎస్‌బిఐ కేవలం బ్యాంకు మాత్రమే కాదని, వినియోగదారుల శ్రేయస్సే ధ్యేయంగా సేవలందించడం జరుగుతోందన్నారు. నూతన ప్రాజెక్టు చేపట్టడంవల్ల తిరుపతి జిల్లా ప్రాంత ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. ప్రాజెక్టు ప్రాముఖ్యత, ఎస్‌బిఐ తన పరిధిని విస్తరించడం, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తారన్నారు. ఈ సేవలే వినియోగదారుల నుండి మన్ననలు, ప్రాజెక్టు విస్తరణకు ఉపయోగకరంగా ఉందన్నారు. ఎస్‌బిఐ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత శనివారం ఉదయం తొలిసారిగా తిరుపతికి వచ్చిన చల్లా శ్రీనివాసులుశెట్టి తిరుపతి కరకంబాడిలో నూతన పరిపాలన భవనం నిర్మాణానికి భూమిపూజ చేపట్టారు. ఈ ప్రాజెక్టు విజయవంతంగా సకాలంలో పూర్తిచేయడానికి ,ఉద్యోగుల శ్రేయస్సుకోసం ఈ భవనం నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి 37.1లక్షల రూపాయలు విలువైన వైద్య పరికరాలను, స్వికార్‌కి 1.16కోట్ల రూపాయలు విలువైన వైద్యపరికరాలను సిఎస్ఆర్ కార్యకలాపాల క్రింద అందించడం జరిగిందని ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్‌పటేల్,జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.లేఖా మీనన్, తిరుపతి ప్రాంతీయ కార్యాలయం,జోనల్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు భేష్: సిఎం

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వ హించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణం. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం ఆ మహానుభావుడు తెలుగు జాతికోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోంది. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయం.ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగు భాషాభిమానులకు అందరికీ ధన్యవాదాలు. ఈ మహా సభలు విజయవంతం అవ్వాలని కోరుకుంటూ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-01-25) అమలాపురం-మెయిన్ రోడ్; PGC2SGL9565135, 9581389, 9727984, 9728752, 9789871, 9789692, 9799232. అనంతపురం - సుభాష్ రోడ్; PGA7SGL9663084, 9714358, 9784609, 9833140. చిరాల - సంత బజార్; PEJ9SGL9574177, 9675434, 9753686, 9805700. ఏలూరు - వసంత మహల్ వీధి; PEG8SGL9654245. గుడివాడ - బిజిఎల్; P563SGL6282590. గూడూరు; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; PBV9SGL9652539. గుంటూరు - అరుండేల్‌పేట; PEK1SGL8930548. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL9630223. కాకినాడ - జగన్నాథపురం; PBW1SGL9532534, 9574895, 9589609, 9828480. కాశీబుగ్గ - కెటి రోడ్; PEG5SGL9600276, 9693871, 9810499. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL9754704, 9828799. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL9536685, 9798169, 9805097. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL9537800, 9538457, 9538199, 9567964, 9568628, 9699825, 9699382, 9692234. విజయనగరం - ఫోర్ట్ ఏ జి రోడ్; PBX1SGL8969523, 8973007, 9190353, 9203771, 9215900, 9499991, 9524210, 9532929, 9533098, 9551700, 9589981, 9589412, 9624034, 9623987, 9699891. (16-01-25) అనకాపల్లె - భార్గవి ప్లాజా; PBV8SGL9552748, 9630764, 9649031, 9795975, 9827575. గుంటూరు-కొత్తపేట; P73FSGL9656275. హిందూపురం-ధన లక్ష్మి రోడ్; PEG4SGL9577403, 9797827. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL9534560, 9534767. మదనపల్లె - ఎన్‌టిఆర్ సర్కిల్; PEG6SGL9553316, 9581702, 9834674. మర్కాపురం; PW03SGL7268576, 7966954, 8225849, 8225183, 9507524. నంద్యాల-శ్రీనివాస్ నగర్; PEO1SGL9535432. నరసరావుపేట-అరుండేల్‌పేట; PEO2SGL9246837, 9302460, 9416347, 9569695, 9590377, 9591795, 9598671, 9615943, 9629599, 9643249, 9657700, 9666090, 9694701, 9737391, 9736256, 9736436, 9737238, 9737023, 9806467. తుని - సినిమా రోడ్; PBW9SGL9495575, 9521226, 9524155, 9552871, 9730641, 9756890. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL9531873, 9742880, 9776747, 9776664, 9777954, 9785488. వైజాగ్ - న్యూ గాజువాక; PI53SGL9526552, 9758496. వైజాగ్ - ఓల్డ్ గాజువాక; PB47SGL9554385, 9695229, 9694787, 9695120, 9743879, 9743687, 9740764, 9743511, 9793611. (17-01-25): నెల్లూరు-కనకమహల్ సెంటర్; P19ISGL9616538. నెల్లూరు-నవాబుపేట; PXB4SGL9319737, 9616604, 9819951, 9817058, 9819649, 9828521. ఒంగోలు అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 9614608, 9633864, 9791960. పిలేరు-కడప రోడ్; PEG3SGL9778059. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL9757512. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL9588709, 9722065, 9727503, 9756740, 9778477, 9775690, 9827258. శ్రీకాళహస్తి - మెయిన్ రోడ్; PGC6SGL9725534, 9816664. సూళ్ళూరుపేట - పాండు రంగ వీధి; PBW7SGL9599732, 9643656, 9641281, 9647875, 9783012, 9783884, 9818617. తాడిపత్రి - యల్లనూరు రోడ్; PBW8SGL9520760, 9700882, 9751864, 9764683. తెనాలి-గాంధీ చౌక్; PEK2SGL9567267, 9794696, 9818848, 9819408. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8722970, 8965783, 9525590. వైజాగ్ - బిజిఎల్; P408SGL9521451, 9614980, 9652752, 9696267, 9711047, 9767633, 9767572, 9777232, 9793068. వైజాగ్-హెచ్‌బి కాలనీ; PI58SGL9549854. వైజాగ్-పెదవాల్తేరు; PI56SGL9588036, 9675234, 9695929, 9726132, 9784944, 9792873. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL9576488, 9646910, 9651549, 9787344. (20-01-25) శృంగవరపు - కోట; PBW6SGL9576993, 9698685, 9707442. తిరుపతి-ఆర్‌సి రోడ్; PNB2SGL8149793, 8846316, 9059677, 9119534, 9551770, 9581253. విజయవాడ-అజీత్‌సింగ్ నగర్; PLB9SGL9522032, 9635472. విజయవాడ - భవానీపురం; PMB1SGL9751540, 9766056, 9830035. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL9756638. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL9668102, 9711818, 9722226. విజయవాడ-గురునానక్ కాలనీ; PGH4SGL9619476. విజయవాడ-ఇబ్రహింపట్నం; PMB6SGL9605353, 9752047, 9816492. విజయవాడ - సత్యనారయణపురం; PMB4SGL9727555. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL9692942, 9805316. వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL9778713, 9778580, 9778916, 9784966, 9785237, 9785472. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL9553660, 9651412, 9694694, 9776159, 9821478. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL9523379, 9641556, 9654601, 9807668. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL9547542, 9590955, 9630678, 9833641. వైజాగ్ - మధురవాడ; PI93SGL9692230. వైజాగ్ - పెందుర్తి; PI92SGL9520054, 9547546, 9616559, 9679157, 9730428, 9751652, 9785099, 9809233.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# రాష్ట్రాలకు 'కరెంటు' టెర్రర్

సిహెచ్ వి వి రఘుబాబు

ప్రస్తుతం శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పడిపోయి తెలుగు రాష్ట్రాలు సతమతమవుతున్నాయి. దీంతో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు వంటి వాటి వాడకం తగ్గి, తద్వారా విద్యుత్ వినియోగం తగ్గడం సర్వసాధారణం. అయితే ఈ శీతాకాలంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశంలోని పలు రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగం పెరగడం విశేషం. ఇలా చలికాలంలోనే కరెంటు వాడకం పెరుగుతుండగా, ఇక వేసవికాలం వస్తే ఈ వినియోగం ఇంకెలా ఉంటుందనని దానిపై విద్యుత్ పంపిణీ సంస్థలు కారాలెత్తుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం, వివిధ రాష్ట్రాల విద్యుత్ శాఖలు అప్రమత్తం అవుతున్నాయి. ముందస్తు ప్రణాళికలను రూపొందించుకుంటున్నాయి. ఒక్క ఏడాదిలోనే కాకుండా భవిష్యత్‌లో మరిన్ని సంవత్సరాలకు పెరిగే కరెంటు వాడకాన్ని దృష్టిలో ఉంచుకునేందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్నిపెంపుకునేందుకు ప్రణాళికలను రూపొందించుకుంటున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగనున్న దృష్ట్యా దేశంలోని థర్మల్‌విద్యుత్‌ఉత్పత్తి కేంద్రాలు పూర్తి సామర్థ్యంలో పనిచేయాలని కేంద్రవిద్యుత్ మంత్రిత్వశాఖ అన్ని యూనిట్లను ఆదేశించింది. కరెంట్ కొరత లేకుండా ఈ ఏడాది అక్టోబరు 15వరకు విద్యుత్‌ఉత్పత్తిని పూర్తిగా చేయాలని స్పష్టంచేసింది. దేశంలో విద్యుత్ ఉత్పత్తి క్రమేపీ పెరుగుతూవస్తోంది. దేశవ్యాప్తంగా మొత్తం స్థాపితవిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం416గిగావాట్లు కాగా, పీక్ టైమ్‌లోసైతం ఇప్పటివరకూ గరిష్ట డిమాండ్ 221గిగావాట్లు మాత్రమేకావడం విశేషం. తెలంగాణలో ఈనెల24వ తేదీన 13976మెగావాట్లు,గతనెల ఇదేరోజున 11880మెగావాట్లు, ఈనెల 25వ తేదీన 12981మెగావాట్లుమేర రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వినియోగం జరగ్గా, గత ఏడాది ఇదేరోజున 12165మెగావాట్లు చొప్పున డిమాండ్ చోటుచేసుకుంది. ఈనెల 26న 13109 మెగావాట్లు,246.442 మిలియన్ యూనిట్లకు వినియోగం పెరిగింది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగం, డిమాండ్ అనూహ్యంగా పెరుగుతున్నాయి. ఈ సంవత్సరం మార్చిలో 9,009 మిలియన్ యూనిట్ల వినియోగంతో తెలంగాణ దేశంలో 6వ స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర (18,795 మి.యూ.), గుజరాత్ (12,948), తమిళనాడు (11,929), ఉత్తర్‌ప్రదేశ్ (10,507), కర్ణాటక (10,018) వరుసగా తొలి 5 స్థానాల్లో ఉన్నాయి. ఏపీలో 7,358 మి.యూ. విద్యుత్ వినియోగించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఒడిశా, పశ్చిమబెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రం ముందు స్థానంలో ఉంది. 2023 మే 1న ఒక రోజు మొత్తం వినియోగం 136.89 మి.యూ. ఉంటే 2024లో ఆదే రోజున (మే 1న) అది 222.58 మిలియన్ యూనిట్ల వినియోగం పెరిగింది. ఉత్తర్ ప్రదేశ్‌లో గతమార్చిలో 10,538మి.యూ. అవసరం ఏర్పడగా అంతకన్నా 31మి.యూ. తక్కువగా సరఫరా జరిగింది. అలాగే ఝార్ఖండ్‌లో 25శాతమనడు ఒక మిలియన్‌యూనిట్, దేశమంతా కలిపి చూస్తే 75 మి.యూ. తక్కువగా సరఫరా చేసినట్లు వివరించింది. తెలంగాణలో మాత్రం 9,009 మి.యూ.లు అవసరమైతే వంద శాతం సరఫరా అయింది. ఈ నేపథ్యంలో దేశంలో మొత్తం17.50లక్షల బిలియన్ యూనిట్ల కరెంటును ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని పెట్టుకోగా 17.38 లక్షల బి.యూ. ఉత్పత్తి జరిగింది. దేశంలో 2022-23 నాటికి వార్షిక తలసరి వినియోగం 1,331 యూనిట్లుగా ఉంది. విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు, ఏకీకరణ సవాళ్లను అధిగమించడానికి వచ్చే 8ఏళ్లకు దేశంలో విద్యుత్ ఉత్పత్తికి రూ.33 లక్షల కోట్లతో 3.78 మిలియన్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ 2032 వరకూ ప్రతిష్టాత్మక జాతీయ విద్యుత్ ప్రణాళిక రూపొందించింది. ఈ కాలంలో 378,370 మెగావాట్ల సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఈ ప్రణాళికలో స్పష్టం చేసింది. 2022-27 సంవత్సరాల కాలంలో మొత్తం సామర్థ్యం అదనంగా 211,819 మెగావాట్లు ఉంటుందని అంచనా. ఇందులో పునరుత్పాదక విద్యుత్‌కు సంబంధించి 179,939 మెగావాట్లు, అణు విద్యుత్ 6,300 మెగావాట్లు, థర్మల్ (బొగ్గు, గ్యాస్) ప్రాజెక్టు ద్వారా 25,580 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించింది. జాతీయ విద్యుత్ ప్రణాళిక ప్రకారం 2027-32 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పునరుత్పాదక (259,722 మెగావాట్లు), థర్మల్ 25,480 మెగావాట్లు, అణు (6,600 మెగావాట్లు), జల(9,732 మెగావాట్ల)తో సహా 291,802 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి అవసరం ఉంటుందని అంచనా. వీటన్నింటికీ గాను రూ.33,60,594 కోట్ల నిధులు అవసరం అవుతాయి. మరోపక్క దేశంలోదాదాపు 27గిగావాట్ల థర్మల్ పవర్‌ప్లాంట్లు నిర్మాణంలోనూ, మరో 24 గిగావాట్లు నిర్మాణ పూర్వ దశలో ఉన్నాయి. అలాగే పునరుత్పాదకశక్తిలో దాదాపు 120 గిగావాట్ల సామర్థ్యం బిడ్డింగ్ దశలో లేదా క్రియాశీల నిర్మాణ దశలోఉంది. దేశంలోని సోలార్ మాడ్యుల్ తయారీ సామర్థ్యం 25 గిగావాట్లుగా ఉండగా, ఇది 2030నాటికి 100 గిగావాట్లకు పెరగనుంది. ఇక తెలంగాణ వేసవిలో ఏప్రిల్ నుండి జూన్ వరకూ 260 గిగావాట్ల విద్యుత్‌కు పీక్ డిమాండ్ ఏర్పడే వీలుందని అంచనా వేసింది.గత ఏడాది సెప్టెంబరులో పీక్ డిమాండ్ 243 గిగావాట్లుగా రికార్డయింది. ఒకవైపు వ్యవసాయం కోసం, మరోవైపు పరిశ్రమలు, గృహ అవసరాలకు విద్యుత్‌ను భారీగా వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగిపోయింది. గత ఏడాదిమే నెలలో 15,497 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఈసారి మార్చి నెలలోనే 15,623 మెగావాట్ల అత్యధిక డిమాండ్ ఏర్పడినట్లు చెబుతున్నారు.



ఇది రాబోయే నెలలో 16,500ల మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తోంది. గతేడాది మార్చి నెల సరాసరి విద్యుత్ వినియోగం 57.84 మిలియన్ యూనిట్లు ఉండగా, ఈ ఏడాది మార్చి నెలలో సరాసరి విద్యుత్ వినియోగం 70.96 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. అంటే సుమారు 22.7 శాతం విద్యుత్ అత్యధికంగా పెరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా ప్రతి ఏటా 8 నుంచి 10 శాతం మాత్రమే విద్యుత్ వినియోగం జరుగుతుంది.ప్రస్తుతం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయి, శీతలగాలులు వీస్తున్నా అందుకు తగినట్లుగా విద్యుత్ వినియోగం తగ్గాల్సింది పోయి పెరుగుతుండటం విద్యుత్ శాఖ అధికారుల్లో కలవరానికి గురిచేస్తోంది. ఈ నెల 20వ తేదీన 14009 మెగావాట్ల కరెంట్ వినియోగం జరగ్గా, గత ఏడాది ఇదేరోజున 12126 మెగావాట్లు డిమాండ్ నమోదైంది. కాగా రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం కింద దాదాపు 50 లక్షల గృహాలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో కరెంటు వినియోగం ఇప్పటికే దాదాపు 10శాతం పెరుగుదల నమోదైంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా రోజువారి కరెంటు వినియోగం పెరగడంతో రాష్ట్ర విద్యుత్‌పంపిణీ సంస్థలు కొనుగోళ్లను పెంచాయి. ఇప్పుడున్న డిమాండ్ ప్రకారం 100మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం అవుతుంది. అందుకోసం ప్రతిరోజూ పవర్ ఎక్చేంజ్‌లో సుమారు 60మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంటుందని అంచనా. ఈ సీజన్‌లో విద్యుత్ వినియోగం 90 మిలియన్ యూనిట్లకు చేరుకునే అవకాశంఉన్నట్లు అధికారులు లెక్కలు వేస్తున్నారు. తెలంగాణలో విద్యుత్ డిమాండు గణనీయంగా పెరగడానికి పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ పరిశ్రమలు,గృహ, వాణిజ్యంతో పాటు,వ్యవసాయానికి కరెంటు వినియోగం బాగాపెరుగుతోంది.రాష్ట్రంలో 29లక్షలకు పైగా ఉన్న వ్యవసాయబోర్లకు ఏటాఆగస్టు, సెప్టెంబరులో తిరిగి ఫిబ్రవరి, మార్చిలో అత్యధికంగా కరెంటువినియోగం ఉంటోంది. వర్షాకాలమైనా సరేఆగస్టులో పంటలసాగుకు వినియోగం పెరగడంతో జాతీయ ఇంధన ఎక్స్ఛేంజీలో రూ.1,000కోట్లు వెచ్చించి అదనపు కరెంటును డిస్కంలు కొనుగోలు చేశాయి. తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు రూ.15,231కోట్ల వ్యయంతోపనులు చేపట్టాలని విద్యుత్‌సంస్థలు తాజాగా నిర్ణయించాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థల ఆధునికీకరణ,విస్తరణ పనులకు ప్రణాళికలు సిద్ధంచేశాయి.రాష్ట్రంలో రోజువారీ విద్యుత్‌డిమాండ్ ఈఏడాది మార్చి 8న 15,623 మెగావాట్లుగా నమోదైన నేపథ్యంలో. వచ్చే వేసవి (2025) మార్చి, ఏప్రిల్ నెలల్లో ఇది 16,877 మెగావాట్లకు, 2030 నాటికి ఇది 22,488 మెగావాట్లకు చేరుతుందని రాష్ట్రవిద్యుత్ సంస్థ టాన్స్‌కో అంచనా వేసింది. దీనికి అనుగుణంగా నిరంతరసరఫరా చేయాలంటే పంపిణీ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరంఉందనేది గుర్తించాయి. నిరంతర కరెంటు సరఫరాకు ఆటంకంకలగకుండా 2030 నాటికి పెరిగే అదనపుడిమాండుకు అనుగుణంగారూ.10,640 కోట్లతో 400కేవీ, 220కేవీ,132కేవీ సామర్థం ఉన్న 70భారీ సబ్‌స్టేషన్లను ట్రాన్స్‌కో నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఇవేకాకుండా మరో 132సబ్‌స్టేషన్లలో రూ.2,743కోట్లతో 193పవర్‌ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యంపెంచాలని నిర్ణయించారు. ●

# పొత్తులు..కత్తులు!

ఎ.వి.వి ప్రసాద్

ఢిల్లీ

ఎన్నికల షెడ్యూలు ఇంకా విడుదల కాకపోయినా, దేశ రాజధానిలో ఎన్నికల వేడి మాత్రం గరిష్ట స్థాయికి చేరుకుంటోంది. ఇండియా కూటమిలోనే ఉన్న రెండు పార్టీలు కాంగ్రెస్, ఆప్ ఒకదానిపై మరొకటి కత్తులు దూయడమే దానికి కారణం. కూటమి ఆవిర్భవించినప్ప టి నుంచి ఈ రెండు పార్టీల మధ్య సయోధ్య లేకపోయినా, ఇటీవల విభేదాలు మరింత అధికం కావడంతో తరుచుగా రోడ్డునపడుతున్నాయి. కూటమి నుంచి ఒకరినొకరు బహిష్కరించుకొనడానికి కూడా పోటీలు పడుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయనేది ఖారరవడంతో ఆప్‌ముందుగానే తన అభ్యర్థుల జాబితాను మూడుదఫాలుగా విడుదల చేసింది. కాంగ్రెస్‌తో తాముపొత్తుపెట్టుకొనే ప్రసక్తి లేదని అంటూ మొత్తం 70 సీట్లకు తమ అభ్యర్థులను పార్టీఅధినేత కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటించారు కూడా. ఏఏ నియోజక వర్గాలలో ఎవరెవరు బరిలోకి దిగుతున్నారో తెలియడంతో కాంగ్రెస్‌కూడా వారికి దీటుగా తన అభ్యర్థులను ఒక్కొక్కరిగా ప్రకటిస్తూవస్తోంది. అదే ఇప్పుడు బాగా వివాదాస్పదమవుతోంది. ఆప్‌లో మళ్లీటిక్కెట్లు దొరకని అభ్యర్థులు స్వతంత్రంగానో, కాంగ్రెస్ తరపునోబరిలోకి దిగుతూండడంతో నిన్నటిదాకా మిత్రులుగా ఉన్నవారే ఇప్పుడు శత్రువులుగా కత్తులు దూస్తున్నారు. కొందరు సీనియర్ నేతలను కాంగ్రెస్ బరిలోకి దింపుతూ ఆప్‌సీనియర్ నేతలపై గురిపెడుతోంది. అయితే కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న నేతలకు గెలిచే అవకాశాలు ఎంత ఉన్నాయన్నది ఒక సందేహమైతే, అట్టడుగు స్థాయికి చేరిన కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాగలదా?అన్నది మరోసందేహం. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఢిల్లీ తర్వాత బిజెపికి, ఆ తర్వాత ఆప్‌కి కంచుకోటగా మారి పోయింది. అయితే ఆప్ 'కంచు' కూడా కరిగి పోతోందనీ, మళ్లీ బిజెపికి పెరుగుతోందనీ కొం దరు అంటున్నారు. తిరిగి ఎలాగైనా ఢిల్లీ పీఠం చేజిక్కించుకోవాలన్నది కాంగ్రెస్, బిజెపిల ఆరాట మైతే, ఉన్నపీఠాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని ఆప్ పోరాటం సాగిస్తోంది.అందరికంటె ముం దుగా అభ్యర్థుల జాబితాలను విడుదల చేస్తే వారందరు జారిపోకుండా ఉంటారనేది అసలు కారణమైనా, తాము ఎంతో ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నామని చెప్పుకొనడానికివారికి ఉపయోగిస్తోంది. అయితే కాంగ్రెస్ మాత్రం ఆచితూచి వ్యవహరిస్తూ ఆప్ అభ్యర్థులను ఎదుర్కొనగలవారిని ఎంపిక చేసుకుంటోంది. ఈ దశలో గత గురువారం (26,డిసెంబరు)ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశి, ఎంపి సంజయ్‌సింగ్ మీడియాతో మాట్లా డుతూ ఇండియా కూటమినుంచికాంగ్రెస్‌ను బహిష్కరించాలంటూ పిలుపునిచ్చారు. వెంటనే కాంగ్రెస్ కూడా ఆప్‌ను కూటమి నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఇలాఒకరిపైఒకరు బహిరంగంగానే కత్తులు దూయడంతో కూటమి భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడిందనే అనిపిస్తుంది. అవసరమైతే కూటమి సారధ్యం వహించడానికి తాము వెనుకాడబోమంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రైన టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీకూడా ఇప్పటికే ముందుకు వచ్చారు. ఇప్పుడు ఆప్ కాంగ్రెస్‌ను కూటమి నుంచి తొలగించాలని డిమాండ్‌చేస్తోంది. ఆర్‌జెడి కూడాకాంగ్రెస్‌కు దూరమవుతోంది.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేసి ఎంతవరకు నిలదొక్కుకోగలదన్నది కూడా సందేహమే. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీకి 40రోజులపాటు మద్దతు ఇవ్వడం వల్లనే ఢిల్లీలో కాంగ్రెస్‌పార్టీ బలహీనపడిందనీ, అదే తాము చేసిన పెద్దపొరబాటనీ ఎఐసిసికోశాధికారి అయిన అజయ్‌మాకెన్ ఇటీవల చేసిన ఓప్రకటన ఆప్ ఆగ్రహ జ్వాలల్లో ఆజ్యం పోసింది. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌తో పొత్తుపెట్టుకోవడం కూడా తాముచేసిన మరో పొరబాటని మాకెన్ వ్యాఖ్యానించారు.ఇలా కొన్నిసార్లు పొత్తులు, కొన్నిసార్లు కత్తులు కాంగ్రెస్, ఆప్ కొనసాగించడంతో చూసేవారికి అదో చోద్యంలా తయారైంది. కేజ్రీవాల్ పోటీ చేస్తున్న గోల్‌మార్కెట్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయనకు ప్రత్యర్థిగా కాంగ్రెస్ షీలాదీక్షిత్ కుమారుడైన సందీప్ దీక్షిత్‌ను నిలబెట్టడంతో అదికూడా వివాదాస్పదమవుతోంది. బిజెపి,కాంగ్రెస్ తమ అభ్యర్థులఎంపికలో ఒకరినొకరు సంప్రదించుకొంటున్నాయనీ, ఆప్‌ను ఓడించడానికి ఉమ్మడి వ్యూహం రూపొందిస్తున్నాయనీ పరిశీలకుల అంటున్నారు. ఆరునెలలక్రితం సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకోవడంవల్ల ఆప్‌కు ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. రాజధానిలోని ఏడులోక్ సభస్థానాలను 55శాతం ఓట్లతో బిజెపి ఎగరేసుకుపోయింది. అప్పట్లో బిజెపికికాంగ్రెస్ సహకరించిందనే ప్రచారంకూడా జరిగింది.అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందనీ,చాలా బలహీనంగా ఉన్న అభ్యర్థులనే బిజెపి ఎంపికచేస్తోందనీ ఆప్ ఆరోపిస్తోంది. గోల్ మార్కెట్‌లో ఆప్ నుంచి కేజ్రీవాల్, కాంగ్రెస్ నుంచి సందీప్‌దీక్షిత్ పోటీ చేస్తుండగా, బిజెపి నుంచి మాత్రం రాజకీయాలతో అంతగా సంబంధంలేని ఒకరు పోటీచేస్తున్నారు. అంటే కాంగ్రెస్ గెలుపుకోసం బిజెపిత్యాగానికి సిద్ధమవుతోందన్నమాట. అయితే ఈ ఫార్ములా అన్నివేళలా అంతగా ఉపయోగించకపోవచ్చు. కేజ్రీవాల్ లిక్కర్ కేసు నుంచి బయటపడకపోవడంతో ఈసారి అది ఆయనకు ఎక్కువమైనస్ అవుతుందనీ, ఆకారణంగా తమ గెలుపు తేలికవుతుందనీ కాంగ్రెస్ భావిస్తోంది. కానీ గత రెండు ఎన్నికలలో 90శాతం సీట్లను సాధించి చాలా బలమైన స్థానంలో ఉన్న ఆప్‌ను కాంగ్రెస్‌ఒంటరిగా ఢీ కొనడం సాహసమే అనిపి స్తుంది. 2015, 20లో జరిగిన ఎన్నికల్లో ఒక్కసీటునైనా సాధించలేకపోయిన కాంగ్రెస్‌ఓట్లశాతం కూడా 4.26కు క్షీణించింది. ఆప్‌కు ఈసారిఓట్ల శాతం తగ్గే అవకాశం ఉన్నా,దానిని కాంగ్రెస్ చేజిక్కించుకోవడం కూడా కష్టమేనని చెప్పవచ్చు. గత 15 సంవత్సరాలుగా తిరిగి కోలుకోలేని దెబ్బలను కాంగ్రెస్ తినడంతో దాదాపు అన్ని నియోజకవర్గాలలోనూ చాలా బలహీనపడినట్లే కనిపిస్తోంది. ఆప్ దూకుడుకు కాంగ్రెస్ కళ్లెం వేయడం ఇప్పట్లో సాధ్యం కాదనే పరిశీలకులు అంటున్నారు. ●



కేజ్రీవాల్

# చట్టసభ రద్దుకు దారితీసిన సంక్షోభం

గన్ని మోహన్

జర్మనీ

ప్రపంచంలో దాదాపు 50కి పైగా దేశాల్లో పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా యూరోప్‌లోని కీలక దేశంగా భాసిల్లుతున్న జర్మనీ అంతర్గత సంక్షోభంలో చిక్కుకుంది. అక్కడి ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్‌ను అవిశ్వాసంతో దించివేయడంతో దేశ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టీన్‌మీయర్ ఈ వారాంతంలో జర్మనీ దిగువసభను రద్దుచేసి పార్లమెంటు ఎన్నికలకు పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ ఎన్నికలు నిర్వహించేందుకు స్టీన్‌మీయర్ సిద్ధం అయ్యారు. దేశంలో నెలకొన్న అంతర్గత సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందు సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు కావాలని అందుకు పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు వెళ్లడం ఒక్కటే మార్గమని అధ్యక్షుడు భావించారు. ఇప్పటివరకూ ఛాన్సలర్‌గా ఉన్న ఒలాఫ్ షోల్జ్ అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో నెగ్గుకు రాలేకపోవడంతో ఆయన పదవీచ్యుతి తప్పలేదు. తన ప్రభుత్వంలో ఉన్న ఆర్థిక మంత్రి క్రిస్టినా లిండర్‌ను మార్చివేసి ఆమె స్థానంలో జార్గ్ కుకీస్‌ను ఆర్థిక మంత్రిగా ప్రకటించడం విపక్షాలకు సైతం సుతరాము ఇష్టం లేదు. దీనికితోడు మూడుపార్టీల సంకీర్ణంలో ప్రధాన పార్టీకి సైతం చెప్పకుండా ఆర్థిక మంత్రిని మార్చడంపై సంకీర్ణ మిత్రుల్లో ఒకరు మద్దతును ఉపసంహరించుకున్నారు. ఫలితంగా అవిశ్వాస తీర్మానంపై విపక్షం సులువుగానే విజయం సాధించింది. అప్పటినుంచే జర్మనీలో అంతర్గత సంక్షోభం కొనసాగుతూ ఉంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటయినా మెజార్టీపై రాజకీయ పార్టీల మధ్య సఖ్యతకానీ లేదా అవగాహన ఒప్పందం కానీ లేకపోవడంతో పార్లమెంటును రద్దుచేసి తాజా ఎన్నికలకు వెళ్లడమే మంచిదని అధ్యక్షుడు భావించారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి తన ప్రసంగంలో దేశానికి మంచి జరగాలంటే కొత్త ఎన్నికలే సరైన మార్గమని భావించి పార్లమెంటును రద్దుచేసి ఫిబ్రవరి 23నే ఎన్నికలు నిర్వహిస్తామని కూడా ప్రకటించారు. ఛాన్సలర్‌గా ఏంజెల్లా మర్కెల్ దిగిపోయిన తర్వాత నుంచి జర్మనీలో అంతర్గతసంక్షోభం చుట్టుముడుతూనే ఉంది. రెండో ప్రపంచ యుద్ధం కాలం నుంచి కూడా జర్మనీ రాజ్యాంగం పార్లమెంటు అంటే జర్మనీ భాషలో బుండె స్టాగ్‌ను రద్దు చేసేందుకు అనుమతించదు. అయి తే అధ్యక్షుడు ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో తనకు ఉన్న విచక్షణాధికారాలతో రద్దు చేసే వెసులుబాటు ఉంది. ఇందుకోసం కనీసం 21 రోజుల వ్యవధి ఉంటుంది. ఒకసారి పార్లమెంటు రద్దయితే 60రోజుల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. ఇప్పుడు జర్మనీ అధ్యక్షుడు ఈ దిశగానే ఎన్నికల నిర్వహణకు మొగ్గుచూపించారు. రెండోప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత జర్మనీలో పార్లమెంటును రద్దు చేయడం ఇది నాలుగోసారి. 1972లో అప్పటి ఛాన్సలర్ విల్లీ బ్రాండిట్ హయాంలో ఒకసారి, 1982లో హెల్మట్ కొల్, 2005లో గెర్హార్డ్ ష్రోడర్ హయాంలో నాలుగోసారి పార్లమెంటును రద్దు చేసారు. అయితే అప్పటి ఛాన్సలర్ ష్రోడర్ విశ్వాస పరీక్షను నిర్వహించి ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు వ్యూహం వేస్తే ఆనాడు మధ్యేవాద నాయకురాలు ఏంజెల్లా మర్కెల్ ఈ విశ్వాసపరీక్షను సవాల్ చేసింది. అయినా కూడా ష్రోడర్ స్వల్ప మెజార్టీతో కనిపించినా మర్కెల్ నెగ్గుకొచ్చారు. ఆతర్వాత ఆమె స్థానంలో ఒలాఫ్ షోల్జ్ వచ్చారు. ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకం అని స్వేచ్ఛగా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ముఖ్యమని ప్రజల తీర్పుతోనే సుస్థిర ఏకపార్టీ ఆధిక్యం ఉన్న ప్రభుత్వం ఏర్పాటు కావాలని జర్మనీకి అలాంటి ప్రభుత్వమే ఇప్పుడు అత్యవసరమని స్టీన్‌మియర్ చెపుతున్నారు. రోమన్ ఎన్నికల్లో జరిగిన అవకతవకలను పరిగణనలోనికి తీసుకుని ఇలాంటి ఎన్నికలు జర్మనీలో ఉండకూడదన్న లక్ష్యంతోనే ముందస్తు ఎన్నికలకు పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. సోషల్ డెమొక్రాట్‌అయిన ఒలాఫ్‌షోల్జ్ ప్రస్తుతం కేర్‌టేకర్ ప్రభుత్వం అధిపతిగా ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ ఆయనే కొనసాగుతారు. కన్సర్వేటివ్ పార్టీనేత ఫ్రెడ్రిక్ మెర్జ్ తనవంతు వ్యూహాలతో ముందుకు వచ్చినా అధ్యక్షుడి ప్రకటనతో డీలాపడిపోయారు. తరచూ షోల్జ్‌పై విమర్శలతో ధ్వజమెత్తే నాయకుడు ఫ్రెడ్రిక్ అనవసర పన్నులు విధించారని, కఠిన ఆంక్షలు అమలు చేసారన్న విమర్శలతో షోల్జ్‌ను తికమకపెట్టిన ఫ్రెడ్రిక్ ఎన్నికలు లేకుండా అధికారాన్ని మాత్రం హస్తగతం చేసుకోలేకపోయారు. ప్రస్తుతం జర్మనీ పార్లమెంటులో సోషల్ డెమొక్రాట్లు కంటే పది పాయింట్ల ఆధిక్యంలో కన్సర్వేటివ్‌లు ఉన్నారు. మరో పార్టీ ఆల్టర్నేటివ్‌ఫర్ జర్మనీ కూడా ఎస్‌పిడికి సమాంతరంగా పెరుగుతూ వస్తోంది. ఇక మరో సంకీర్ణ భాగస్వామి గ్రీన్స్ పార్టీ నాలుగో స్థానంలో ఉంది. మెజార్టీ పార్టీలు ఆల్టర్నేటివ్‌ఫర్ జర్మనీ పార్టీకి అధికారం ఇవ్వడానికి సుతరాము అంగీకరించడం లేదు. వీటన్నింటినీ ఆలోచించిన అధ్యక్షుడు స్టీన్‌మియర్ వచ్చే ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తే అటు యూరోపియన్ పార్లమెంటుకు సైతం ప్రాతినిధ్యం వహించేందుకు వీలు కలుగుతుందని భావించి ఎన్నికలకు మొగ్గు చూపించినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే యూరోపియన్ యూనియన్‌లో అత్యంత కీలకంగా కొనసాగే దేశంలో కూడా అంతర్గత కల్లోలం తప్పలేదు. సరికదా ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ఎన్నికలు ఒక్కటే మార్గంగా ఎంచుకోవాల్సిన పరిస్థితి ఈ అభివృద్ధి చెందిన దేశానికికూడా తప్పలేదు. కేవలం ఒక ఆర్థికమంత్రిని మార్చడంతో ప్రభుత్వం సంక్షోభంలోకి వెళ్లిపోయిందంటే జర్మనీ రాజకీయ చైతన్యం ఏపాటితో ఇటే అవగతం అవుతుంది. యూరోపియన్ యూనియన్ దేశాలన్నింటిపైనా పట్టుచూపించే సామర్థ్యం ఉన్న దేశంగా భాసిల్లిన ఈయూరోప్ దేశానికి ఇప్పుడుఅంతర్గత సంక్షోభంతో సుస్థిరప్రభుత్వం ఏర్పాటుకు సతమతమవుతున్నట్లు అక్కడి పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



స్టీన్‌మీయర్

# దేశంలో పేదరికం ఏ మేరకు తగ్గింది?

బొల్లిమంత సాంబశివరావు

భారతదేశంలో గ్రామీణ పేదరికం 2022-23 నాటికి 7.2 శాతానికి, పట్టణ పేదరికం 13.7 నుండి 4.6 శాతానికి తగ్గిందని, సగటు కుటుంబ వార్షిక నికర ఆదాయం 86,637 నుండి 1,72,000 పెరిగిందని, 2030నాటికి ఏడు ట్రిలియన్ ( 1ట్రిలియన్ వెయ్యి కోట్ల డాలర్లు. రూపాయల్లో లక్షకోట్లు) డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉద్భవిస్తుందని ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, ప్రపంచబ్యాంకు ప్రచారం చేస్తున్నాయి. కానిదేశంలోని పరిస్థితులు అందుకు పూర్తిభిన్నంగాఉన్నాయి. దావోస్లో 2023లో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరమ్ ప్రారంభం రోజున ప్రచురితమైన ఆక్స్ఫామ్యొక్క సర్వైవల్ ఆఫ్దిరిచెస్ట్ వేదిక ప్రకారం 2021లో భారతదేశంలో అగ్రశ్రేణి 1 శాతం మంది ధనవంతులు, మొత్తం దేశసంపదలో 40.5 శాతంపైగా కలిగిఉన్నారు. దిగువ జనాభా(70కోట్లు) మొత్తం సంపదలో 3శాతం మాత్రమే కలిగిన ఉన్నారు. కోవిడ్ ప్రారంభమై నవంబర్ 2022 వరకు భారతదేశంలోని బిలియనీర్ల వారి సంపదలో 121వృద్ధిసాధించారని, అదే కాలంలో ఆకలితో ఉన్న భారతీయుల సంఖ్య 190 నుండి 350 మిలియన్లకు పెరిగిందని పేర్కొంది. క్రెడిట్సూయి స్రీసెర్స్ ఇన్స్టిట్యూట్ గ్లోబల్ రిపోర్టు ప్రకారం 2018లో భారతదేశం మొత్తం సంపద 3,881 లక్షలకోట్లు. అందులో 3,012.28 లక్షలకోట్లు (78)కి సమానమైన సంపద దేశంలోని 20శాతం సంపన్నుల ఆధీనంలో ఉంది. 10 జనాభా దేశ సంపదలో 73శాతం కలిగి ఉన్నారు. వీరిలో అత్యంత సంపన్నులైన ఒకశాతం మంది 991.6 లక్షల కోట్ల సంపద కలిగి ఉన్నారు. దేశంలోని బిలియనీర్ల సంపద కేంద్రప్రభుత్వవార్షికసంవత్సరబడ్జెట్ కంటే ఎక్కువ. 40శాతం దేశప్రజలువద్ద 869.52 లక్షలకోట్ల(22.4) సంపదఉంది. వీరు మధ్యతరగతి వర్గంఉన్నారు. మిగతా 40శాతం పేదల సంపద34 లక్షలకోట్లు మాత్రమేనని నివేదికపేర్కొంది. దీన్ని గమనిస్తే దేశసంపద ఎవరివద్ద పోగుబడి ఉందో వెల్లడిఅవుతుంది. భారతదేశంలోని జనాభాలో 34శాతం మంది రోజుకి వంద రూపాయలకంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. 47.3 మందిరెండు వందలలోపు ఆదాయంతో జీవిస్తున్నారు. జనాభాలో కేవలం 0.2 మంది రోజుకు 1000 రూపాయలపైగా ఖర్చుచేస్తున్నారు. (ఇది ఇండియా ఫోరంమ్జర్నల్లో ప్రచురించబడింది). ఒకశాతంగా ఉన్నవారు పెద్దమొత్తంలో సంపదపోగు చేసుకోవటమేకాకుండా, దానిని కూడబెట్టుకుంటారని చెప్పింది. అందువల్ల సంపదల్లో అసమానతలకు దారితీసింది. ప్రాథమిక సౌకర్యాలు పొందటంలో వ్యత్యాసాలను చూపడంద్వారా పేదరికంలేని భారతదేశం ప్రకటనలను కూడా సర్వే సవాల్చేసింది. ప్రపంచదేశాల్లో మార్కెట్ ఆధారిత వ్యవస్థలను అధ్యయనం చేసే ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్కో ఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ (ఓఈసీడి)తో కలిసి ప్రపంచబ్యాంక్చేసిన అధ్యయనం 20వేల లోపు ఆదాయం ఉన్నవారిని పేదలుగా పేర్కొంది. మోడీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని నీతిఆయోగం మాత్రం గ్రామీణ ప్రాంతంలో ప్రజలనెలసరి ఖర్చు2,112 రూపాయలు, పట్టణ ప్రజల ఖర్చు 3,157రూపాయలుగా చెప్పి, ఈ ఖర్చుచేసే వారంతా పేదరికం నుంచి బయటపడ్డారంటున్నది. ఈ మొత్తంతో నీతిఆయోగ్ అధికారులు గ్రామాలకు వెళ్లి నివ సించి జీవితం ఎంతసంతోషంగా ఉందో నివేదించాలి. భారతదేశంలో 5శాతం మించి పేదలు లేరని చెబుతున్న నీతిఆయోగ్ 80కోట్లమందికి 5 కిలోల బియ్యాన్ని ఉచితంగా మోడీ ప్రభుత్వం ఎందుకు పంపిణీ చేస్తున్నది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే659 నెలలమధ్య వయస్సు పిల్లలలో రక్తహీనత 67శాతంగా ఉందని, 31 శాతంమంది పిల్లలు ఎత్తుపెరగడంలో లోపంఉందని,



42.2శాతం గ్రామీణ ప్రాంతంలో, 19.9 శాతం పట్టణ ప్రాంతంలో పిల్లలు బలహీనంగా ఉన్నారని, తక్కువబరువు పిల్లలు గ్రామీణ ప్రాం తంలో32.8, పట్టణప్రాంతంలో 29.1 ఉన్నారని, పేద కుటుంబాల్లో శిశుమరణాలు 56.3 ఉన్న వివరాలను కుటుంబ ఆరోగ్యసర్వే ఎందుకు నమోదు చేసింది. మహాత్మాగాంధీ గ్రామీణ పథకం కింద15 కోట్ల మంది క్రియాశీలక నమోదు కార్మికులు ఎందుకు ఉన్నారు.

దేశంలో సగటు తలసరి ఆదాయాన్ని లెక్కించటంలో కూడావాస్తవంలేదు. ఒకనిర్దిష్ట ప్రాంతంలోని వ్యక్తి సగటు ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి. మొత్తం ప్రాంతం ఆదాయాన్ని దాని మొత్తం జనాభాతో భాగించడం ద్వారా వచ్చే సంఖ్యకాబట్టి కొన్ని జనాభా విభాగాల ఆదాయం పెరిగినప్పుడు, అది తలసరి ఆదాయాన్ని పెంచుతుంది. భారతదేశంలో తలసరి ఆదాయం పెరుగుదల కూడా అలాంటిదే. పేద, మధ్య తర గతి,బిలియనీర్ల ఆదాయం కలిపితలసరి ఆదాయాన్ని లెక్కించారు. ఫలితంగా తలసరి ఆదాయం పెరిగింది. వాస్తవంలో పేదల ఆదాయం పెరగదు. ఇదే తలసరి ఆదాయంలో దాగి ఉన్న మోసం. బడా పరిశ్రమాధిపతులకు చౌకగా కూలీలు లభించటం కోసం, భారత దేశంలో వ్యవసాయరంగం నుంచి 40 కోట్లమంది ప్రజలను నగరాలకు వలసబాట పట్టించాలని ప్రపంచబ్యాంక్ 1996లో భారత పాలకులను కోరింది. ఈ జనాభా బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీల ఉమ్మడి జనాభా కన్నా ఎక్కువ. ప్రపంచ బ్యాంకు కోరిన విధం గానే మోడీప్రభుత్వం పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగేలా ఎరువుల, విత్తనాల, పురుగు మందుల, డీజిల్ ధరలుపెంచింది. పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించ నిరాకరించింది. ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకుని రైతాంగాన్ని మార్కెట్ శక్తుల దోపిడీ గురిచేసింది. ఫలితంగా వ్యవసాయం దండగ మార్చింది. ఫలితంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రైతు సగటు అప్పు 76వేల నుండి 2లక్షలపైగా ఉంది. పాలకుల విధానాల ఫలితంగా గత30 సంవత్సరాల్లో 4లక్షల మంది రైతులు బలవన్మరణాలపాలైయ్యారు. వ్యవసాయంలో అవసరానికి మించి యంత్రాలు ప్రవేశపెట్టి గ్రామీణ ఉపాధిని మోడీప్రభుత్వం గణనీయంగా తగ్గించింది. ఫలితంగా లక్షలాది వ్యవసాయకూలీలు, పేదరైతులు ఉపాధికోసం పట్టణాలకు వలస బాటపట్టేలా చేసి ప్రపంచబ్యాంకు కోరికను తీరుస్తున్నది. భారత ఆర్థికవ్యవస్థ 2030 నాటికి 3.36 ట్రిలియన్ డాలర్ల నుండి ఏడు ట్రిలియన్ డాలర్లకు అభివృద్ధి చెందుతుందని, అందుకు మౌలికసదుపాయాల కోసం 2.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి అవసరమని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్నైట్ఫ్రాంక్ పేర్కొంది. ఏడు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ కోసం 2.2 ట్రిలియన్ల డాలర్లు పెట్టుబడిముందుగా పెట్టడమంటే బడాపారిశ్రామికవేత్తల, బహుళజాతి సంస్థల వ్యాపారాల అభివృద్ధికి, వారిసంపదలను పెంచుకోవటానికి కావాల్సిన అన్నిరకాల మౌలికసదుపాయాలకోసం ఖర్చుచేయటం తప్ప, దేశఅభివృద్ధికి, సామాన్య ప్రజల అభివృద్ధికి మాత్రంకాదు. తమసంపదను బిలియనీర్లు మరింత పెంచుకోవడానికి మాత్రమే. దేశంలో పెరుగుతున్న ఆర్థిక వ్యత్యాసాలు, సంపదకేంద్రీకరణ, పేదరికం, నిరుద్యోగం, రైతుల బలవన్మరణాలు గమనించినప్పుడు ప్రస్తుత దేశఆర్థికవ్యవస్థ ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించేది కాదని కొద్దిమంది కోటీశ్వరుల సంపదను పెంచేదని ఎవరికైనా అర్థంఅవుతుంది. ప్రస్తుత దోపిడీ వ్యవస్థను రద్దుచేసి బ్రిలియనీర్ల సంపదను జాతీయం చేసి, భూస్వాముల భూములు, సెజ్లపేరుతో వేలాది ఎకరాలు స్వాధీనం చేసుకున్న భూఎస్టేట్ దారుల భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచే నూతన ప్రజాతంత్రవ్యవస్థ ఏర్పడితేనే దేశంలోప్రజల ఆర్థికవ్యవస్థ ఏర్పడి పేదరికం తగ్గుతుంది. ●


శనివారం న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ సతీమణి, కుమార్తెలతో వస్తున్న రాహుల్ గాంధీ


శనివారం న్యూఢిల్లీలో అశేష అభిమానుల మధ్య మన్మోహన్ అంతిమయాత్ర దృశ్యం

# ఏదీ మన్మోహన్ స్మారక స్తూపం?

## కేంద్రం ఏర్పాటు చేయకపోవడం అవమానకరం

### మోడీ ప్రభుత్వాన్ని విమర్శించిన రాహుల్ గాంధీ, స్పందించిన బిజెపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్‌సింగ్ స్మారక స్థూపాన్ని సూచించలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మోడీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానిగా సేవలందించిన గొప్ప దార్శినికుడు డాక్టర్ మన్మోహన్‌సింగ్ సింగ్ 92 ఏళ్ల వయసులో డిసెంబర్ 26న ఢిల్లీ ఎయిమ్స్‌లో కన్నుమూసారు. ఈ రోజు అధికార లాంఛనాలతో ఢిల్లీ నిగమ్‌బోధ్‌లో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. మన్మోహన్ స్మారక చిహ్నాం ఏర్పాటుపై మోడీ ప్రభుత్వం మాజీ ప్రధానిని అవమాని స్తుందంటూ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. భారత ముద్దుబిడ్డ, సిక్కు వర్గంలోనే మొదటి ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్య క్రియలు ప్రభుత్వం నిగమ్‌బోధ్‌లో నిర్వహిం చడం ఆయనను అవమానించినట్లేనన్నారు. ఆర్థికరంగాన్ని ఉన్నతస్థాయిలో నిలబెట్టి, దేశంలోని పేద, వెనుకబడిన ప్రజలకు ప్రోత్సాహక ప్రణాళికలు అమలు చేసిన మానవతావాదికి సరైన గౌరవం దక్కలేదంటూ రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్టు చేశారు. మరణా నంతరం మాజీ ప్రధానులకు తుది వీడ్కోలు పలికి శ్రద్ధాంజలి ఘటించుకునే సందర్భంలో కూడా వారికి ఇటువంటి పరిస్థితులు ఉండటం దురదృష్టకరమన్నారు. దేశం గర్వించదగ్గ గొప్ప ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఈ విధంగా జరగడం బాధాకరమన్నారు. మాజీ ప్రధాని అంత్యక్రియ లపై కాంగ్రెస్ చేసిన విమర్శలను బిజెపి ఖండించింది. బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మాట్లాడుతూ రాహుల్ గాంధీ అంత్య క్రియల సందర్భంలో కొత్త రాజకీయాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామ న్నారు. అంత్యక్రియలను కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. పదేళ్లకాలం ప్రధానిగా చేసిన మన్మోహన్‌సింగ్ గౌరవార్థం ఆయన స్మారక స్థూపం ఏర్పాటు నిర్ణయాన్ని కేబినెట్ మీటింగ్‌లో చర్చించామని, అదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీకి, మన్మోహన్ సింగ్ కుటుంబానికి లేఖ ద్వారా తెలియపరచామని వెల్లడించారు. దేశమే కాదు, ప్రపంచమే గుర్తుపెట్టుకునే విధంగా ఆయన స్మారకస్థూపాన్ని ఏర్పాటు చేస్తామని పాత్రా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలైన మాజీ ప్రధాని పివి నరసింహారావు, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీల పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహ రించిన తీరును గుర్తు చేస్తూ విమర్శించారు. డాక్టర్ సింగ్ భౌతికకాయాన్ని పూలతో అలంక రించిన వాహనంలో అధికార లాంఛనాలతో ఢిల్లీలోని నిగమ్‌బోధ్‌లో అంతిమ సంస్కరణలు నిర్వహించారు. అంతిమయాత్రలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కాంగ్రెస్ అగ్రనే తలు సోనియాగాంధీ, మల్లిఖార్జునఖర్గే, జైరాం రమేష్, బిజెపి నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

## పాక్‌పై అఫ్ఘాన్ ప్రతీకార దాడులు

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్తాన్ ప్రతీకార దాడులకు దిగింది. దీనిలో భాగంగా పాక్‌లోని కొన్ని స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. ఈ విషయాన్ని అఫ్ఘన్ రక్షణ మంత్రి త్వశాఖ వెల్లడించింది. పాకిస్థాన్‌పై అఫ్ఘాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఆ దేశంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలు, రహస్య స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశాం అని రక్షణ శాఖ ప్రతినిధి ఇనాయతుల్లా క్వార్జామి ఎక్స్ వేదికగా వెల్లడించారు. పాక్‌పై ఈ దాడులు ఎలా చేశారు. దీనిలో ఎంతమంది మరణిం చారనే అంశాలను ప్రతినిధి ప్రస్తావించలేదు. అయితే తాలిబన్లకు మద్దతు గల ఓ మీడియా సంస్థ మాత్రం ఈ దాడుల్లో 19 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని కథనంలో పేర్కొంది. తాలిబన్ల దాడులపై ఇప్పటివరకు పాక్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా అఫ్ఘాన్‌ను తాలిబన్‌లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్ర దాడులకు తాలిబన్లే కారణమని పాకిస్తాన్ ఆరోపిస్తోంది.

ఈ ఆరోపణలను తాలిబన్ వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ యేడాది మార్చిలో అఫ్గాన్‌పై దాడులు చేసిన పాక్ ఇటీవల మరోసారి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఇప్పటివరకు 46 మంది ప్రాణాలు కోల్పోగా పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడులపై పాక్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు. తమ దేశంపై దాడులకు పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన అఫ్ఘానిస్తాన్ తాజాగా దాడులకు దిగింది.

## బోరుబావిలో పడిన చిన్నారికోసం

# ఆరురోజులుగా శ్రమిస్తున్న సిబ్బంది!

**జైపూర్, డిసెంబరు 28:** పొలంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బోరుబావిలో పడిపోయిన మూడేళ్ల చిన్నారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బోరుబావిలో 150 అడుగుల వద్ద ఉన్న చేతనను బయటకు తీసేందుకు దాదాపు ఆరురోజులుగా సహాయ సిబ్బంది శ్రమిస్తున్నారు. సోమవారం ఈ ఘటన జరగ్గా ఇప్పటి వరకు చిన్నారిని బయటకు తీయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తెను రక్షించాలంటూ బాలిక తల్లి అధికార యంత్రాంగాన్ని వేడు కుంటున్నారు. రాజస్థాన్‌లోని కోతపుత్లీ, బెహ్రర్ జిల్లాలో చేతన అనే చిన్నారి తండ్రి పొలంలో ఆడుకుంటూ 700 అడుగుల బోరుబావిలో పడి పోయింది. 150 అడుగుల లోతు వద్ద బాలిక



చిక్కుకున్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత కుటుంబసభ్యులు ఆ పాపను రక్షించేందుకు యత్నించగా మరింత కిందకు జారుకుంది. ఈ క్రమంలోనే ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. పైపుతో బోరు బావి లోకి ఆక్సిజన్ పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

క్లిప్‌ల సాయంతో 30 అడుగులు పైకి లాగినట్లు వెల్లడించారు. మరోవైపు చిన్నారి చిన్నారి పడి పోయిన బోరుబావికి సమాంతరంగా సొరంగం తవ్వడంపై అధికారులు దృష్టి సారించారు. తద్వారా బాలిక వద్దకు నిపుణులు చేసుకుని బయటకు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు ర్యాట్ హోల్ మైనర్స్ సహాయం తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగి స్తున్నారు.

## అత్యాచారానికి గురైన అన్నా వర్సిటీ విద్యార్థినికి

## రూ.25లక్షల పరిహారం అందించాలి: మద్రాసు హైకోర్టు

**చెన్నై, డిసెంబరు 28:** తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా వర్సిటీ ప్రాంగణంలో ఓ విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటన రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ క్రమంలోనే దీనిపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఘటనపై విచారణ జరిపేందుకు సిట్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ సిట్‌లోని ముగ్గురు సభ్యులు మహిళా ఐపిఎస్ అధికారులే ఉండాలని స్పష్టం చేసింది. అంతేగాక బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం అందించాలని రాష్ట్ర సర్కార్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును సిబిఐకి అప్పగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ పరిణామాల కారణంగా విద్యార్థిని చదువుపై ఎలాంటి ప్రభావం పడకూడదని తెలిపింది. ఆమె నుంచి ఫీజు వసూలు చేయవద్దని వర్సిటీని న్యాయస్థానం ఆదేశించింది. చెన్నై అన్నా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని డిసెంబరు 23న రాత్రి తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఆమె స్నేహి తుడిపై దాడి చేసి అక్కడి నుంచి పంపించేశారు. అనంతరం తనపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలో తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు.

దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిసి కెమెరా దృశ్యాల ఆధారంగా ఓ యువకుడిని అరెస్టు చేశారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన రాష్ట్రంలో రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ ఘటనలో నింది తుడికి డిఎంకెతో సంబంధాలున్నాయని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

# రేపురాత్రి పిఎస్‌ఎల్‌వి- సి60 ప్రయోగం

## నేడు షార్‌కు రానున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్


శ్రీహరికోట మొదటి ప్రయోగ వేదికపై నింగికి ఎగిరేందుకు సిద్ధంగా పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 28 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ఉపగ్రహాలు వేరువేరు చోట్ల ప్రవేశించినా అవి ఒకదానికొకటి అనుసంధానం అయ్యే సరికొత్త ప్రయోగానికి ఇస్రో సిద్ధమ యింది. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి సోమవారం రాత్రి 9.58 గంటలకు జరగనుంది. ఈ ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ సిద్ధంగా ఉంది. ఇందుకు సంబంధించి షార్‌లో ఆదివారం రాత్రి 8.58 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. 25 గంటల వ్యవధిలో కౌంట్‌డౌన్ ప్రక్రియను పూర్తి చేసి ఈ కీలక రాకెట్‌ను నింగిలోకి పంపించడానికి శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం శనివారం మిషన్ రెడీనెస్ రివ్యూ, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాలు నిర్వహించారు.

ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ఆదివారం షార్‌ను చేరుకొని రాకెట్ ప్రయోగ సన్నాహాలను నిర్వహిస్తారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 62వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో నిర్మించిన 18వ రాకెట్ ఇది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తున్న 99వ రాకెట్ పిఎస్‌ఎల్‌వి-సి60. స్పేడెక్స్ ఉపగ్రహాలను ఒక ప్రయోగాత్మకంగా జరుపుతుండగా, రాకెట్లోని నాలుగవ దశలో మరో 24 ఉపకరణాలు, సూక్ష్మ ఉపగ్రహాలను పంపుతున్నారు. భూమికి 350 కిలోమీటర్ల సర్క్యులర్ ఆర్బిట్‌లో నాలుగో దశ ప్రవేశించి పరిశోధనలు మొదలుపెడుతుంది. స్పేడెక్స్-ఎ, స్పేడెక్స్-బి పేరుతో ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉన్న రెండు ఉపగ్రహాలు ఈ ప్రయో గంలో కీలకంగా ఉంటున్నాయి. డాకింగ్ విధానం, పరిశోధన, అంతరిక్షంలోనే ఉపగ్రహాల అనుసంధానం ఇందులో ప్రధాన లక్ష్యంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఇస్రో అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలు దూరం నుంచి ఏ విధంగా దగ్గరకు చేరుతాయో అనే దానిపై ఇప్పటికే ఒక వివరణ చేసింది. అంతరిక్షంలో అనుసంధానం జరిగే తీరును శాస్త్రవేత్తలు నిర్దేశించారు.

స్పేడెక్స్‌లో లేజర్ రేంజ్ ఫైండర్ (ఎల్‌ఆర్‌ఎఫ్), రెండె జౌస్ సెన్సార్ వంటి డాకింగ్ పరికరాలు ఉన్నాయి. వీటి దూరాన్ని ఖచ్చితమైన కొలత కోసం డాకింగ్ సెన్సార్లు శాస్త్రవేత్తలకు సమా చారం అందిస్తాయి. ఇందుకోసం మెకానిజం, ఎంట్రీ సెన్సార్ మరియు రియల్‌టైం ఇమేజింగ్ కోసం వీడియో మానిటర్ డాకింగ్ కార్యక్రమాలు ఇందులో అమర్చబడి ఉన్నాయి. మెకానిజమ్స్ ఆన్ బోర్డు కంప్యూటర్ అనేది కమాండ్ ప్రాసెస్‌ను డేటాను నిర్వహించే ఒక అధునాతన సిస్టంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇటువంటి కీలకమైన, అత్యాధునికమైన పరికరాలతో ఈ రెండు ఉపగ్రహాలను ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా రూపొందించి ప్రయోగిస్తున్నారు. ఇది భవిష్యత్ ప్రయోజనాలకు ఉపయోగపడతాయని కూడా నమ్ముతున్నారు.

**నాలుగవ దశలో 24 ఉపకరణాలు**

పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్‌లోని నాలుగవ దశలో ప్రవేశపెట్టిన ఉపకరణాలు వివరాలను కూడా ఇస్రో శనివారం ప్రకటించింది. పోయం ఫోర్‌గా ఈదశను ఇస్రో పేర్కొంటోంది. రాకెట్ ప్రయోగం ముగిసిన తర్వాత అందులో ప్రవేశపెట్టిన ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చిన అనంతరం కూడా కొంత దూరం ఈ నాలుగవ దశ నడిచి అక్కడే ఉండి తనలో అనుసంధానం చేసిన సూక్ష్మ ఉపగ్రహాలతో పరిశోధన చేయడం ఇస్రో ఇంతకుముందే ప్రారంభించి ఉంది. అయితే ఈ సారి ఏకంగా అటువంటివి 24 ప్రవేశపెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. వీటిలో 14 ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించినవే. అతి తక్కువ బరువు కలిగిన డెగ్రెస్ కాప్చర్ రోబోటిక్ ఆర్మ్‌తో పాటు మల్టీ సెన్సార్ ఇంటీరియల్ రెఫరెన్స్ సిస్టం, ఈటా పైలెట్-2 వంటివి ఇందులో ఉన్నాయి. ఇతరఏజన్సీలు ఇన్‌స్టిట్యూషన్ల నుంచి రూపొందించిన వాటిలో జలాక్స్ ఐస్పేస్, ఆర్‌వి శాట్, వరుణ, స్వేఛ్ శాట్‌వంటి పది ఉపగ్రహాలను ఇందులో అమర్చి ఉన్నారు.

## నిరాహారదీక్ష చేస్తున్న రైతునేతకు సహాయం అందనివ్వరా?

### రైతు సంఘాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా ఆడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియజేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వంప్రధాని కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని అయితే వాటిని అమలు చేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

## ఆ నలుగురి చేతిలో బందీగా బిహార్ సిఎం

### మాజీ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ ఆరోపణ



**పాట్నా, డిసెంబరు 28:** బీహార్ మాజీ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్.. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో భాగంగా బీహార్ సిఎం నితీశ్‌కుమార్ మరోసారి కూటమి మారతారా? అనే ఊహాగానాలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ఈ ఊహాగానాలకు ఎటువంటి ఆధారాల్లేవని అన్నారు. ఆయన ఎప్పుడు ఎక్కడ ఉంటారో ఎవరికీ తెలియదని పేర్కొన్నారు. అయితే నితీశ్ ముఖ్యమంత్రిగా సమర్థవంతంగా రాష్ట్రాన్ని నడపలేకపోతున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన విషయాల్లో ఆయన సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదని, ముఖ్యంగా నలుగురునేతల చేతిలో ఆయన బందీగా మారారని ఆరోపించారు. అందులో ఇద్దరు ఢిల్లీలో ఉండగా.. మరో ఇద్దరు ఆయన పక్కనే ఉన్నారని అన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యల నేపథ్యంలో బిజెపితో దోస్తీపై పునరాలోచించుకోవాలని నితీశ్‌కు కేజ్రీవాల్ లేఖ రాయగా.. స్పందన మాత్రం జెడియుకి చెందిన సంజయ్ ఝా నుంచి వచ్చిందని పేర్కొన్నారు. సిఎంకు రాసిన లేఖకు బదులివ్వడానికి ఆయన ఎవరని ప్రశ్నిం చారు. ఇంత జరుగుతున్నా నితీశ్ ఎందుకు మౌనం వహిస్తున్నారో తెలియడంలేదని అన్నారు. దీన్ని బట్టి రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచిం చారు. నితీశ్ పాలనలో బీహార్ ప్రజలు ఇంకా ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందో అని తాను ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుని బిజెపి మాపై కుట్రపన్నుతోంది

### ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఆమ్ ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్, బిజెపిలపై విరుచుకుపడ్డారు. ఢిల్లీలో ఆప్ సర్కార్ ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలపై ఎల్‌జి సెక్రటేరియట్ తాజాగా విచారణకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై స్పందించిన మాజీ సిఎం కేజ్రీవాల్ ఇవన్నీ తమను అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని నేరుగా ఎదుర్కొనే ధైర్యంలేక బిజెపి కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుంటుందని విమర్శిం చారు. ఢిల్లీ ప్రజలకు తాము అందిస్తున్న సంక్షేమ పథకాలను దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందితే మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థిక సాయం, సీనియర్ సిటి జన్లకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఈ రెండు పథకాలు తమకు ఎంతగానో ఉపయోగపడతాయని భావించి ఇప్పటికే లక్షల మంది తమపేర్లు నమోదు చేసుకుంటుండటంతో బిజెపి భయపడుతోందని అన్నారు.

ఈ పథకాలకు నమోదు ప్రక్రియకు అంతరాయం కలిగించడానికి గూండాలను సైతం పంపారని ఆరోపించారు. ఆ పార్టీకి మహిళలు, వృద్ధుల సంక్షేమం అక్కరలేదని అన్నారు. అందువల్లే ఇవి ఆప్ ఇచ్చిన ఎన్నికల హామీలను ఎన్నికల తాయిలాలని తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆప్ సంక్షేమ పథకాల విషయంలో అధికార దుర్వి నియోగానికి పాల్పడిందని కాంగ్రెస్ నేత, ఢిల్లీ అసెంబ్లీ అభ్యర్థి సందీప్ దీక్షిత ఎల్‌జికి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విషయంపై దర్యాప్తు చేయా ల్సిందిగా ఎల్‌జి సెక్రటేరియట్ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది.

అర్హులైన మహిళా ఓటర్లకు రూ.2,100 అందచే స్తామని ఆప్ ప్రకటించింది. ఢిల్లీలోని కాంగ్రెస్ అభ్యర్థుల నివాసాల్లో పంజాబ్‌కు చెందిన ఇంటెలి జెన్స్ అధికారులు పనిచేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికలకు ముందు పంజాబ్ నుంచి ఢిల్లీకి నగదు బదిలీ అయింది.

## కజకిస్థాన్ విమానం ఘటన పట్ల విచారం వ్యక్తం చేసిన రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, డిసెంబరు 28:** అజర్‌బైజాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం కూలిపోవడంతో 38 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలి సిందే. ఈ ఘటనపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా స్పందించారు. ఈ ప్రమాదం జరగడపై విచారం వ్యక్తం చేసిన ఆయన అజర్ బైజాన్ దేశాధినేతను క్షమాపణలు కోరారు. విమానం అజర్‌బైజాన్‌లోని బాకు నగరం నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నికి ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకొంది. కజకిస్తాన్‌లో ల్యాండింగ్ సమయంలో విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 38 మంది మృతి చెందగా 29 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన రోజున ఉక్రెయిన్ డ్రోన్ దాడులను ఎదుర్కొనేందుకు గ్రోజ్నిసమీపంలో రష్యా గగనతల రక్షణ వ్యవస్థ క్షిపణులను ప్రయోగిస్తోందని క్రెమ్లిన్ పేర్కొంది. ఆ క్షిపణుల్లో ఒకటి విమానాన్ని తాకినట్లు సరిగ్గా స్పష్టం చేయలేదు. అంతకుముందు రష్యా క్షిపణి తాకడం కారణంగా విమానం కూలిదంటూ ఉక్రె యిన్‌తో పాటు అజర్‌బైజాన్‌కూడా ఆరోపించింది. ఈ క్రమంలోనే స్పందించిన అధ్యక్షుడు పుతిన్ అజర్‌బైజాన్ దేశాధినేత ఇల్హామ్ అలీయేవ్‌ను క్షమాపణలు కోరారు. ఉక్రెయిన్, అజర్‌బైజాన్ ఆరోపణల వేళ రష్యా ప్రకటనతో పాటు పుతిన్ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# పశువధ కర్మాగారం మూసివేసే ప్రసక్తి లేదు. - అనవసర రాద్ధాంతం తగదు

## -కేంద్రం నుంచి పంచాయితీ వరకూ అనుమతులున్నాయి -లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ జీఎం అరవిద్ సరేన్ స్పష్టీకరణ

**తణుకు, డిసెంబర్ 28 (ప్రభాత వార్త):** పశువధ కర్మగారాన్ని మూసివేసే ప్రసక్తి లేదని ఆ ఫ్యాక్టరీ కి అవసరమైన కిందిస్థాయి నుంచి పై వరకు అన్ని అనుమతులను పారదర్శకంగా పొంది ఉన్నామని ఆ కంపెనీ జనరల్ మేనేజర్ స్పష్టం చేశారు. పాలక పక్షం, ప్రతిపక్షం ఎవరికి వారే మీ హయాంలోనే అనుమతులు వచ్చాయంటూ వారి మధ్య జరుగుతున్న వాగ్వాదానికి ఎట్టకేలకు బయటకు వచ్చిన లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ యాజమాన్యం వివరణ ఇచ్చింది. ఇప్పటికే గో సేవా సమితి సభ్యులతో పాటు స్థానికులు కర్మాగారం ఎదుట నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభించిన నేపథ్యంలో ఈ అంశం తారాస్థాయికి చేరుకుని వివాదాస్పదంగా మారింది. అయితే అధికార పార్టీకు వత్తాసు పలుకుతూ యాజమాన్యం ఇచ్చిన వివరణపై స్థానికులు, గోసేవా సమితి సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంస్థ కార్యాలయంలో కాకుండా బయట హోటల్‌లో సమావేశం నిర్వహించడం అనుమానాలకు బలం చేకూరుతోంది.

**మూసివేసే ప్రసక్తి లేదు...**

తణుకు మండలం తేతలి లేహం ఫుడ్స్ పేరుతో పశు వధ కర్మాగారానికి అన్ని అనుమతులు ఉన్నాయని కర్మాగారాన్ని మూసివేసే ప్రసక్తి లేదని సంస్థ జీఎం అరవింద్ సరేన్ స్పష్టం చేశారు. శనివారం తణుకులోని చిట్టూరి హెరిటేజ్‌లో సంస్థకు చెందిన ముగ్గురు వెటర్నరీ అధికారులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీ వరకు అన్ని రకాల అనుమతులు తీసుకున్నామని చెప్పారు. 2014 నుంచి సంస్థ ఏర్పాటు, అనుమతులు తీసుకోగా 2019 నుంచి పశువధ ప్రారంభించి మాంసం ఎగుమతి చేస్తున్నట్లు చెప్పారు. నిత్యం 400 వరకు పశువులను వధించడానికి తమకు అనుమతి ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితులు నేపథ్యంలో సుమారు 150 వరకు పశువులను వధిస్తున్నట్లు చెప్పారు. అధికార, ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నట్లుగా సంస్థ లాభాల్ల ఎవరికీ వాటాలు లేవని స్పష్టం చేశారు. లేహం ఫుడ్ ప్రొడక్ట్స్ పేరుతో రాష్ట్రంలో కేవలం తణుకులో మాత్రమే కర్మాగారం ఉన్నట్లు చెప్పారు. అయితే కర్మాగారం పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపించడంతోపాటు భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని స్థానికుల నుంచి ఆరోపణలు వస్తున్నాయని ఈ సమస్య పరిష్కరించడానికి చర్యలు




తీసుకుంటామని తెలిపారు. కేవలం వట్టిపోయిన, పాలు ఇవ్వని పశువులను పశు వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే వధిస్తున్నామన్నారు. సుమారు 20 మంది సప్లయర్ల ద్వారా పశువులను కొనుగోలు చేస్తున్నామని రైతుల నుంచి నేరుగా కాకుండా కేవలం మధ్యవర్తుల ద్వారా మాత్రమే పశువులను కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని ఎవరికీ ఇబ్బంది లేకుండా పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. కర్మాగారంలో సుమారు 200 మంది కార్మికులు పని చేస్తున్నారని వీరిలో కొందరు స్థానికులకు సైతం ఉపాధి కల్పించామన్నాని అరవింద్ సరేన్ వివరించారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# నర్సాపురం డిపోకు మూడు కొత్త బస్సులు







**ప్రభాతవార్త నరసాపురం :** నరసాపురం డిపో నుండి హైదరాబాద్,మచిలీపట్నం డిపోలకు నూతన అల్ట్రా డీలక్స్ 3 బస్సులను శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్,నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ గారు టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు బిజెపి ఇంచార్జ్ మేకల సతీష్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.ఎమ్మెల్యే నాయకర్ స్వయంగా బస్సు నడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమన్నారు.ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్ వలవల నాని గంట కృష్ణ గుబ్బల మారాజు నిప్పులేటి తారక రామారావు మైల వసంతరావు పొన్నాల నాగబాబు పోలిశెట్టి సాంబ తోట అరుణ కొప్పాడీ కృష్ణవేణి బొమ్మిడి సూర్యకుమారి బొమ్మిడి కృష్ణమూర్తి లక్కు బాబి వెన్న నరేష్ మాధం వాసు గన్నబత్తుల దుర్గాప్రసాద్ మరియు ఆర్టీసీ సిబ్బంది నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కొల్లేరులో లెడార్ గ్రౌండ్ ట్రూతింగ్ సర్వే

# సమీక్షించిన కలెక్టర్ జాయింట్ కలెక్టర్



**ఏలూరు, డిసెంబర్,28: ప్రభాతవార్త :** కొల్లేరు సరస్సుకు సంబంధించి 2022-23లో నిర్వహించిన లిడార్ సర్వే పూర్తయిన పిదప గ్రౌండ్ ట్రూతింగ్ కు కోసం అటవీ శాఖ అధికారులు ప్రతిపాదించిన అంశాలపై శనివారం స్థానిక కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో కలెక్టర్ కె .వెట్రిసెల్వి సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా కొల్లేరు సరస్సు లిడార్ ల్యాండ్ సర్వే నిర్వహించిన ఏజెన్సీ ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు, అటవీ శాఖ అధికారులు ,ఇరిగేషన్, తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి గ్రౌండ్ ట్రూతింగ్ సర్వే చేపట్టేందుకు ఉన్న అవసరత, సాంకేతిక సామర్థ్యాలు తదితర అంశాలు శాస్త్రీయ బద్ధంగా ఉండేలాగా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశం అనంతరం గ్రౌండ్ ట్రూతింగ్ సర్వే కు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించి తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి .దాత్రి రెడ్డి, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ అధికారి ఆశా కిరణ్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ పి విజయ, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరిష్, డ్రైనేజీ ఈఈ సిహెచ్ . సత్యనారాయణ, సర్వే ఏడి అన్సారి , డివిజనల్ సర్వే అధికారి తదితరులు పాల్గొన్నారు.





**పాలకొల్లు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ డే సందర్భంగా నరసాపురం ఆర్డీవో తీర ప్రాంత సీనియర్ అధికారి దాసిరాజు దంపతులను సత్కరించిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. పాలకొల్లు నరసాపురం..ప్రభాతవార్త**

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా ఎమ్మెల్యే రోషన్ కుమార్

**చింతలపూడి.. ప్రభాత వార్త :** చింతలపూడి నియోజవర్గంలో పరిశ్రమలు లేవు. వ్యాపార రంగంలో అభివృద్ధి లేదు. ఉపాధి అవకాశాలు లేవు కానీ చదువుకున్న నిరుద్యోగ యువకులు మాత్రం ఎక్కువమంది ఉన్నారు ఏ ఒక్కరూ ఉద్యోగం లేదని నిరాశ చెందకూడదు బాధపడకూడదు అనే ఆలోచనతో వారి జీవితాల్లో వెలుగు చూడాలి. వారి కుటుంబాల్లో ఆనందం నింపాలి అనేది ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రయత్నం ఆ దిశ గా ప్రయత్నాలు మొదలుపెట్టాను ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తే ఆయా కుటుంబాల్లో ఆనందంతోపాటు ఆదాయం తద్వారా ఆర్థిక స్వయం సమృద్ధి సాధించడానికి వీలు కలుగుతుందని అంటున్న ఎమ్మెల్యే రోషన్. వారిలో కొనుగోలు శక్తి పెరుగుతుంది ఉద్యోగ ,వ్యాపార రంగ అభివృద్ధి చెందితే ప్రభుత్వానికి పన్నులు రూపంలో ఆదాయాలు వస్తాయి. ప్రభుత్వ ఆదాయం పెరిగితే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి వ్యవస్థ వలన ప్రజలు గ్రహించాలి. ప్రజలకు కావలసిన అవసరాలను ప్రభుత్వం తీర్చడానికి అవకాశం కలుగుతుంది సహజంగా ప్రభుత్వాలే ఉ ద్యోగ మేళాలు నిర్వహిస్తాయి. కానీ ఎమ్మెల్యే స్వయంగా తనకున్న పరిచయాలతో వ్యక్తిగతంగా ,ఉద్యోగ ఉపాధి కల్పన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు చింతలపూడి నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన నియోజవర్గంగా తీర్చిదిద్దాలనే ప్రయత్న%శీ% తొలి ప్రయత్నంలో ఈరోజు వందకు పైగా ఉ ద్యోగాలు ఇవ్వగలుగుతున్నాం ఈ ప్రయత్నం నిరంతరం కొనసాగుతూ ఉంటుంది... నియోజవర్గంలో నిరుద్యోగ



యువకులు ఉండకూడదు.. ప్రతి ఒక్కరికి ఉపాధి.. వారికి నచ్చిన రంగంలో అవకాశాలు కల్పించాలనే లక్ష్యం తో ముందుకు సాగుతాం!ఆ దిశగా ఆ ప్రయత్నం కొనసాగిస్తాను నా ఆలోచనలను అంది పుచ్చుకొని ,యువత ముందుకు రావాలని నేను కోరుతున్నా

# దివ్యాంగులు అన్ని రంగాల్లోనూ పట్టుదలగా ముందుకు రావాలి

**ప్రభాతవార్త నరసాపురం :** ఉన్నత న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి స్థానిక పీచుపాలెం రోడ్ లో ఉన్న కళ్యాణి రూరల్ రిహాబిలిటేషన్ మరియు ఎడ్యుకేషనల్ సొసైటీ ని ఇన్స్పెక్ట్ చేసిన సమయంలో రియల్ క్లబ్, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఒక్కొక్క వీల్ చైర్ సుమారు ఆరు వేలు విలువచేసే 3 వీల్ చైర్స్ ఇస్తామన్న మాట ప్రకారం ఈ రోజు కల్యాణి గ్రామీణ మనోవికాస కేంద్రం లోని నాగసాయి, హేమంత్, సంతోష్ కుమార్ లకు సీనియర్ సివిల్ జడ్జి జి. గంగరాజు చేతుల మీదుగా విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసారు. ఇదేసమయంలో వివిధ క్రీడలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు కూడా అందించారు. ఈ సందర్భంగా. న్యాయమూర్తి మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను చేపడుతూ, ఆర్థికంగా ప్రోత్సహిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను మరియు మానసిక ఆత్మస్థైర్యం పెంపొందించే ప్రత్యేక విద్యను నేర్పిస్తున్న కల్యాణి రూరల్ మనోవికాస కేంద్రం కరస్పాండెంట్ అల్లూరి నళిని దేవి, మోహన్ బాబు రావు మరియు వారి సిబ్బంది ని అభినందించారు. శారీరక లోపం




ఉన్న పిల్లలను అడ్డుపెట్టుకుని భిక్షాటన చేస్తున్నవారు కనిపిస్తే వారిని సంభందిత చైల్డ్ ప్రొటెక్షన్ వారికి గాని పోలీస్ వారికి గాని తెలపాలి. కొన్ని రాష్ట్రాలలో భిక్షాటన నిషేదించారు. మన రాష్ట్రంలో కూడా భిక్షాటన నిషేదించడానికి అన్ని సామాజిక వర్గాలు ముందుకు రావాలని, అలాగే వికలాంగులు అన్ని రంగాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందినట్లు మాట్లాడారు. ఈ కార్యమానికి రాయల్ క్లబ్ డైరెక్టర్ మరియు న్యాయవాది వై. డి ఫణికర్, కార్యదర్శి పి. గణేశ్వరారావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్. రమేష్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు జి. సత్యవతి, డా.రాజేంద్రప్రసాద్, ఎ.వి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందే జనవరి నెల పెన్షన్లు

- డిసెంబర్ 31న జిల్లాలో సామాజిక పెన్షన్ల పంపిణీ.
- జిల్లాలో 2,62,228 మంది ఫించన్ దారులకు రూ. 113.01 కోట్లు పంపిణీకి ఏర్పాట్లు
- పెన్షన్ పంపిణీ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు టౌన్,డిసెంబర్ 28, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసాపించను జనవరి నెల పింఛను చెల్లింపులు జనవరి 1 వ తేది నూతన ఆంగ్ల సంవత్సరం తొలిరోజు కావడం వలన రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిసెంబర్ 31 వ తేదీ మంగళవారం ఉదయం 6.00 గంటల నుంచి పెన్షన్ పంపిణీ ప్రారంభమవునని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. డిసెంబర్ 31 వ తేదీన ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి 02.01.2025 తేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మంగళవారం జనవరి నెల పెన్షన్ల పంపిణీ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో జనవరి నెలలో 2,62,228 మంది ఫించన్ దారులకు 113.01 కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా 31.12.2024 వ తేది న 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలని దానికి అనుగునంగా అధికారులు అందరూ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జనవరి నెల ఫించన్లు ఒక రోజు ముందుగా 31.12.2024 న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన 5,298 మంది సిబ్బంది తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని , ఎక్కడైనా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ఈ నెలలో గత రెండు నెలలలో వివిధ కారణం లతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెల 3 నెలలు మొత్తం పంపిణీ చేయబడునన్నారు.అలాగే నవంబర్ 2024 నెలలో జీవిత భాగస్వామి మరణించిన వారికి 212 మందికి ఈ నెలలో కొత్తగా ఫించన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. కావున ఈ సమాచారం అందరికి



తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మునిసిపల్ కమిషనర్ లకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.విజయరాజు జిల్లా పరిషత్ సి.ఇ.ఓ, కె. సుబ్బారావు జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి.నీలాద్రి పాల్గొన్నారు.

# మాధవను పరామర్శించిన కొవ్వలి

**ప్రభాతవార్త నరసాపురం :** నరసాపురం నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తండ్రి బండారు ప్రతాప్ నాయుడు ఇటీవలే స్వర్గస్తులైనారు.వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# భుజబలపట్నంలో గుడ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన

**కైకలూరు డిసెంబర్ 28 (ప్రభాతవార్త):** మండలంలోని భుజబలపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శనివారం కైకలూరు రూరల్ ఎస్ఐ వి రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు గుడ్ టచ్... మరియు బ్యాడ్ టచ్ ల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో కైకలూరు రూరల్ సీఐ వి రవికుమార్ పాల్గొని పలు సూచనలు చేశారు. విద్యార్థిని విద్యార్థులు స్కూలుకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఏమైనా సమస్యలు ఉన్న యెడల పోలిసులకు తెలియచేయాలన్నారు.ప్రతిరోజు మీరు చదివే స్కూల్స్ దగ్గర అభయ టీం ఉంటుందని ఏమైనా సమస్యలు వుంటే వాళ్లకు తెలియపరచాలని విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు,మరియు సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలోనే మహిళలకు ఉచిత బస్ సర్వీసులు నిర్వహిస్తాం - ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర, డిసెంబర్-28, ప్రభాతవార్త:** మహిళలకు త్వరలోనే ఉచిత బస్ సర్వీసులను అందుబాటులోనికి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2000 ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేస్తున్నారని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుమంట్ర మండలం పొలమూరు , మాముడూరు గ్రామాల్లో ప్రజా దర్బార్ ప్రజల నుండి నేరుగా విన్నతులు స్వీకరించే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసే 96 పథకాలను రద్దు చేసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్రం నిధులను సొంత పథకాలకు మళ్లించారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు కేంద్రం అమలు చేసే సంక్షేమ పథకాలు 84 సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రణాళికలు రచించారని త్వరలోనే ప్రకటిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళని రెండిటికి సమ ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. గతంలో వాలంటీర్ వ్యవస్థ పరిపాలనను భ్రష్టు పట్టించినయని అయితే మా కార్యకర్తలే వాలంటీరు సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో తట్ట మట్టి కూడా వేయని వైసీపీ ప్రభుత్వం పొలమూరు పంచాయతీ దోపిడీ జరిగిందని జనసేన నాయకులు ఫిర్యాదులు చేస్తున్నారని వాటిని త్వరలోనే నిగ్గు తేలుస్తామన్నారు. ఇక్కడ సర్పంచ్ అమాయకుడని బొమ్మగాపే వాడుకుంటున్నారని దీనిపై ప్రత్యేక నిగా పెట్టామని చెప్పారు. గత ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి లక్ష యాభై వేల రూపాయలు ఇస్తే కూటమి ప్రభుత్వం రెండు లక్షల 50 వేల రూపాయలకు పెంచిందని చెప్పారు. గతంలో తెలుగుదేశం పార్టీ నిర్మించిన ఇళ్లకు బిల్డింగ్ బిల్లులు చెల్లించలేని అసమర్థ పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డిని ఏమనాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు నిర్మాణం, ఇంటి స్థలం వంటి సమస్యలను ప్రజా దర్బార్ అని అన్నారు. పొలమూరు అంబేద్కర్ సెంటర్ నుండి పొలమూరు గరువు వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం చేపడతామని చెప్పారు. ముంపు సమస్యకు గోస్తాని నది బైపాస్ ఒకటే మార్గమని అన్నారు. మండలంలో ఎస్పై. పర్రు నుండి మాముదూరు వరకు ఉన్న గోస్తాని నది కారణంగా పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయని దీన్ని పరిష్కరించాలంటే బైపాస్ ఒక్కటే మార్గమని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. డెల్టా ఆధునీకరణ పనుల్లో కాలువ తవ్వకాలు నిర్వహించి శాశ్వత పరిష్కారం చేస్తామని చెప్పారు. వినికిడి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థికి ముఖ్యమంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నాలుగు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వెలగల బులిరామిరెడ్డి, సర్పంచ్ కాకర్ రాజేశ్వరరావు, ఎంపీటీసీ పిచ్చెట్టి నరసింహమూర్తి, టిడిపి అధ్యక్షులు పి. రాఘవేందర్ రాజు, జనసేన అధ్యక్షులు తోరం వెంకన్న బాబు, బిజెపి నాయకులు తుపాకుల గోవింద్, పొలమూరు నీటి సంఘం అధ్యక్షులు గుడాల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నిర్వాసితులైన కుటుంబానికి చారిటబుల్ ట్రస్ట్ వితరణ

**ఆగిరిపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** ఆగిరిపల్లి గ్రామానికి చెందిన చిట్టి పోతుల రవి ఇంట్లో రిఫ్రిజిరేటర్ పేలి ఇల్లు పూర్తి ధ్వంశమై నిర్వాసితులైన కుటుంబాన్ని ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ విట్టర్ బాబు నెరసురామయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు నెరసు రాజేష్ బాధితులని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మీ విక్టర్ బాబు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలాగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.నేరుసు రామయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు నెరసు రాజేష్ మాట్లాడుతూ బాధితులకు ధైర్యంగా ఉండాలని తెలిపారు. తమ చారిటబుల్ ట్రస్ట్ తరఫున తనకు వీలైనంత ఆర్థిక సహాయం అందిస్తానని ధైర్యం చెప్పారు.నిర్వాసితులైన కుటుంబానికి 25 కేజీల రైస్ బ్యాగులు రెండు ఇవ్వడం జరిగినది.



# హొటళ్ళు తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్

**భీమవరం డిసెంబర్ 28 ప్రభాతవార్త :** ఉండి రోడ్డులో ని విజయ మెస్ ను కమీషనర్ కె. రామచంద్ర రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హొటల్ వ్యర్థాలను డ్రైనేజీలో పడవేయడం, పాడైపోయిన ఆహార పదార్థాలు నిల్వవుండడం, పారిశుద్ధ నిర్వహణ సరిగ్గా చేయకపోవడం, అపరిశుభ్ర వాతావరణం లోతయారు చేయడం, తినుబండరాలను ఆహార రంగు పదార్థాలతో తాయారు చేసి ప్రజల అనారోగ్యమునకు హాని కలిగిస్తున్నారని గుర్తించి గమనించిన కమిషనర్ హొటల్ కు అపరాధ రుసుము విధించి తాత్కాలికంగా మూసి వేయాలని ఉత్తర్వులు జారీచేసారు.



# స్వర్ణాంధ్రలో ముగిసిన సోలార్ ఎనర్జీ పై అవగాహనా వర్క్ షాప్

**నరసాపురం డిసెంబర్ 28 ప్రభాతవార్త :** నరసాపురం మండలం, సీతారామపురం గ్రామములో స్వర్ణాంధ్ర కళాశాలలో సోలార్ ఎనర్జీ, డిజైన్ అను అంశం పై శనివారం ముగింపు సభ జరిగినది. ఐఈఈఈ పవర్ అండ్ ఎనర్జీ చాప్టర్ నిర్వహించిన ఈ వర్క్ షాపులో రెండవ రోజు డా.వి.యల్.యన్.శాస్త్రి, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆంధ్రప్రదేశ్ వారు రిసోర్స్ పర్సన్ గా విచ్చేసి, సోలార్ ఎనర్జీ యొక్క మోడల్ ను మ్యాట్ లాబ్ సాఫ్ట్ వేర్ నందు ఎలా చేయగలరో విద్యార్థులకు విపులంగా వివరించారు. అనంతరం కళాశాలలో గల సోలార్ ప్లాంట్ ను దాని యొక్క పనితీరును విద్యార్థులకు వివరించారు. ముగింపు సభకు ఛైర్మన్ శ్రీ కె.వి.సత్యనారాయణ, కోశాధికారి శ్రీ కె.వి.స్వామి, డైరెక్టర్ శ్రీహరి, ప్రిన్సిపాల్ డా.యస్.సురేష్ కుమార్, ఉప ప్రిన్సిపాల్ డా.ఏ.గోపిచంద్, డా.వలవల మధు, డా.వెంకటేశ్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పార్టీసిపేషన్ సర్టిఫికేట్ లు అందజేశారు.



## పారిజాతగిరిలో గోదాదేవికి సారె సమర్పణ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం చిన జీయర్ స్వామి వారి సేవా సంస్థ, జంగారెడ్డిగూడెం వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో ధనుర్మాస గోష్టి జరిగింది. భక్త బృందం వారిచే గోదాదేవికి ఆలయంలోని సమస్త దేవతామూర్తులకు సారె సమర్పణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్త బృందం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమాచార్యులు ఆధ్వర్యంలో గోదాదేవికి, శ్రీకృష్ణునికి విశేష అష్టోత్తర పూజలు నిర్వహించి పండ్లు సమర్పించరాఉ. భక్తులకు జంగారెడ్డిగూడెం సీఎన్ఆర్ మాల్ అధినేత చెరుకూరి నరేష్, రోషిణి దంపతులు సహకారంతో అన్నప్రసాద వినియోగం చేశారు. వికాస తరంగిణి అధ్యక్షురాలు శ్యామలాంబ, సభ్యులు కేవీఆర్ఎస్. అప్పారావు, వాసవి నగేష్, దండు ధనరాజు, ఆలయ ఈవో మానికల రాంబాబు పాల్గొన్నారు.

## ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషను ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు టౌన్, డిసెంబర్ 28,ప్రభాత వార్త :నూతన సంవత్సర, సంక్రాంతిని పురస్కరించుకొని ఏలూరు నగరంలో ప్రజల వినోదం కోసం విజయ శ్రీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) తెలిపారు. స్థానిక శనివారపుపేట పాత తివాచి సెంటర్ నందు ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ట్రీబ్యూల్ ఆర్ ముఖ ద్వారం తో ఏర్పాటు చేసిన విజయ శ్రీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ను ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి) లాంఛనంగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏలూరు శాసనసభ్యులు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరుగని రీతిలో ట్రీబ్యూల్ఆర్ ముఖ ద్వారం హంగులతో వినోదాన్ని ఆహ్లాదాన్ని అందించే విధంగా ఈ ఎగ్జిబిషన్ ఉందన్నారు. పిల్లలకు, పెద్దలకు అధునాతన అమ్యూజ్ మెంట్ అందించేందుకు బ్రేక్ డాన్స్, సొలంబో, కొలంబస్, క్రాస్ వీల్, జాయింట్ వీల్, పిల్లల కోసం ప్రత్యేకంగా బేబీ ట్రైన్, స్కార్పియో, మోటార్ సైకిల్, షూటింగ్ తదితర ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. అంతే కాకుండా భారత దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి షాపింగ్ మాల్స్, పిల్లలకు ఎలక్ట్రానిక్ ఆట వస్తువులు, ఆకర్షణీయమైన జ్యువలరీ, కాటన్ రెడీమేడ్, లెదర్ హ్యాండ్ బ్యాగ్స్,



గృహెపకరణాలు, కశ్మీరీ తివాచీలు, ఢిల్లీ మసాలా పాపడ్ (అప్పడం) ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్, గోబీ మంచూరియా, తదితర ప్రత్యేకమైన రుచికరమైన తినుబండారాలను విజయ శ్రీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నందు అన్ని సౌకర్యాలతో ప్రజలకు మంచి వినోదం కలిగించే విధంగా ఇక్కడ ఏర్పాటు చేయడం ఎగ్జిబిషన్ నిర్వాహకుల పనితీరుకు అద్దం పడుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్ నూతన సంవత్సర, సంక్రాంతి ని పురస్కరించుకొని ఏలూరు ప్రజలకు ఆహ్లాదంగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ శ్రీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వాహకులు పప్పల అనిల్ కుమార్, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో కమిషనర్ పర్యటన

ప్రభాతవార్త నరసాపురం : అన్ని వార్డు లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించిన్న నరసాపురం మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్య. ఈరోజు తెల్లవారు జామున స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లో భాగంగా పలు వార్డుల లో పర్యటించి డ్రైనేజీ సమస్యలను తెలుసుకుని పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల లో రోడ్లు శుభ్రంచేయడం, రహదారులు, అంతర్గత రహదారులవెంట ముళ్ల పొదలు, పిచ్చిమొక్కలు తొలగించడం, మురుగుకాల్వల నీరు సాఫీగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, మార్కెట్, బస్టాండ్వంటి ప్రజాస్థలాలను శుభ్రం చేయాలని, లోతట్టు ప్రాంతాల వద్ద నీరు నిల్వ ఉండకుండా మట్టితో పూడ్చాలని. దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు



## కౌన్సిల్ సాక్షిగా విగ్రహ రాజకీయాలు

నూజివీడు డిసెంబర్28 ప్రభాతవార్త: నూజివీడు మున్సిపల్ కౌన్సిల్ సాక్షిగా విగ్రహ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. నూజివీడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన శనివారం సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునిసిపల్ 2 వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గౌతు లచ్చన్న విగ్రహ ఏర్పాటుకు ఎవరు అనుమతించారని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు లేనప్పుడు ఎలా ఉపేక్షిస్తారని, విగ్రహ ఏర్పాటుపై, నిర్వాహకులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులను నిలదీశారు. టిడిపి ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అమలులోకి రాకమునుపే 15 ఏళ్ల క్రితం నుండి స్వర్గీయ నందమూరి



తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు అనుమతి నివ్వాలని కోరినప్పటికీ అధికారులలో స్పందన లేదని వాపోయారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ జోక్యం చేసుకొని ఎవరు ఎలాంటి విగ్రహాలు ఏర్పాటు చేసిన అందులో రాజకీయ ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు.

## టీడీపీ నాయకులు మల్లిపూడి నవీన్ మృతికి ఎమ్మెల్యే సంతాపం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని మల్లిపూడి నవీన్ గుండె సమస్యలతో మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్కుమార్ తెలిపారు. నవీన్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన శనివారం వారి స్వగృహానికి వెళ్ళి నవీన్ పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. కూటమి నాయకులు రావూరి కృష్ణ, మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు, దాసరి శ్యామ్ సుందర శేషు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, పెనుమర్తి రామ్కుమార్, కొండ్రెడ్డి కిషోర్, బొబ్బర రాజ్పాల్ కుమార్, కంపా రాజేంద్ర, తూటికుంట రాము, పాతూరి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరులో జాబ్ మేళా – 9 మంది ఎంపిక

కైకలూరు, డిసెంబర్ 28(ప్రభాతవార్త): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు 54 యువత హాజరు అయ్యారని ఏలూరు జిల్లా నైపుణ్యభివృది సంస్థ అధికారి ఎన్. జితేంద్ర బాబు తెలిపారు.వారిలో 9 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఈ జాబ్ మేళా లో మెడ్ ప్లస్ ఫార్మసీ, వరుణ్ మోటార్స్ ల కంపెనీల ప్రతి నిధులు పాల్గొనడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శాంతి జ్యోతి , జె.డి.ఏమ్ పార్థ సారథి , ఎన్.టీ.ఓ రవి శ్యామ్ కోఆర్డినేటర్ ప్రసాద్, సునీల్ పాల్గొన్నారు.

## రాత్రిపూట గేదెలను రోడ్లపైకి వదలవద్దు

కైకలూరు డిసెంబర్ 28 (ప్రభాతవార్త):గేదలు ఉన్న ప్రతి ఒక్కరు రాత్రిపూట రోడ్లపైకి వదిలేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేనియెడల గోశాలకు తరలిస్తామని కైకలూరు రూరల్ సీఐ వి రవికుమార్ పశు యజమానును హెచ్చరించారు. శనివారం మండవల్లి మండలం చింతపాడు గ్రామంలో ఎస్సై సి.హెచ్ రామచంద్రరావు ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానమని అవకాశం ఉన్న ప్రతి వారు సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో గేదలు ఉన్న ప్రతి ఒక్కరు వాటిని రోడ్లపై వదిలేయకుండా జాగ్రత్తగా చూసుకోవాలని, లేని ఎడల రోడ్లమీద రాత్రి పూట తిరిగే గేదెలను గోశాలకు తరలిస్తామన్నారు.ప్రతి ఒక్కరు వారి గేదెల



కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అతికించాలని వారికి రేడియం స్టిక్కర్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి విష్ణు, ఎంపీటీసీ ఏసు రాజు, గ్రామ ప్రజలు, మండవల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది,పాల్గొన్నారు.

## సమస్యలతో కూడిన ఇళ్ల పట్టాలు ఇవ్వడం దారుణం

### - ఎమ్మెల్యే డాక్టర్ కామినేని

కైకలూరు డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :గత వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు సమస్యలతో కూడిన ఇళ్ల పట్టాలు ఇవ్వడం దారుణమని కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ మండిపడ్డారు. శనివారం కైకలూరు గ్రీన్ విలేజ్ లో ఎమ్మెల్యే గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి గృహ లబ్దిదారుల అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ లబ్దిదారులు ఎవరు అధైర్య పడవద్దు అని గత ప్రభుత్వం లో ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్ళు మంజూరు చేసారు కానీ పూర్తి ఫలితాన్ని అందించలేకపోయారన్నారు. దానికి ఉదాహరణ ఈ గ్రీన్ విలేజ్ మరియు కలిదిండి కాలనీ లోను ఇదే పరిస్థితి నెలకొంది. ముందు చూపు అనేది లేకుండా పరిపాలించటం వళ్ళ జరిగిన అనేకమైన లోపాలలో ఇదొక లోపమని పేర్కొన్నారు. వాళ్ళు అయిదేళ్లు అస్తవ్యస్థ పాలన చెయ్యటం వళ్ళ ఏమి తెలియని మీరు ఇన్ని ఇబ్బందులు పడుతున్నారు. మీకు కచ్చితంగా నేను న్యాయం చేస్తాను అని ఈ కాలనీకి ముందు హౌసింగ్ సమస్య తీర్చటానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నాను అన్నారు. ఆ కమిటీ ఇచ్చిన



నివేదిక ఆధారం గానే మీ సమస్యలు తీరుస్తాము కాబట్టి సమస్య ఉన్న ప్రతి లబ్దిదారు తమ సమస్యలను ఒక అర్జీ రూపేన ఇవ్వాలని కోరారు.త్వరలోనే మిగిలిన శాఖల సమస్యలను కూడ తీరుస్తాం అని హామీ ఇచ్చారు. ఇన్ని ఇబ్బందులతో ఇళ్ల పట్టాలు ఇవ్వటం చాలా నీచమైన చర్య ప్రజలు బావుంటేనే ప్రభుత్వం బావుంటాది అని అన్నారు. అనంతరం రాష్ట్ర గృహనిర్మాణ శాఖామాత్యులు డా. కొలుసు పార్ధసారధి ని మరియు రాష్ట్ర గృహనిర్మాణ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ తో కలిసి త్వరలోనే కైకలూరులో సదస్సు ఏర్పాటు చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్సింగ్ మృతికి సంతాపం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : దేశ మాజీ ప్రధాని మన్మోహన్సింగ్ మృతికి జంగారెడ్డిగూడెం మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎంపీపీ కొదమ జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సొంగా రోషన్కుమార్ పాల్గొన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీడీవో కేఆర్ఎన్. కృష్ణప్రసాద్, పలువురు ఎమ్పీటీసీలు, సర్పంచ్లు, అధికారులు పాల్గొన్నారు.

## సింగాగూడెం సచివాలయంలో రెవెన్యూ సదస్సు...

**లింగపాలెం డిసెంబర్28.. ప్రభాతవార్త :**
లింగపాలెం మండలంలోని సింగగుడెం గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడానికి 40 రోజులు 45 రోజులు పడుతుందని భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు పెట్టుకోవాలని భూ సమస్యలపై సర్వేలు చేసి మీ భూములను అప్పగించడం జరుగుతుందని అన్నారు అనంతరం ధ్రువీకరణ పత్రాలు తాసిల్దార్ నజీములాషా చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొంతు శ్రీనివాసరావు. ఉప సర్పంచ్ బొద్దు రాంబాబు. హరీష్. నాగబాబు వీఆర్వో కట్టా



సత్యనారాయణ వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అందరూ సహకరించాలి – ఎంపీపీ పోచమ్మ

జీలుగుమిల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త : మండల అభివృద్ధికి అధికారులంతా సహకరించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కె పోచమ్మ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం సర్వసభ్య సమావేశం. ఎంపీపీ కోర్స పోచమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు పెద్దపేట వేస్తున్నామని ఆమె తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో సిసి రోడ్లు పూర్తి చేస్తున్నామని ఆమె తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో



వెంకటలక్ష్మి, ఎంపీటీసీ నాలి శ్రీను, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల ప్రదర్శన

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :**
ఏపీఎస్ఆర్టీసీ ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధరరావు ఆధ్వర్యంలో డిపో ఆవరణలోనూ, డిపో నుంచి బుట్టాయగూడెం రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. పార్సిల్, కొరియర్ సర్వీసులను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. డీఎం గంగాధరరావుతో పాటు సూపర్వైజర్లు, వివిధ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.





నర్సాపురం మండలం లక్ష్మనేశ్వరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నమోదు చేసే కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అబ్జర్వర్ గుత్తుల సాయి, మరియు ఇక కార్యక్రమంలో పెచ్చెట్టి శ్రీను, పిల్లి రామాంజనేయులు, కంకటాల శ్రీనివాస్, దొంగ మురళి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు
ప్రభాతవార్త నరసాపురం రూరల్

# రెల్లి కులస్తులను గుర్తించాలి

### -ఏపీ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్. పూర్ణచంద్రరావు.

ఏలూరు టౌన్, డిసెంబర్ 28,ప్రభాత వార్త :దశాబ్దాల తరబడి అంటరాని తనం,అస్పృశ్యతల కారణంగా సామాజిక వెనుకబాటుకు గురైన రెల్లి కులస్తులను గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరంశెట్టి పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్.సి. రిజర్వేషన్ ఏక సభ్య కమిషనర్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పూర్ణచంద్రరావు మాట్లాడుతూ అనాదిగా రెల్లి కులాలు విద్య, ఉద్యోగ,ఉపాధి, రాజకీయ రంగాలలో ప్రవేశ అర్హతను కూడ నోచుకోలేని దయనీయ స్థితిలో ఉన్నాయని వివరించారు.సఫాయి కర్మచారి వృత్తినే ప్రధాన ఉపాధిగా,మురికి కాలువలు,గుంటలు,చెత్త కుప్పలు,లెట్రిన్లు శుభ్రం చేస్తూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో రెల్లి కులస్థుల సేవలు ప్రజా ప్రశంసలు పొందాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర,ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రెల్లి ఉపకులాలు, దళితులలోనే అత్యంత దయనీయ స్థితిలో ఉన్నారని జస్టిస్ రామ చంద్రరాజు ఎస్.సి. కమిషన్ విచారణ ద్వారా గుర్తించారన్నారు.2000-2004 మధ్య రెల్లి గ్రూపునకు సంపూర్ణ న్యాయం జరగలేదన్నారు.ఒక ప్రాంతంలో రెల్లి మహిళ/పురుషుడు కోటా భర్తీ కానప్పుడు ఆ ఖాళీని వేరే ప్రాంత రెల్లి గ్రూపు వారిచే భర్తీ చేయాలని డిమాండ్



చేశారు.రెల్లి గ్రూపు కోటా రెల్లి వారే అనుభవించేలా జీవో సవరణ చేయాలని కోరారు. తమ సమస్యలకు న్యాయమైన పరిష్కారం లభించిన పక్షంలో పోరాటలే శరణ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెల్లి కుల సంక్షేమ సేవా సంఘం నాయకులు భజంత్రీ శ్రీనివాసరావు, భౌరశెట్టి శ్రీనివాసరావు, అర్జీ సురేష్, ధనియాల ఈశ్వరరావు, లావేటి ప్రవళిక, కసింకోట నాగేంద్ర,అల్లం సాయి, అర్జీ రమణమూర్తి, అల్లం హనుమంతు, కోన విజయ్, కాకి రాజు, బొత్స రాజేష్ రాజేష్, ధనియాల అమర్, సింగంపల్లి దుర్గారావు, భూపతి అప్పారావు, కాకి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే విద్యుత్ చార్జీలు వెనక్కి తీసుకోవాలి : సిపిఎం

పోడూరు, డిసెంబర్-28, ప్రభాతవార్త:పెరిగిన విద్యుత్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం పోడూరు మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రజలపై మోపుతున్న విద్యుత్ బారాలను వ్యతిరేకిస్తూ పోడూరు మండలం గుమ్మలూరు గ్రామం బి సి కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. ట్రూ-అప్ చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలని, అదాని విద్యుత్ ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేసి కరెంట్ బిల్లులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నిరసనను పట్టించుకోకుండా రాష్ట్రంలోని కూటమీ ప్రభుత్వం ముందుకెళ్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ బారాల భారం ప్రజలపై వెయ్యిబోమని చెప్పి నేడు విద్యుత్ చార్జీలు పెంచడం అన్యాయం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన భారాలు వేయడం కారణంగానే ఆ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దెదించారని, టిడిపి కూటమీ ప్రభుత్వం పునరాలోచించి విద్యుత్ బారాలను రద్దు చేయకపోతే ప్రజల



ఉద్యమిస్తారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.16,000 కోట్ల భారం మోపిందని, విద్యుత్ బిల్లులు చెల్లించకుండా ప్రజలు తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు. అదానికి ఆదాయం సమకూర్చేలా స్మార్ట్ మీటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. అదాని కంపెనీ తయారు చేసిన స్మార్ట్ మీటర్లను రూ 30 వేల చొప్పున కొనుగోలు భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపి 10 సంవత్సరాల లో వసూలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు పిల్లి ప్రసాద్, రాపాక వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని నిరసనలు తెలిపారు.

## రెవెన్యూ సమస్యలు ఉంటే పరిష్కరించుకోండి

### - తహసిల్దార్ ప్రశాంతి



చాట్రాయి, డిసెంబర్ 28, ప్రభాతవార్త : రెవెన్యూ సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని తాహసిల్దార్ డి ప్రశాంతి అన్నారు. మండల కేంద్రమైన చాట్రాయి సచివాలయం వద్ద రెవెన్యూ సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు తక్షణమే పరిష్కారం చేసేందుకే సదస్సులు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు ఆదిమూలం నాగమోహన శర్మ, జనసేన మండల ఉపాధ్యక్షులు తుమ్మల జగన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తిలి మండల పరిషత్ సమావేశం లో పాల్గొన్న తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి.

అత్తిలి – డిసెంబర్ 28 ( ప్రభాత వార్త ): అత్తిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశము మండల పరిషత్ అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. భారత మాజీ ప్రధాని, భారతదేశ ఆర్థిక చరిత్రను కీలక మలుపు తిప్పి, ఎన్నో సంస్కరణలకు ఆధ్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిల్లి చిత్రపటానికి నివాళులు అర్పించారు.



## దేశ సమగ్రతకు, ఐక్యతకు క్రీడలు దోహదం చేస్తాయి.

ఆగిరిపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త : సామాజిక మార్పుకు, యువత లో ఆహ్లాదకరమైన పోటీ తత్వాన్ని పెంచడం తో పాటు, దేహాదారుడ్యాన్ని కలుగచేస్తాయని పార్లమెంట్ మాజీ సభ్యులు, పారిశ్రామికవేత్త మరియు ప్రముఖ సామాజికవేత్త గోకరాజు గంగరాజు అన్నారు. మండలంలోని తోటపల్లి హీల్ పారడైజ్ ఆవరణలో హెచ్.సి.ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించబడుచున్న రెండు రోజుల "స్పోర్ట్స్ ఫర్ చేంజ్" కబడ్డీ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు . హెచ్.సి.ఎల్. ఫౌండేషన్ స్పోర్ట్స్ అసోసియేట్ మేనేజర్ బి.ఆర్. నందగోపాల్ మాట్లాడుతూ ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర లకు చెందిన 16సంవత్సరాల లోపు ఐదు బాలుర మరియు ఐదు బాలికల జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో హీల్ వ్యవస్థాపక



అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ఆసియన్ గేమ్స్ బంగారు పతక గ్రహీత కళ్యాణి,హీల్ స్పోర్ట్స్ వాలంటీర్లు బి. సుధాకర్, ప్రొఫెసర్ కిషోర్, ఎ.వి.కృష్ణా రావు,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యామ్ సుధాకర్, ఎ.కె.ఎఫ్.ఐ ప్రతినిధి కృష్ణమూర్తి, హీల్ ప్రిన్సిపాల్ బి.సాయిబాబు, హీల్ క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్, గుంటూరు హీల్ చైర్మన్ యార్లగడ్డ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## 30న ప్రకాశం చౌక్ లో నిరసన

భీమవరం డిసెంబర్ 28 ప్రభాతవార్త :పార్లమెంట్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నీ ఎగతాళి చేస్తూ మాట్లాడిన అమిత్ షా రాజీనామా చేయాలని వామపక్ష పార్టీలు ఈ నెల 30న చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.అమిత్ షా రాజన్న చేయాలని ప్రకాశం చౌక్ లలో నిరసన కార్యక్రమం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి బి బలరాం, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు లంక కృష్ణమూర్తి న్యూ డెమోక్రసీ నాయకులు మామిడి దాలయ్య ఎం సి పి ఐ యు నాయకులు రొంగల సత్యనారాయణ ఒక ప్రకటనలోకోరారు. నాయకులు మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం మనుధర్మశాస్త్ర నమోదు చేసేందుకు రాజ్యాంగాన్ని రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారని దీనికి వ్యతిరేకంగా 30న జరిగే నిరసన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పిలుపునిచ్చారు.

## విద్యుత్ చార్జీల పెంపుపాపం జగన్ దే

### - తోట సీతారామలక్ష్మి.

భీమవరం డిసెంబర్ 28 ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వ అవినీతి పాలనలో విద్యుత్ చార్జీలను అనేకసార్లు సార్లు పెంచిన పాపం జగన్ దేనాని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ఆరోపించారు. విద్యుత్ చార్జీలను పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై భారం మోపిన జగన్ ఇప్పుడు విద్యుత్ చార్జీలు తగ్గించాలాని నిరసన కార్యక్రమాలకు పిలుపునివ్వడం శోచనీయమన్నారు.జగన్ పాలనలో 13 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వెూపారని వైసిపి పాలకుల అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం సిగ్గుచేటని విమర్శించారు.

## చింతలపూడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా...!- ఎమ్మెల్యే రోషన్కుమార్

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :**
చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధికి, జంగారెడ్డిగూడెం మండల అభివృద్ధికి మండలంలోని ఎమ్పీటీసీలు, సర్పంచ్లు పూర్తిగా తనకు సహకరించాలని ఎమ్మెల్యే సొంగా రోషన్కుమార్ కోరారు. శనివారం జంగారెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్యస మావేశం ఎంపీపీ కొదమ జ్యోతి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారానికి, అభివృద్ధిఖి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో గత ఆరు నెలల్లో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను సవివరంగా తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కులు తీసుకురావడానికి కృషి చేస్తున్నానన్నారు. మండలంలోని పట్టెన్నపాలెం, బయనేరు బ్రిడ్జిలను సత్వరమే పూర్తి చేయడానికి గ్రాంట్లు మంజూరయ్యాయని వివరించారు. నిరుద్యోగ యువత ఉపాధి కోసం చింతలపూడిలో జరిగిన జాబ్ మేళాలో కొందరు ఉద్యోగాలు పొందారన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మండలంలోని రోడ్ల పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీడీవో కృష్ణప్రసాద్ తొలుత స్వాగతం పలికారు. సమావేశంలో సర్పంచ్లు సాయిల సత్యనారాయణ, కోట వెంకటేశ్వరరావు, ఎమ్పీటీసీలు పొడపాటి నందిని, కుక్కల సత్యనారాయణ, షస్త్రక్ లాల్ అహ్మద్ తదితరులు పలు సమస్యలను ప్రస్తావించారు. సమావేశంలో



మండల వ్యవసాయాధికారి కేవీఎన్. పోశారావు, డాక్టర్ భీమేశ్వరరావు, పీఆర్ ఏఈ శ్రీకాంత్, రాజేష్ తదితరులు ప్రసంగించారు.

# ఈ నెల 30న 'సంక్రాంతికి వస్తున్నాం'

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్ టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. మొదటి రెండు పాటలకు చార్ట్‌బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగల్ గోదారి గట్టు గ్లోబల్ టాప్ 20 వీడియోస్ లిస్టులో ప్రవేశించగా, సెకండ్ సింగిల్ మీను కూడా అన్ని మ్యూజిక్ చార్టులలో అగ్ర స్థానంలో ఉంది. మేకర్స్ థర్డ్ సింగల్ బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 30న పొంగల్ సాంగ్‌ని రిలీజ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ హీరో వెంకటేష్, హీరోయిన్స్ మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ కలర్ ఫుల్, సిగ్నేచర్ డ్యాన్స్ మూమెంట్‌తో కనిపించడం అదిరిపోయింది. ఈ సాంగ్ కోసం భీమ్స్ సిసిరోలియో సంక్రాంతి ఫెస్టివల్ వైబ్‌ని హైలైట్ చేసే మరో అద్భుతమైన నంబర్‌ని కంపోజ్ చేశారు. విక్టరీ వెంకటేష్ స్వయంగా ఈ పాట పాడటం బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. ఈ ఎనర్జిటిక్, కలర్‌ఫుల్ నంబర్‌కు భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సాంగ్ సినిమా మెయిన్ హైలైట్‌లలో ఒకటిగా ఉంటుంది. ఈ చిత్రంలో వెంకటేష్ ఎక్స్ పోలీస్ పాత్రలో, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్‌గా కనిపించనున్నారు. దిల్ రాజు సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమా టోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్రలిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్.



# 'ఓ చెలియా మూవీ ఫస్ట్ లుక్ లాంచ్

ఎస్ ఆర్ ఎస్ క్రియేషన్ పతాకం పై నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య హీరో హీరోయిన్లుగా నాగ రాజశేఖర్ దర్శకత్వంలో రూపా శ్రీ, చంద్రమోళి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఓ చెలియా. ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను జూబ్లీహిల్స్ రోడ్డునెం 5లో ఉన్న హైరిసస్టూడియోలో నటులు కుడితి శ్రీనివాస్, సతీష్ సారిపల్లె చేతులు మీద ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ రూపశ్రీ అండ్ చంద్రమోళిమాట్లాడుతూ, ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పైన ఈ మూవీ నీ నిర్మిస్తా ఉన్నాం. ఈ ఓచెలియా సినిమాకి డైరెక్టర్ నాగ రాజశేఖర్ రెడ్డి చాలా కష్టపడ్డారు. అంతా తానే చూసుకొంటూ ఎక్కడ రాజీపడకుండా టైం వేస్ట్ చేయకుండా మంచి టీం నీ సెలెక్ట్ చేసుకొని అనుకొన్న రీతిలో ఔట్పుట్ తీసు కొచ్చారు అన్నారు.



డైరెక్టర్ నాగ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రొడ్యూసర్ చంద్రమోళి ఓ చెలియా స్టోరీ లైన్ విని చాలా బాగా ఉంది అని తన ఫ్రెండ్ సహకారంతో ఈ సినిమానీ నిర్మించారు. ఎక్కడ రాజీపడకుండా మంచి ఔట్‌పుట్ కోసం బాగా సపోర్ట్ చేశారు. హీరో నాగ ప్రణవ్ తను డాక్టర్‌గా చదువుతూ యాక్టింగ్ అంటే ఎంతో ఫ్యాషన్‌తో తన మొదటి సినిమా అయినా కొత్త యాక్టర్ లా కాకుండా ఒక సీనియర్ యాక్టర్ లా సింగిల్ టేక్‌లో డైలాగ్స్ చెప్పడం గానీ, డ్యాన్స్‌లో స్టెప్స్‌గానీ, ఫైట్స్ గానీ ఈజీగా సింగిల్ టేక్‌లో చేస్తూ ఫుల్ ఎనర్జీతో చాలా బాగా చేశాడు అన్నారు. హీరోయిన్ కావేరి కర్ణిక మాట్లాడుతూ, నాకు హీరోయిన్‌గా ఛాన్స్ ఇచ్చిన డైరెక్టర్ శేఖర్ సార్‌కి నా కృతజ్ఞతలు. ఈ ఓ చెలియా స్టోరీ లైన్ చాలా భాగా ఉంది. నాకు హీరోయిన్‌గా సక్సెస్ ఇస్తాది అని గెట్టి నమ్మకం ఉంది. ఇందులో సాంగ్స్ చాలా చాలా భాగా ఉన్నాయి. ఇందులో నన్ను కెమరామెన్ సార్ చాలా అందంగా చూపించారు. మా హీరో నాగ ప్రణవ్ మొదటి సారి యాక్టింగ్ చేస్తున్నట్టు అనిపించదు. ఎంతో భాగా చేశారు. నాతో పాటు ఆక్ట్ చేసిన ఆర్టిస్టు లందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. హీరో నాగ ప్రణవ్ మాట్లాడుతూ, తెలుగు సినిమాకి నాకి సరైన కథ కోసం ఎదురుచూస్తున్న టైమ్‌లో వచ్చింది ఓ చెలియ చాలా అద్భుతమైన లవ్ స్టోరీనీ డైరెక్టర్ రెడ్డి సార్ చెప్పారు అన్నారు. సీనియర్ యాక్టర్ అజయ్ ఘోష్ ఇందులో ఇండస్ట్రీలో ఇప్పటి వరకు చేయని వెరైటీ స్పెషల్ రోల్ చేస్తున్నారు. చాలా బాగా సపోర్ట్ చేశారు. కుడితి శ్రీనివాస్, సతీష్ చాలాబాగా సపోర్ట్ చేశారు. మా ఇంకో హీరోయిన్ ఆధ్య ఎంతో బాగా ఆక్ట్ చేసింది అన్నారు. కుడితి శ్రీనివాస్ మాట్లాడుతూ, డైరెక్టర్ నాగ రాజశేఖర్ రెడ్డి నాకు మంచి రోల్ ఇచ్చారు. ఓ చెలియా స్టోరీ లైన్ చాలా భాగా ఉంది అని ఎక్కడ సీన్ విష యంలో కాంప్రమైజ్ అవ్వకుండా ఔట్పుట్ వచ్చేంత వరకు నీట్‌గా ఎక్స్‌ప్లయిన్ చేసి ఔట్పుట్ రాబట్టుకొనేవాడు అని డైరక్టర్ గురించి చెప్పారు.

# కన్నడ చిత్రం 'పిఎంఎఫ్49'

శాండల్‌వుడ్ గోల్డెన్ స్టార్ గణేష్, తన మూవీ కృష్ణం ప్రణయ సఖి ఇటీవల 100 రోజులు జరుపుకున్న థియేట్రికల్ బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్నాడు. ఇప్పుడు ఆయన తన అభిమానులకు ఎక్స‌యిటింగ్ వార్తను అందించారు. గణేష్ అప్ కమింగ్ కన్నడ చిత్రం 'పిఎంఎఫ్49' కోసం ప్రతిష్టాత్మకమైన తెలుగు నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కోలాబ్రేట్ అవుతున్నారు. కార్తికేయ 2, వెంకీ మామ, ఓ బేబీ, ధమాకా న్యూసెన్స్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందించిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు చిత్ర పరిశ్రమకు గణనీయమైన సహకారం అందించింది. 'పిఎంఎఫ్49'తో, వారు గణేష్ లీడ్ రోల్‌లో గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించడం ద్వారా కన్నడ సినిమా పట్ల తమ నిబద్ధతను చాటారు. టీజీ విశ్వప్రసాద్ నేతృత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ హై క్యాలిటీ స్టోరీ టెల్లింగ్, అత్యాధునిక నిర్మాణం ద్వారా కన్నడ సినిమాను మరో లెవల్‌కి తీసుకు వెళ్ళడానికి అంకిత భావంతో ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ కన్నడ సినిమా అపారమైన సామర్థ్యాన్ని ఒక బిగ్ స్టేజ్‌పై ప్రెజెంట్ చేయాలనే వారి లక్ష్యాన్ని తెలియజేస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ బి. ధనంజయ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రం యూనిక్ అండ్ లార్జ్ దెన్ లైఫ్ స్టోరీగా వుండబోతోంది. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఈసినిమా టైటిల్, నటీనటులు, ఇతర సాంకేతిక వివరాలు త్వరలో మేకర్స్ తెలియజేస్తారు.



# 'డ్రింకర్ సాయి' సక్సెస్ మీట్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. డ్రింకర్ సాయి సినిమా సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టర్ రాజేశ్ వుల్లి మాట్లాడుతూ, మా డ్రింకర్ సాయి సినిమాను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్. నేను నా ఫ్యామిలీతో కలిసి ఈ మూవీ చూసేందుకు థియేటర్ కు వెళ్లాను. మూవీ క్లైమాక్స్‌లో మా వైఫ్ ఎమోషనల్‌గా ఫీలై ఏడవటం చూశాను. మా మూవీ యూత్‌తో పాటు మహిళలకు బాగా నచ్చుతోంది. మా మూవీని మరింతగా ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాకు వస్తున్న టాక్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. డీవోపీగా నాకు డ్రింకర్ సాయి సినిమా మంచి పేరు తీసుకొచ్చింది. మా నాన్న ఫోన్ చేసి మూవీ చాలా బాగుంది, గర్వంగా ఉంది అని చెప్పారు. మహిళలు మా మూవీకి బాగా కనెక్ట్ అవుతున్నారు. ఇలాంటి మంచి చిత్రాలకు మీరు ఇంకాస్త ఆదరణ ఇస్తే మరిన్ని చిన్న చిత్రాలు రూపొందే అవకాశం ఉంటుంది. మరో 40, 50 మంది కొత్త వాళ్లకు అవకాశాలు వస్తాయి. మూవీ చూడని వారు థియేటర్స్ కు వెళ్లి డ్రింకర్ సాయి సినిమా చూడాలని కోరుతున్నా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీవసంత్ మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాకు మేము ఆశించినట్లే మంచి రెస్పాన్స్ వస్తోంది. నా ఫ్రెండ్, డైరెక్టర్ కిరణ్‌కు కంగ్రాట్స్, అలాగే టీమ్ అందరికీ నా విశెస్ చెబుతున్నా. ఈ సినిమాను ఎంతవరకు ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలో అంత వరకు మా ప్రొడ్యూసర్స్ ప్రయత్నం చేశారు. డే 1 మంచి ఓపెనింగ్స్ వచ్చాయి.



సినిమా చూసిన ఆడియెన్స్ వాళ్లంతట వాళ్లే వచ్చి మేము మా రెస్పాన్స్ చెబుతాం అని ముందుకొస్తున్నారు అన్నారు. ప్రొడ్యూసర్ బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ, నేను ఈ మూవీకి ప్రొడ్యూసర్ అయినా ఫస్ట్ టైమ్ మీడియా ముందుకు వస్తున్నాను. భారత సేవా సహకార ఫోరమ్ అనే సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా. లాక్ డౌన్ లో నేను చేసిన సేవలకు మాస్క్ మ్యాన్ ఆఫ్ ఇండియా అనే అవార్డ్ వచ్చింది. పద్మశ్రీ పురస్కారానికి ఫైనల్ లిస్ట్ దాకా నా పేరు వెళ్లింది. ఇలాంటి నేపథ్యమున్న నేను డ్రింకర్ సాయి టైటిల్ తో సినిమా చేసినప్పుడు కొందరు మిత్రులు సందేహాలు వెలిబుచ్చారు. కానీ ఈ సినిమా ద్వారా ఒక మంచి సందేశాన్ని ఇస్తున్నామని వారికి చెప్పాను అన్నారు.



మృణాల్ ఠాకూర్ నయా లుక్

# 'డ్రీమ్ క్యాచర్' ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్

ప్రశాంత్ కృష్ణ, అనీషా ధామ, శ్రీనివాస్ రామిరెడ్డి, ఐశ్వర్య హోలక్కల్, తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా డ్రీమ్ క్యాచర్. ఈ చిత్రాన్ని సీయెల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శకుడు సందీప్ కాకుల రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'డ్రీమ్ క్యాచర్' సినిమా జనవరి 3న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ ప్రణీత్ గౌతమ్ నందా మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ సినిమాకు వర్క్‌చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సందీప్ కు థ్యాంక్స్. ట్రైలర్ చూశారు కదా మీకు బాగా నచ్చిందని ఆశిస్తున్నాం. జనవరి 3న మామూవీని థియేటర్స్‌లో చూసి ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాఅన్నారు. ట్రైలర్ మ్యూజిక్ చేసిన వెంకటేష్ మాట్లాడుతూ డ్రీమ్ క్యాచర్ సినిమాలో ర్యాప్ సాంగ్ చేయాలన్న ఆలోచన సందీప్ ఇచ్చాడు. ఈ పాటకే కాదు మొత్తం సినిమా అంతా చాలా ఫ్రీడమ్ ఇచ్చి తన టెక్నీషియన్స్‌తో వర్క్ చేయించుకున్నారు. ఎడిటింగ్ టైమ్‌లో ఈ సినిమాను వందసార్లు చూశాను. ప్రతిసారీ కొత్తగా అనిపించింది. ఆర్టిస్టులు ప్రశాంత్, అనీషా, శ్రీనివాస్ బాగా నటించారు. అన్నారు. ట్రైలర్ మ్యూజిక్ చేసిన సిద్ధార్థ్ కాకుల మాట్లాడుతూ ట్రైలర్‌లో ఒక మంచి బీట్ తో లౌడ్ గా మ్యూజిక్ వినిపించే సాంగ్ కావాలని సందీప్ అడిగాడు. అలా ఈ ర్యాప్ సాంగ్ చేశాం. ఈ పాట మీ అందరికీ నచ్చడం హ్యాపీగా ఉంది అన్నారు. యాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ సినిమాలో నిఖిల్ అనే క్యారెక్టర్‌లో నటించాను. ఈపాత్రలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సందీప్‌కు థ్యాంక్స్. జనవరి 3న మీరంతా థియేటర్స్‌కు వచ్చి తప్పకుండా మూవీ చూస్తారని కోరుకుంటున్నా అన్నారు. యాక్టర్ శ్రీనివాస్ రామిరెడ్డి మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ సినిమాలో కార్తీక్ అనే క్యారెక్టర్ చేశాను. మనమంతా జీవితంలో ఏదో ఒక సందర్భంలో జరిగిన ఇన్సిడెంట్‌లో స్టక్ అయి పోయి ఉంటాం. ఆ ఘటన జరిగినప్పుడు మనసులో ఒక సంఘర్షణ మొదలవుతుంది. అలా తన జీవితంలో జరిగిన ఓ ఘటన ప్రభావం నుంచి బయటపడేందుకు హీరో ఎలా ప్రయత్నించాడు అనేది ఈ సినిమాలో ఆసక్తికరంగా మా దర్శకుడు సందీప్ తెరకెక్కించాడు. ఆయన ప్రతి ఫ్రేమ్‌ను డీటెయిల్డ్‌గా తెరకెక్కించారు. ఎడిటింగ్‌లో అనేక వెర్షన్స్ చేశాడు. ఇలాంటి పర్ఫెక్ట్ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీని మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నా. అన్నారు. యాక్ట్రెస్ అచ్యస సిన్హా మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ లాంటి గొప్ప చిత్రంలో భాగమవడం సంతోషంగా ఉంది.



# 'విడాముయర్చి' నుంచి లిరికల్ సాంగ్

అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. ఈ సినిమా వచ్చే 2025 సంక్రాంతికి విడుదలవుతున్న సంగతి తెలిసిందే. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన విడాముయర్చి సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ అంచనాలను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళుతూ మేకర్స్ ఈ మూవీ నుంచి సవదీక అనే ఫాస్ట్ బీట్ ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన తనదైన శైలిలో మరో సూపర్బ్ ట్యూన్‌తో సవదీక సాంగ్‌ను కంపోజ్ చేశారు. ఆంథోని దాసన్ పాడిన ఈ పాటను అరివు రాశారు. స్టార్ హీరోలతో భారీబడ్జెట్ చిత్రాలను, వైవిధ్యమైన చిత్రాలతో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలను నిర్మిస్తోన్న ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జి.కె.ఎం.తమిళ్ కుమరన్ నేతృత్వంలో సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. యాక్షన్ కింగ్అర్జున్, త్రిష ప్రధాన పాత్రల్లో నటించారు. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, రెజీనా కసండ్ర, నిఖిల్ నాయర్ తదితరులు ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు. కోలీవుడ్ రాక్ స్టార్ అనిరుద్ సంగీతాన్ని అందిస్తుండగా ఓం ప్రకాష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా, ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేయగా, అను వర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, జె.గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్ చేశారు. ఇంకా జి.ఆనంద్ కుమార్ (స్టిల్స్), గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్), హరిహరసుతన్ (వి.ఎఫ్.ఎక్స్), సురేష్ చంద్ర (పి.ఆర్.ఒతమిల్), నాయుడు సురేంద్ర కుమార్ ఫణి కందుకూరి (పి.ఆర్.ఒ తెలుగు) సినిమాలో భాగమయ్యారు.




# పింక్ శారీలో శ్రీలీల అల్లరి

ప్రస్తుతం టాలీవుడ్‌లో ఉన్న యంగ్ హీరోయిన్స్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ ఎవరు అంటే చాలామందికి టక్కున గుర్తొచ్చే పేరు శ్రీలీల. క్రిస్మస్ సందర్భంగా ఇతర ముద్దుగుమ్మల లాగానే శ్రీలీల కూడా కొన్ని స్పెషల్ ఫోటోలు షేర్ చేసింది. పింక్ శారీలో ఉన్న ఫోటోలు షేర్ చేస్తూ నేనే మీ గిఫ్ట్‌ను అంటూ ఫ్యాన్స్‌ను ఆటపట్టించింది. ఇక సినిమాల విషయానికొస్తే.. 2023 చివరి నుండి 2024 మొదటి వారం ప్రతీ నెలా శ్రీలీల నటించిన ఒక సినిమా విడుదల అవుతూ వచ్చింది. తాజాగా పుష్ప 2లో కిస్సిక్ అనే ఐటెమ్ సాంగ్ చేసి మళ్లీ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిపోయింది శ్రీలీల. ప్రస్తుతం శ్రీలీల నటించిన దాదాపు మూడు సినిమాలు ఒకే సారి విడుదలకు సిద్ధమవుతున్నాయి.



# 'మార్కో' ట్రైలర్ విడుదల

తెలుగులో పలు సూపర్ హిట్ చిత్రాలలో నటించిన ట్యాలెంటెడ్ మలయాళ యాక్టర్ ఉన్ని ముకుందన్ తన లేటెస్ట్ చిత్రం మార్కోతో బ్లాక్ బస్టర్ సాధించాడు. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు, మార్కో డిసెంబర్ 20న మలయాళ థియేటర్‌లలోకి వచ్చిన భారీ బడ్జెట్ చిత్రం. విడుదలైన తర్వాత ప్రేక్షకులు విమర్శకుల ప్రశంసలను అందుకుని ఘన విజయం సాధించింది. ముఖ్యంగా ఉన్ని ముకుందన్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ప్రత్యేక ప్రశంసలు వచ్చాయి. చిత్రం గ్రిప్పింగ్ యాక్షన్ సన్నివేశాలు, అద్భుతమైన సినిమాటోగ్రఫీ, పవర్ ఫుల్ మ్యూజిక్, మొత్తం టెక్నికల్ కు ప్రశంసలు వచ్చాయి. ఇప్పుడు ఈ బ్లాక్ బస్టర్‌ను జనవరి 1న తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంది ఎన్వీఆర్ సినిమా. తాజాగా విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ మార్కో ఇంటెన్స్ బ్లడ్ షెడ్ వరల్డ్‌లోకి ఒక గ్లింప్స్‌గా హీరో యాక్షన్‌ప్యాక్డ్ జర్నీని హైలైట్ చేస్తుంది. అది అతని గతాన్ని మనుగడ కోసం హై స్టేక్ బాటిల్‌లో అతను ఎదుర్కోవాల్సిన అనేక మంది శత్రువులను కూడా ప్రజెంట్ చేస్తోంది. ఉన్ని ముకుందన్ టైటిల్ రోల్‌లో అదరగొట్టారు, ముఖ్యంగా సినిమా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలలో ఆకట్టుకున్నాడు. అతని పాత్ర సినిమాకు మెయిన్ స్ట్రెంత్‌లో ఒకటి. ఈ చిత్రంలో సిద్దిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కీలక పాత్రలు పోషిస్తున్నారు. చంద్రు సెల్వరాజ్ స్టైలిష్ సినిమాటోగ్రఫీ చిత్రాన్ని విజువల్ ఫీస్ట్‌గా మార్చింది. కెజిఎఫ్, సలార్ ఫేం రవి బస్రూర్ ఇంటెన్స్ స్కోర్‌తో యాక్షన్‌ని ఎలివేట్ చేశాడు. షమీర్ మహమ్మద్ ఎడిటింగ్ నెరేటివ్ వేగంగా సాగేలా చేసింది. ట్రైలర్ తెలుగు ప్రేక్షకులలో సంచలనాన్ని సృష్టించింది, సినిమా గ్రిప్పింగ్ కంటెంట్ విశేషంగా ఆకట్టుకుని హైలీ యాంటిసిపేటెడ్ రిలీజ్‌గా ఆడియన్స్ ముందుకు వస్తోంది. నటీనటులు: ఉన్ని ముకుందన్, సిద్దిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కథ, దర్శకత్వం: హనీఫ్ అదేని, నిర్మాత: షరీఫ్ మహమ్మద్, బ్యానర్: క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: జుమానా షరీఫ్.



# 2024 మేటి మహిళలు



# స్ఫూర్తిని నింపిన మహిళామణులు..

కాలం.. మరో నూతన అధ్యాయాన్ని ఆవిష్కరించడానికి సిద్ధమవుతోంది. జారిపోతున్న కాలపు క్షణాలను అపురూపంగా ఒడిసిపట్టుకొని ఉన్నతంగా ఎదిగినవారు మరికొందరు... ఉదాత్తంగా జీవనాన్ని మలుచుకున్న వారు ఇంకొందరు ఆర్థిక స్థితి గతులు ఎలా ఉన్నా వెనక్కి తగ్గే పరిస్థితులు కూడా కాలానికి ఎదురు అవకాశాలు నిలిచిపోయాయి. గుర్తుచేసుకుందాం. ఎదనిండా స్ఫూర్తిని నింపుకుందాం. ఆ గాథలను మరోమారు గుర్తుచేసుకుందాం. ఎదనిండా స్ఫూర్తిని నింపుకుందాం.

**డాక్టరమ్మ క్రీడా శిక్షణ ..** నిజామాబాద్ పట్టణంలోని బాలికల క్రీడానైపుణ్యాలను చూసి, వారి కోసం తన పేరుతోనే 2019లో ఫుట్‌బాల్ అకాడమినీ ఏర్పాటు చేశారు డాక్టర్ శీలం కవితారెడ్డి. ఈ అకాడమీలో 41 మంది బాలికలకు కోచ్ పర్యవేక్షణలో శిక్షణ ఇస్తున్నారు. ఇంటర్, డిగ్రీ చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు ఈ అకాడమీలో ఉచిత వసతి, ఆహారం, దుస్తులు, వైద్యసేవలను అందిస్తారు. ఇతర ప్రాంతాలలో జరిగే టోర్నమెంట్లలో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన ఖర్చులన్నీ చరిస్తున్నారు. ఈ అకాడమీ నుంచి జాతీయఅంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఉన్నారు.

**అమ్మాణులను కాపాడుకుంటారు..** గ్రామీణులను నిత్యం కలుపుతూ వారి సంక్షేమానికి కృషి చేస్తూ పరిష్కారాలను సూచిస్తూ మహిళా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు డాక్టర్ రుక్మిణరావు, హైదరాబాద్ వాసి అయిన ఈ సామాజిక కార్యకర్త డెక్కన్ డెవలపమెంట్ సొసైటీ ఆడైరక్టరుగానూ, వందకు పైగా మహిళా రైతు సంఘాలతో జాతీయ వేదిక 'మకం' సహ వ్యవస్థాపకురాలిగానూ ఉన్నారు. రీశక్తి పురస్కార గ్రహీత అయిన రుక్మిణీరావు ముప్పై ఏళ్లుగా గ్రామ్య రిపోర్స్ సెంటర్ ఉమెన్ తెలంగాణలోని మండలాల్లో 800 మంది మహిళలు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి, అలాగే ఆడపిల్లల పెంపకం పట్ల వారి వైజరిని పునరాలోచించటానికి కృషి చేస్తున్నారు.

**అమ్మలాంటి అన్నదాత కోసం..** సాయి ప్రియా చదువుకున్నది హైదరాబాద్‌లో, పోషకాహారం దాని ప్రభావవంతమైన అంశాల గురించి చర్చించడానికి 600 మంది ప్రతినిధులతో కొలంబోలో జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశాన్ని పొందింది. ఖమ్మంవాసి అయిన పగడాల సాయి ప్రియాంక తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు, కూతురికి వ్యవసాయ రంగంపై ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహించారు. పొంగలలోని రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న గ్రామాలలో రైతులను కలిసి సింద్రీయ వ్యవసాయ విద్యను పరిరక్షి ంచింది. ఢిల్లీలోని ఐవిలారణ (ఇండియన్ అగ్రికల్చర్ రీసర్ ఇన్ డిగ్రీ)లో పీహెచ్‌డి ఏర్పాటు. ప్రస్తుతం జహీరాబాద్ "కృషి జ్ఞాన వ్యవసాయ అగ్రికల్చర్ ఎక్సిటిన్షన్ సైంటిస్ట్‌గా పనిచేస్తోంది. విభిన్న ఆలోచనలు గల సాయి ప్రియాంక కొత్త దారిలో ప్రయాణించడమే కాదు తన తోటివారి స్ఫూర్తిగా నిలుస్తోంది.

**సవాళ్లే పట్టాలెక్కించేది...** దక్షి ణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పిసిసిఎమ్)గా భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ సీనియర్ అధికారిగా కె.పద్మజ ఈ ఏడాది ఆగస్టులో నియమితులయ్యారు. 1991 ఐఆర్ సీఆర్‌లో మొట్టమొదటి మహిళా పిసిసిఎం, ఉద్యోగంలో మహిళగా ఎదుర్కొన్న వివక్షను వివరించారు. సమస్యలు వచ్చేదే మనల్ని ధైర్యంగా ఉంచడానికి, మనకు ఏం కావాలో స్పష్టత ఉంటే ఆ పని కూడా సులువు అవుతుంది అని అన్నారు.

**'మారతాను' అనుకుంటే మారథాన్ గెలిచినట్టే!.......** జీవనశైలిని మార్చుకోవాలన్న ఒకే ఒక ఆలోచనతో ఇండియా ఫాసిస్ట్ మారథాన్ రన్నర్గా తినకై తాను ఓ గుర్తింపును సాధించారు కవితారెడ్డి. 50 ఏళ్ల వయసులో ఆరు ప్రపంచ మారథాన్లను పూర్తి చేసి, స్టార్ మెడల్స్‌ను సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌తో పాటు దేశంలోని అన్ని ప్రధానాలలో మాందాస్ రెన్స్‌లో పాల్గొంటున్న కవితారెడ్డి పదేళ్ల క్రితం వరకు గృహిణిగా బాధ్యతల నిర్వహణలో ఉన్నారు. ఆరోగ్యకరమైన జీవనం కోసం జిమ్‌లో చేరి, అటు నుంచి మారదాన్ రన్నర్ దేశ విదేశాల్లో మహిళల్లో క్రీడాస్ఫూర్తిని నింపుతున్నారు.

**అన్నీ తానై.. తానే నాన్నయి........** వ్యవసాయం చేసే తండ్రి అనారోగ్యంతో చనిపోత డిగ్రీ చదువుతున్న అతని చిన్న కూరులు ల రైతు భువనగిరి జిల్లా రాజాపేట మండలం నర్సాపురం గ్రామ వాసి అఖిల ఉన్న రెండెకరాల భూమిని సాగుతో బాధపడుతున్న తల్లినీ, నాయినమ్మనూ సంరక్షి స్తోంది. పనులకు ట్రాక్టర్ నడుపుతూ, వ్యవసాయం పరీక్షలకు సిద్ధపడుతోంది. తండ్రిలేని లోటును తీర్చుతూ కుటుంబానికి అండగా నిలబడింది.

**నానమ్మ గురించి రాస్తా!** పన్నెంళ్ళు అమ్మాయి పదహారేళ్ల అమ్మాయి గురించి కథలుగా రాసి, దానిని బురీగాఅందరికి ముందుకు ఏడవ తరగతి చదువుతున్న అక్షయిన్‌రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మనవరాలైన అక్షయి తాను సమాజంలో ఉన్న గాథలను కదలుగా పరిచయం చేస్తాను, నానమ్మ గురించి రాస్తాను.. అంటూ తన భవిష్కర ఆ ముందుంచింది. ఆటపాటలతో రోజులు గడిపి ఎంతో మంది పిల్లల మధ్య ఉంటూనే ప్రపంచంలో పేర్లు పుస్తకాలు చదువుతూ, క్రీడల్లో రాణిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్గాన్ని రూపొందించు కుంటూ. నోవాలు నిలుస్తోంది. చిన్నపిల్లలైన పెద్ద కలలు కనవచ్చు అంటూ తన పుస్తకాన్ని చూపుతూ బావితరానికి చెబుతాం.

**చైతన్య లహరి..** బాసర ట్రిపుల్ ఐట్ ఆర్జీయూకిట్లో ఫైనలియర్ చదువుతోంది లహరి, కూటిలో బ్లాక్ బెల్ట్ కిక్ బాక్సింగ్ ప్రావీణ్యం సాదించింది. వేలో ఇండియాలో ఉషూ ప్లేయర్‌గా సత్తా చాటింది. అత్యవసరంగా రక్తం అవసరం ఉన్నవారికి సిద్ధిపేటలో 'టహరి బ్లడ్ ఫౌండేషన్' ఏర్పాటు చేసింది. నేర్చుకున్న ఆత్మరక్షణ విద్యలను విద్యార్థులకు నేర్పిస్తోంది. తేటి విద్యార్థులకు అండగా నిలిచేందుకు 'హోప హౌజ్ ఫౌండేషన్' కార్యక్రమం జరుగుతోంది.□



# తిరుప్పావై

## 14వ పాశురము



ఉజ్జళ్ కపుళైక్కడై
తోట్టత్తువావియుళ్
శెజ్గకునీర్ వాయ్నెకిళున్దు అమ్బుల్
వాయ్ కూమినకాణ్,
శెంగల్ పొడిక్కూఱై వెణ్బల్
తవత్తవర్
తంగళ్ తిరుక్కోయిల్ శింగిడువాన్
పోకిన్ఱార్,
ఎంగళై మున్నమ్ ఎళుప్పువాన్
వాయ్ పేశుమ్,
నంగాయ్ ! ఎళున్దిరాయ్ !
నాణాదాయ్ !
నావుడైయాయ్! శంగొడు శక్కర
మేన్దుమ్ తడక్కైయన్,
పంగయక్కణ్ణానై ప్పాడేలో
రెమ్బావాయ్.

ఎర్రతామరలు వికసించినవి. నల్లకలువలు ముడుచుకొన్నవి. జేగురురాళ్ళ పొడితో రంగు అద్దిన వస్త్రము లతో తెల్లని పలువరుస కలిగిన సన్యాసులు తమ దేవాల యమునకు ఆరాధన చేయుటకు పోవుచున్నారు. ఓ పరిపూర్ణురాలా, ఓ సిగ్గులేనిదానా, ఓ మాట నేర్పు గలదానా మధురముగా మాటలాడుదానా శంఖ చక్రముల ధరించిన పొడవైన బాహువులగల పుండరీకాక్షుని భజించుటకు రావమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను మేల్కొ లుపుతున్నారు.

ఫలం: "జ్ఞానము కలుగుతుంది"

# రంగ వల్లి





- సిందూష
కె.ఆర్.ఆర్ హిల్స్

**20 చుక్కలు**
**4 వరసలు**
**ఇటు అటు వదిలి 4 వరకు**





వకుళాభరణం స్నేహలత,
మల్కాజిగిరి,
హైదరాబాద్

**15 చుక్కలు 6 వరుసలు**
**పైన సూటిచుక్కలు 5 వచ్చే వరకు**
**కింద 5 చుక్కలు 2 వరుసలు**

## మా చిరునామా

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్,
డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్- 80.
Gmail: cheli@vaartha. com

## చెలి చిట్కా

★ ఉలిపిరి వున్నవారు వులపిర్లు వున్నచోట ఉత్తరేణి ఆకు రుద్దాలి. ఇలా ప్రతిరోజూ కొంతకాలం చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

★ బార్లీగింజలను బాగా ఉడకబెట్టి ఆ నీళ్లలో పాలు పంచదార వేసుకొని రోజూ రెండుపూటలా త్రాగితే వేడి ఎక్కువగా ఉన్నవారికి మంచి ఫలితం ఉంటుంది.

★ వేడిచేసినవారు బొడ్డునకు నీరుసున్నం వేసుకుంటే (రాయుట) వేడి 10 నిముషాలలో తగ్గిపోతుంది. □

# రుచికరమైన కేకులు!

కొత్త సంవత్సరం అనగానే ఇళ్ల మీద స్టార్ల మెరుపులు. శాంటాక్లాజ్ ఇచ్చే కానుకలను తలచుకుని పిల్లల ముఖాల్లో మైమరపులు. ఇక వంటల సందడి గురించి ఎంత చెప్పినా తక్కువే ఎప్పుడు చేసే డోనట్స్, డైమండ్ బిస్కెట్స్ తో పాటు ఈ స్పెషల్ కేక్స్ లో కొన్ని చేసి చూడండి...

## బ్లాక్ ఫారెస్ట్ కేక్ ..

కావలసినవి: మైదా కప్పున్నర, కోకోవా పావు కప్పు, బేకింగ్ పౌడర్ చెంచా, బేకింగ్ సోడా అర చెంచా, ఉప్పు చిటికెడు, పంచదార పొడి కప్పు + పావు కప్పు + 3 టేబుల్‌స్పూన్లు, పాలు కప్పు బటర్ ముప్పావు కప్పు, వెనీలా ఎసెన్స్ అర కప్పు, క్రీం 2 కప్పులు, చాక్లెట్ బార్ 1 కొద్దిగా, చెర్రీపండ్లు9, చెర్రీపండ్ల ముక్కలు

తయారీ: చెర్రీపండ్ల ముక్కల్లో 3 టేబుల్స్పూన్ల పంచదార, కొన్ని నీళ్లతో చెర్రీ సిరప్ చేయాలి. చాక్లెట్బార్ను తరగాలి. కప్పు పంచదారపొడిలో బటర్ వేసి బీట్ చేయాలి. అందులో మైదా, కోకోవా, పాలు, ఉప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, సగం వెనీలాఎసెన్స్ వేసి కలపాలి. దీన్ని కేక్ ప్యాన్‌లో 180 డిగ్రీల వద్ద 30 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. చెర్రీ సిరప్ను లేయర్లా వేయాలి. క్రీంలో పావుకప్పు పంచదార, మిగిలిన వెనీలా కలపాలి. ఇందులో కొంత భాగాన్ని పైపింగ్ బ్యాగ్లో వేయాలి. మిగిలిన క్రీంను కేక్ మీద లేయర్ల అదొకటి, ఇదొకటి చొప్పున ఇంకో రెండు పొరలు వచ్చాక.. పైన వేసి, దాని మీద చెర్రీసిరప్ ఇలా.. చెర్రీపండ్లు, మధ్యలో కొన్ని చాక్లెట్ కర్ల్స్ వేసి మిగిలినవి కేక్ చుట్టూ అద్దాలి. పైపింగ్ బ్యాగ్లో ఉన్న క్రీంతో అందంగా బోర్డర్లు, పూలు, డిజైన్లు వేసి.. కొంతసేపు ఫ్రిజ్‌లో ఉంచితే నోరూరించే ఖ్బ్లాక్ ఫారెస్ట్ కేక్ రెడీ.



## కుక్కర్ కేక్ ..

కావలసినవి: మైదాపిండి కప్పున్నర, పాలు కప్పు, పంచదార ముప్పావు కప్పు, వెన్న అర కప్పు, వెనిగర్, బేకింగ్ పౌడర్ చెంచా చొప్పున, బేకింగ్ సోడా అర చెంచా, ఉప్పు చిటికెడు, వెనీలా ఎసెన్స్ కొద్దిగా, చాక్లెట్ చిప్స్ 100 గ్రాములు

తయారీ: ఏడంగుళాల కేక్ ట్రెను వెన్నతో గ్రీజ్ చేసి.. కాస్త పిండి జల్లి అంతటా పరచుకునేలా అటూ ఇటూ కదిలించాలి. ప్రెషర్ కుక్కర్లో ఉప్పు వేసి.. దాని మీద చిన్న స్టాండ్ ఉంచి మూత పెట్టి వేడిచేయాలి. మిక్సింగ్ బౌల్లో మైదాపిండి, పంచదార, పాలు, వెన్న, వెనిగర్, ఉప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడాలను కలపాలి. ఈ మిశ్రమాన్ని కేక్ ట్రేలో వేసి రెండుసార్లు. కుదించి నట్లు చేసి.. పటకారుతో కుక్కర్లో ఉంచాలి. గ్యాస్‌కట్, వెయిట్ లేకుండా మూతపెట్టి సన్న సెగ మీద సుమారు గంట సేపు ఉడికించాలి. చల్లారాక స్లైసులుగా కట్ చేసుకోవాలి.





## కాఫీ కేక్ ..

కావలసినవి. కేక్ పిండి కోసం మైదాపిండి 3 కప్పులు, పంచదార రెండుంబావు కప్పులు, అన్సాల్టెడ్ బటర్, క్రీం కప్పు చొప్పున, చిక్కటి పాలు పావు కప్పు, బేకింగ్ పౌడర్ ముప్పావు చెంచా, బేకింగ్ సోడా, ఉప్పు అర చెంచా చొప్పున, గుడ్లు 4, వెనీలా ఎక్స్‌ట్రా ట్రాక్ట్ సరిపోతుంది.టాపింగ్ కోసం: మైదాపిండి, బ్రౌన్ షుగర్ కప్పు చొప్పున, అన్సాల్టెడ్ బటర్ అర కప్పు, దాల్చిన చెక్క పొడి చెంచా, ఉప్పు చిటికెడు

**లేయర్ కోసం:** పంచదార పావు కప్పు, మైదాపిండి టేబుల్ స్పూన్, దాల్చిన చెక్క అర

**తయారీ:** చిన్న పాత్రలో మైదా, దాల్చినచెక్క పొడి, బటర్, ఉప్పు, బ్రౌన్ షుగర్లను కలిపి పక్కనుంచాలి. మరో పాత్రలో పంచదార, దాల్చినచెక్క పొడి, మైదాలను కలపాలి. మిక్సీ జార్‌లో మైదాపిండి, పంచదార, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, ఉప్పు, బటర్ వేసి రెండుసార్లు తిప్పాలి. మరో జార్లో క్రీం, పాలు, గుడ్లు, వెనీలాలను గ్రైండ్ చేయాలి. ఈ పిండిలో సగభాగాన్ని వెన్న రాసిన కేక్ ప్యాన్‌లో సమంగా సర్ది.. దాల్చినచెక్క పొడి కొంత చల్లాలి. దాని మీద మిగిలిన పిండి వేసి.. పైన తక్కిన దాల్చినచెక్క పొడి చల్లాలి. ఈ పొర మీద మైదా, బ్రౌన్ షుగర్ మిశ్రమం పరిచినట్లు చేసి.. అవెన్‌లో 350 డిగ్రీల ఫారెన్‌హీట్ వద్ద 55 నిమిషాలు బేక్ చేయాలి. ఆవెన్ లోంచి తీసి.. గది ఇంటికి వచ్చాక పాలిథిన్ కవర్ కప్పి రెండు గంటలు ఫ్రిజ్‌లో ఉంచితే ఖకాఫీ కేక్ తిని ఆనందించవచ్చు.



## కోకోనట్ కేక్ ..

**కావలసినవి:** కొబ్బరి తురుము, ఉప్మారవ్వ, మైదాపిండి, ఆరెంజ్ జ్యూస్ కప్పు చొప్పున, పంచదార కప్పున్నర, వెజిటబుల్ ఆయిల్ పావు కప్పు, ఉప్పు చిటికెడు, కోడిగుడ్లు 4, బేకింగ్ పౌడర్ చెంచా, వెన్న, నిమ్మరసం టేబుల్ స్పూన్ చొప్పున

**తయారీ:** మిక్సింగ్ బౌల్లో కొబ్బరి తురుము, మైదా, ఉప్మారవ్వ, ఉప్పు, బేకింగ్ పౌడర్లను బాగా కలిపి పక్కనుంచాలి. ఆరెంజ్ జ్యూస్లో పచ్చ సొన, వెజిటబుల్ ఆయిల్ వేసి బీట్ చేసి.. కొబ్బరి మిశ్రమంలో కలపాలి. మరో పాత్రలో తెల్లసొన, పంచదారలను ఎలక్ట్రిక్ మిక్సర్తో కలపాలి. మెత్తటి పేస్టులా అయ్యాక.. దీన్ని కూడా కొబ్బరి మిశ్రమానికి జతచేసి కలియబెట్టాలి. అందులో నిమ్మరసం జోడించి ఇంకోసారి కలిపి.. వెన్న రాసిన ప్యాన్‌లో సమంగా సర్దాలి. అవెన్లో 180 డిగ్రీ సెల్సియస్ వద్ద 30 నిమిషాలు బేక్ చేయాలి. బయటకు తీసి.. కాస్త కొబ్బరి తురుము చల్లాలి. అంతే.. ఖకోనట్ కేక్ తిని ఆనందించడమే తరువాయి.



## లెమన్ కేక్ ....

**కావలసినవి.** మైదాపిండి కప్పున్నర, పంచదార కప్పు, పాలు ముప్పావు కప్పు, వెన్న ఆర కప్పు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ తగినంత, గుడ్లు 2, బేకింగ్ పౌడర్ చెంచా, నిమ్మరసం, లెమన్ జెస్ట్ టేబుల్ స్పూన్ చొప్పున రువా.

**తయారీ,** పంచదార, వెన్నలను ఎలక్ట్రిక్ మిక్సర్ కలపాలి. అందులో కోడిగుడ్లు, వెనీలా ఎక్స్ ట్రాక్ట్ జతచేసి మళ్లీ కలపాలి. మరో పాత్రలో మైదా, బేకింగ్ పౌడర్లను కలపాలి. దానికి పాలు, నిమ్మరసం, లెమన్ జెస్ట్ జతచేసి మెత్తటి పేస్టులా చేయాలి. ప్యాన్‌లో వెన్న రాసి.. మిశ్రమాన్ని సమంగా సర్దాలి. అవెన్ను హీట్ చేసి.. 175 డిగ్రీల సెల్సియస్ వద్ద 35 నిమిషాలు బేక్ చేస్తే... 'లెమన్ కేక్' తయారైనట్లే. □

# ఇన్సులిన్ సూది గుండెకు చేటు

డయాబెటిస్ రోగులు లేని వీధి లేదు. దేశంలో రోజు రోజుకూ చక్కెర వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. దీని నివారణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ఇన్సులిన్‌తో జీవితకాలం నెట్టుకురావాల్సిన దుస్థితే. ఇప్పటికి ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయం లేదు. డయాబెటిస్‌తోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి మరో చేదువార్త చెప్పారు ఫిన్లాండ్‌లోని కువోపి యూనివర్సిటీ హాస్పిటల్ వైద్యులు. ఇన్సులిన్ ప్రభావం వల్ల గుండె కవాటాల పనితీరు తగ్గుతుందని వాళ్లు నిర్వహించిన ఓ అధ్యయనంలో గుర్తించారు.

**ఇన్సులిన్ సూది..**
గుండెకు చేటుడయాబెటిస్ రోగులు లేని వీధి లేదు. దేశంలో రోజు రోజుకూ చక్కెర వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. దీని నివారణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ఇన్సులిన్‌తో జీవితకాలం నెట్టుకురావాల్సిన దుస్థితే. ఇప్పటికి ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయం లేదు. డయాబెటిస్‌తోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి మరో చేదువార్త చెప్పారు ఫిన్లాండ్‌లోని కువోపి యూనివర్సిటీ హాస్పిటల్ వైద్యులు. ఇన్సులిన్ ప్రభావం వల్ల గుండె కవాటాల పనితీరు తగ్గుతుందని వాళ్లు నిర్వహించిన ఓ అధ్యయనంలో గుర్తించారు.
ఇన్సులిన్ ఉపయోగిస్తున్న 45 ఏళ్లు పైబడిన రోగుల గుండె పనితీరుపై వాళ్లు అధ్యయనం చేశారు. ఇన్సులిన్ ప్రభావం వల్ల ధమని కుంచించుకుపోతున్నట్లుగా గమనించారు. ఇలా జరగడం వల్ల ధమని పూర్తిగా తెరుచుకోదు.అప్పుడు గుండె నుంచి శరీరానికి జరిగే రక్త సరఫరాకు ఆటకం కలుగుతుంది. దీంతో గుండె విఫలమవడం (హార్ట్ ఫెయిల్యూర్) జరగుతుందని, చివరికి ప్రాణహానీ ఉంటుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య మొదలైనప్పుడు గుండె కొట్టుకోవడం (పంపింగ్) కొంచెం కష్టంగా ఉంటుంది. (అధిక) రక్తపోటు, వికలం చెందిన ధమనులు ఉన్నవాళ్లు డయాబెటిస్ వల్ల ఇన్సులిన్ తీసుకుంటూ ఉంటే ధమని మూసుకుపోయే ప్రమాదం మరింత తీవ్రంగా ఉంటుందని కూడా ఈ పరిశోధకులు చెబుతున్నారు.



# పెదిమలు పలిగితే ఏం చేయాలి

★ పెదిమలు పగిలితే వెన్నపూసగాని, నెయినయగాని రాసేనత మపెదిమలు పగలడం తదగ్గుతుంది.

★పినట్ బట్టర్, కోకో బట్టర్‌గాని అప్లై చేస్తే పెదిమలు పగుళ్లపోతాయి.

★ గులాబి రేకులు నూరకి పాలమీగడ కలిపి పెదవులకు రాస్తే పగుళ్ళుపోతాయి.

★ పాలమీగడలో గ్లిజరన్ రెండుచుక్కలు కలిపి పెదవులకు రాస్తే పగళ్ళుపోతాయి. 5. గ్లిజరిన్ రెండు చుక్కలు, నిమ్మరసం అరస్పూన్ ఈ రెంటి మిశ్రమాల్ని పెదవులకు రాసి పావు గంట తర్వాత కడుగుకోవాలి. పగుళల్ళు తగుతాయి

★ జాజికాయ, పొడిపసుపు, నెయ్యి సమభాగాలుగాచేసి కలిపి పెదవులకు రాస్తే పగుళ్ళుపోతాయి. □

## వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. టాప్-5లో హారిక, రౌనక్



**ఢిల్లీ:** ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఓపెన్‌విభాగంలో భారత్ నుండి 9 మంది గ్రాండ్ మాస్టర్లు, మహిళల విభాగంలో 8 మంది క్రీడాకారిణులు ఈ మెగా ఈవెంట్‌లో పోటీపడుతున్నారు. న్యూయార్క్‌లో తొలి రోజు ఓపెన్ విభాగంలో 5 రౌండ్ గేమ్‌లు, మహిళల విభాగంలో 4 రౌండ్ గేమ్‌లు జరిగాయి. ఐదు రౌండ్లు ముగిశాక ఓపెన్ విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ రౌనక్ సాధ్వాని 4 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. భారత్‌కే చెందిన ఇరిగేశి అర్జున్ 4 పాయింట్లతో 12వ ర్యాంక్‌లోను, ప్రణవ్ 3.5 పాయింట్లతో 32వ ర్యాంక్‌లోను ప్రజ్ఞా ప్రజ్ఞానంద 3 పాయింట్లతో 56వ ర్యాంక్‌లోను, దీప్తాయన్ ఘోష్ 3 పాయింట్లతో 69వ ర్యాంక్‌లోను, హర్ష భరతకోటి 2 పాయింట్లతో 108వ ర్యాంక్‌లో, అరవింద్ చిదంబరం 2 పాయింట్లతో 120వ ర్యాంక్ కార్తీక్ వెంకటరామన్ 1.5 పాయింట్లతో 144వ ర్యాంక్‌లో, 1.5 పాయింట్లతో 156వ ర్యాంక్లో ఉన్నారు. ప్లేయర్ల పాయింట్లు సమంగా ఉంటే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకులను వర్గీకరిస్తున్నారు. హెల్గీ గ్రేటర్సన్ (ఐస్లాండ్), అలీరెజా ఫిరూజా (ఫ్రాన్స్), షాంగ్లీలు (చైనా)లపై గెలిచిన రౌనక్, సామ్యూల్ సెవియన్ (అమెరికా), రేరాబ్సన్ (అమెరికా)లతో గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. డేవిడ్ బ్రాడ్‌స్కయ్ (అమెరికా), విక్టర్ బోలోగన్ (మాల్డోవా), ఫిడేల్ జిమెనెజ్ (అమెరికా), ఎల్తాజ్ సఫార్లీ (అజర్ బైజాన్)లపై గెలిచిన అర్జున్ సామ్యూల్, సెవియన్ (అమెరికా) చేతిలో ఓడిపోయాడు. కాగా మహిళల విభాగంలో నాలుగు రౌండ్ల తర్వాత తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక 3.5 పాయింట్లతో నాలుగో ర్యాంక్‌లో నిలిచింది. ఇనా అగ్‌రెస్ట్ (స్వీడన్), నటాలియా జుకోవా (ఉక్రెయిన్), ఉల్వియా ఫతాలియెవా (అజర్‌బైజాన్)లపై నెగ్గిన హారిక, టియోడోరా ఇన్‌జాక్ (సెర్బియా)తో గేమును డ్రా చేసుకుంది. భారత్‌కే చెందిన వైశాలి 3 పాయింట్లతో 15వ ర్యాంక్‌లో, వంతిక అగర్వాల్ 2.5 పాయింట్లతో 35వ ర్యాంక్‌లో, కోనేరు హంపి 2.5 పాయింట్లతో 38వ ర్యాంక్‌లో, సాహితి వర్షిణి 2 పాయింట్లతో 57వ ర్యాంక్‌లో, నూతక్కి ప్రియాంక 2 పాయింట్లతో 61వ ర్యాంక్‌లో, దివ్య దేశ్‌ముఖ్ 2 పాయింట్లతో 70వ ర్యాంక్‌లో, పద్మిని రౌత్ 1.6 పాయింట్లతో 78 ర్యాంక్‌లో ఉన్నారు.



కీలక బాక్సింగ్ డే టెస్టు..

## తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 358

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ నాలుగో మ్యాచ్‌లో ఎట్టకేలకు టీమిండియా ఫాలో ఆన్ ప్రమాదం నుండి బయటపడింది. మెల్‌బోర్న్‌లో మూడో రోజు శనివారం నితీష్, వాష్టింగ్టన్ సుందర్‌ల వీరోచిత ఇన్నింగ్స్ ఆధారంగా టీమిండియా ఆస్ట్రేలియాపై పునరాగమనం చేసింది. ఓ దశలో ఫాలో ఆన్ ప్రమాదంలో పడిన భారత్ జట్టు అనూహ్యంగా 116 పరుగుల వెనుకంజలో నిలిచేలా చేశారు. దీంతో శనివారం నాడు ఆట ముగిసే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 358 పరుగులు చేసింది. క్రీజులో నితీష్‌రెడ్డి 105 పరుగులతో, మహ్మద్ సిరాజ్ 2 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉంది. ఇక ఓవర్‌నైట్ స్కోరు 5 వికెట్లు నష్టానికి 164 పరుగులతో భారత్ మూడో రోజు ఆట ప్రారంభించింది. రిషబ్ పంత్ 6 పరుగులు, రవీంద్ర జడేజా 4 పరుగులు చేసి తమ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. తొలి సెషన్‌లో 28 పరుగుల వద్ద రిషబ్ ఔట్ కాగా, 17 పరుగుల వద్ద రవీంద్ర జడేజా ఔటయ్యారు. ఆ సమయంలో ఇండియా స్కోరు 7 వికెట్లు నష్టానికి 221 పరుగులుగా ఉంది. ఇక్కడ నుండి నితీష్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్ 8వ వికెట్‌కు 285 బంతుల్లో 127 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ద్వారా ఫాలో ఆన్‌ను తప్పించారు. 162 బంతుల్లో 50 పరుగులు చేసి సుందర్ ఔటయ్యాడు. ఆస్ట్రేలియా తరపున పాట్ కమిన్స్ 3 వికెట్లు, స్కాట్ బోలాండ్ 3 వికెట్లు తీశారు. నాథన్ లియాన్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. కాగా ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగులు చేసింది. ఫలితంగా ఆస్ట్రేలియా 116 పరుగుల స్కోరుతో ఆధిక్యంలో కొనసాగుతోంది.

## క్రికెట్‌లో కాంట్రవర్సీ

ఆట

### విమర్శల నిర్ణయాలు

### వివాదాల్లో ప్లేయర్లు



**ఢిల్లీ:** క్రికెట్ వందల కొద్దీ వికెట్లు, అంటే టన్నుల కొద్దీ పరుగులు, కళ్లు చెదిరే ఫీల్డింగ్ విన్యాసాలు, అరుదైన రికార్డులు. ఇవి మాత్రమే కాదు, క్రికెట్‌లో అనేక రకాల వివాదాలు కూడా ఉంటాయి. ఈ ఏడాదిలో క్రికెట్‌లో ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లతో పాటు కొన్ని కాంట్రవర్సీలను కూడా అందించింది. అటు అభిమానులు, ఇటు ఎక్స్‌పర్టులు తెగ చర్చించేసుకున్న టాప్ 5 వివాదాల గూర్చి తెలుసుకుంటే బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టుల జాబితా నుంచి శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌ను తప్పించి సంచలన నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో రంజీ ట్రోఫీకి వారు గైర్హాజరవడం వల్ల బీసీసీఐ ఆగ్రహించింది. అయితే నేషనల్ క్రికెట్ అకాడమీ రాబోయే దేశీయ సీజన్ కోసం తమ హై పెర్ఫార్మెన్స్ మానిటరింగ్ ప్రోగ్రామ్‌లో ఇద్దరు ఆటగాళ్లను చేర్చింది. విమర్శకులు ఈ చర్యను తప్పుబట్టారు. మినహాయించిన ఆటగాళ్లకు అకస్మాత్తుగా ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రశ్నించారు. అలాగే 2024 టీ20 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికాపై భారత్ విజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ బౌండరీ లైన్ అందుకున్న సూపర్ క్యాచ్‌తో మ్యాచ్ మలుపు తిరిగింది. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో సూర్యకుమార్ రోప్‌ని టచ్ చేశాడా? లేదా? అని థర్డ్ అంపైర్ చాలా యాంగిల్స్‌లో టెస్ట్ చేశాడు. చివరికి అవుట్ అని ప్రకటించాడు. అయితే సూర్యకుమార్ యాదవ్ రోప్‌కి తగిలాడని, భారత్‌కు ప్రయోజనం చేకూర్చేలా నిర్ణయం ఉందనే ఆరోపణలు వినిపించాయి. ఇక కీలక మ్యాచ్‌లో డెసిషన్ రివ్యూ సిస్టమ్ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఆస్ట్రేలియన్ ఉమెన్స్ ప్లేయర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ ఎల్‌బీడబ్ల్యూగా అవుట్ అయింది. అంపైర్ అవుట్ ఇచ్చాక, ఆమె రివ్యూ కోరింది. లెగ్ స్టంప్ వెలుపల బంతి పిచ్ అయిందని థర్డ్ అంపైర్ అవుట్ కాదని ప్రకటించాడు. అయితే లిచ్‌ఫీల్డ్ బాల్ ఆడేముందు స్టాన్స్ మార్చిందని, ఆమె రైట్ హ్యాండ్ బ్యాటింగ్ ఆడినట్లు పరిగణించాలని భారత ప్లేయర్లు వాదించారు. అంపైర్ వ్యవహరించిన తీరుపై పెద్ద ఎత్తున చర్చలు నడిచాయి. కాగా ఐపీఎల్ మాజీ కమీషనర్ లలిత్ మోదీ షాకింగ్ పాడ్‌కాస్ట్‌తో క్రికెట్ ప్రపంచాన్ని షేక్ చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ యజమానులు అంపైర్ నిర్ణయాలను తారుమారు చేయడం, బంతులను మార్చడం, వేలంలో రిగ్గింగ్ చేయడం వంటి అనైతిక పద్ధతులను అనుసరించినట్లు ఆరోపించారు. ఈ ఆరోపణలు తీవ్ర చర్చలకు దారితీశాయి. కొందరు లలిత్ వ్యాఖ్యలను నిరాధారమైనవని కొట్టిపారేశారు. మరికొందరు పూర్తి విచారణకు డిమాండ్ చేశారు. మరో సంఘటనలో 2024లో ఐపీఎల్ అభిమానులకు హార్దిక్ పాండ్య టార్గెట్ అయ్యాడు. దాదాపు ప్రతి మ్యాచ్‌లో పాండ్యపై ముంబయి ఫ్యాన్స్ వ్యతిరేకత వ్యక్తం చేశారు. ముంబయి ఇండియన్స్‌కి తిరిగి రావడానికి గుజరాత్ టైటాన్స్‌ను వదిలేశాడనే పుకార్లు వినిపించాయి. రోహిత్ శర్మ ఉండగా కెప్టెన్సీ తీసుకోవడం వివాదాస్పమైంది. ఈ తీరు ముంబయి అభిమానులకే కాదు, ఐపీఎల్ అభిమానులకు కూడా నచ్చలేదు.



## కబడ్డీ లీగ్ టైటిల్ పోరుకు రెడీ

### అర్హత సాధించిన హరియానా, పాట్నా

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పికేఎల్)-2024 టైటిల్ పోరుకు రంగం సిద్ధమైంది. సెమీ ఫైనల్స్ ముగిసిన అనంతరం టైటిల్ పోరులో ఏఏజట్లు ఉన్నాయనేది తేలిపోయింది. సెమీఫైనల్స్‌లో హరియాణా స్టీలర్స్ వరుసగా రెండో సారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. పూణేలో జరిగిన తొలిసెమీఫైనల్లో హరియాణా స్టీలర్స్ 28-25 పాయింట్ల తేడాతో యూపీ యోధాస్‌ను ఓడించింది. తాజా సీజన్లో తిరుగులేని ఆధిపత్యంతో గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన హరియాణా స్టీలర్స్ సెమీస్‌లోనూ అదేజోరు కొనసాగించింది. ఆద్యంతం హోరాహోరీగా సాగిన పోరులో తొలి అర్ధభాగం ముగిసేసమయానికి హరియాణా 12-11తో ముందంజలో నిలిచింది.

ద్వితీయార్థంలో ప్రత్యర్థిని ఆలౌట్ చేసి ఒత్తిడితోకి నెట్టి చివరి వరకూ దాన్ని కొనసాగించిన స్టీలర్స్ తుది పోరుకు చేరింది. హరయాణా తరపున శివమ్ పతారె 7 పాయిం ట్లు, వినయ్ 6 పాయింఉట్ల సాధించారు. రాహుల్ సత్పా ల్ 5 పాయింట్లుతో ట్యాక్లింగ్‌లో అదరగొట్టాడు. ఓవరరాల్‌గా ఈ మ్యాచ్లో స్టీలర్స్ 15 రెయిడ్ పాయింట్లు సాధించగా, యూపీ యోధాస్ 18 రెయిడ్ పాయింట్లు ఖాతాలో వేసుకుంది. అయితే డిఫెన్స్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన స్టీలర్స్ ప్రత్యర్థిని ఒకేసారి ఆలౌట్ చేయడంతో పాటు, మరో రెండు ఎక్స్ట్రా పాయింట్లు సాధించి ముందంజ వేసింది. యూపీ యోధాస్ తరపున స్టార్ రెయిడర్ గగన్‌గౌడ 10 పాయింట్లతో పోరాడగా, భవానీ రాజ్‌పుత్, హితేశ్ చెరో 5 పాయింట్లు సాధించారు. కాగా రెండోసెమీ ఫైనల్లో మూడు సార్లు చాంపియన్ పట్నా పైరేట్స్ 32-28 పాయింట్ల తేడాతో మరో మాజీ చాంపియన్ దబంగ్ ఢిల్లీపై గెలుపొందింది. ఆధిక్యం చేతులు మారుతూ సాగిన పోరులో ఆఖర్లో ఒత్తిడిని అధిగమించిన పైరేట్స్ విజయతీరానికి చేరింది.



## టెస్టులో జింబాబ్వే జోరు

### అఫ్ఘానిస్థాన్ మ్యాచ్‌లో 586 పరుగులు

**ఢిల్లీ:** అఫ్ఘానిస్థాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో రెండో రోజు కూడా జింబాబ్వే జోరే కొనసాగింది. దీంతో ఆ జట్టు తమ టెస్టు చరిత్రలో అత్యధిక స్కోరు నమోదు చేసింది. కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (176 బంతుల్లో 104; 10 ఫోర్లు), బ్రియాన్ బెనెట్ (124 బంతుల్లో 110 నాటౌట్; 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీలతో మొత్తం మూడు శతకాల మోత మోగింది. తొలిరోజు ఆటలో సీన్ విలియమ్స్‌సెంచరీ సాధించాడు. ఓవర్‌నైట్ స్కోరు 4 వికెట్లు నష్టానికి 363 పరుగులతో రెండో రోజు ఆట కొనసాగించిన జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 135.2 ఓవర్లలో బారీగా 586 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. 2001లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో జింబాబ్వేచేసిన 9 వికెట్ల నష్టానికి 563 పరుగుల స్కోర్ ఇప్పటి వరకూ అత్యధిక పరుగులు కాగా, ఇప్పుడు దాన్ని సవరించింది. ఓవర్‌నైట్ బ్యాటర్లలో విలియమ్స్ ఎంతోసేపు నిలువలేదు. ఇర్విన్ తర్వాత వచ్చిన బెనెట్‌తో ఇన్నింగ్స్ను నడిపించాడు. ఈ క్రమంలో ఇద్దరు సెంచరీలు పూర్తిచేసుకున్నారు. టెయిలెండర్లు న్యూమన్ న్యామ్‌హురి (26; 2 ఫోర్లు, 1 సిక్స్), ముజరబని (19; 1 ఫోర్, 1 సిక్స్) చేసిన పరుగులతో జింబాబ్వే అత్యధిక స్కోరు సాధించింది. అఫ్ఘానిస్థాన్ బౌలర్లలో ఘజన్ఫర్ 3, నవీద్ జద్రాన్, జహీర్ ఖాన్, జియావుర్ రహ్మాన్ తలా 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన అఫ్ఘానిస్థాన్ ఆట ముగిసే సమయానికి 30 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. ఓపెనర్లు సిదిఖుల్లా అతల్ (3), అబ్దుల్ మాలిక్ (23; 1 ఫోర్) నిష్క్రమించగా, రహ్మ త్ షా (49 బ్యా టింగ్; 5 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ హష్మతుల్లా షాహిది(16 బ్యాటింగ్; 3 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. అఫ్ఘాన్ ఇంకా 491 పరుగులు వెనుకబడిఉంది.

## బంగారానికి పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** నిఫ్టీ, ఎస్‌అండ్ పీ 500 ఇండెక్స్ కంటే ఎక్కువ రాబడి ఈ ఏడాది బంగారం అందించింది. మార్కెట్ నిపుణుల లెక్కల ప్రకారం దాదాపు 27 శాతం రాబడితో ఈ ఏడాదిని ముగించనుంది. బంగారం వినియోగం పెరగడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక పరిస్థితులు దీనికి కారణంగా చెప్పవచ్చు. 2024వ సంవత్సరం బంగారానికి బాగా కలసి వచ్చింది. మరి 2025లో ఈ మార్కెట్ మరింత పెరగవచ్చనే అంచనాలు నెలకొన్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ఊహించిన విధంగానే డాలర్ బలపడింది. దీంతో నవంబర్ నుంచి బంగారానికి కొంతమెరుపువచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో బులియన్ మొత్తం డిమాండ్ వంద బిలియన్ డాలర్లను దాటింది. 2010 తర్వాత 2024లోనే బంగారం ధర బాగా పెరిగింది. ఈ లోహానికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దానికి పలుకారణాలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలలో యుద్ధాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఒక దేశంపై మరొకటి దాడులు చేసుకుంటున్నాయి ఇజ్రాయెల్ - ఇరాన్, ఉక్రెయిన్ - రష్యాల మధ్య జరుగుతున్న యుద్ధాలతో భయాందోళనలు కలుగుతున్నాయి. అలాగే సిరియాలో బషర్ అల్ అసద్ పాలన పతనంతో రాజకీయ గందరగోళం నెలకొంది. ఇలాంటి సమయంలో బంగారంపై పెట్టుబడులు పెట్టడమే సురక్షితమని ప్రజలు భావిస్తున్నారు. వివిధదేశాలకు చెందిన సెంట్రల్‌బ్యాంకులు ఈ యేడాది బంగారాన్ని బాగా కొనుగోలు చేశాయి. అలాగే యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు రేటు తగ్గింపులు కూడా బంగారాన్ని ఆకర్షణీయంగా మార్చాయి. ద్రవోల్బణం నుంచి రక్షణ కోరుకునే పెట్టుబడిదారులు బంగారం కొనుగోలుకు ఆసక్తి చూపారు. ఈ యేడాది అక్టోబర్ 30వ తేదీన బంగారం ఔన్సు ధర ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 2788.54 డాలర్లకు చేరింది. వచ్చే యేడాది ఈధర మరింత పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయి. 2025 డిసెంబర్ నాటికి 30,000డాలర్లకు చేరుతుందని చెబుతున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) అంచనాల ప్రకారం, ఆసియాలోని ఈక్విటీలు, రియల్‌ఎస్టేట్ నుంచి వచ్చే యేడాది బంగారానికి పోటీ ఎదురవుతుంది.




## మార్కెట్‌కు తొలి ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్స్ వచ్చే యేడాది జనవరిలో తన ప్రీమియం ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు సైబర్ స్టర్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో ఈ కారు ప్రత్యేకతలు, ఫీచర్లను వెల్లడించింది. మంచి డ్రైవింగ్ అనుభూతి కలిగేలా కొత్త కారును రూపొందించారు. దీని పనితీరు, పరిధి. ఇతర అంశాల గురించి తెలుసుకుందాం. దేశంలోనే అత్యంత ఖరీదైన ఎలక్ట్రిక్ కారుగా సైబర్ స్టర్ ఎంజీ ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఈకంపెనీ నుంచి జేఎస్ ఈవీ, కామెట్ ఈవీ, విండ్సర్ ఈవీ కార్లు విడుదలైన సంగతి తెలిసిందే. వీటి జాబితాలో కొత్తగా సైబర్ స్టర్ చేరనుంది. దేశంలోని ఎంజీ కంపెనీకి చెందిన డీలర్ షిప్‌ల ద్వారా మాత్రమే ఈ కారు విక్రయాలు జరుగుతాయి. ఇందు కోసం 12 ప్రధాన నగరాల్లో 12 కొత్త, ప్రత్యేకమైన లగ్జరీ షోరూమ్‌లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. సైబర్ స్టర్ కార్లను ప్రారంభంలో పరిమితి సంఖ్యలోనే సరఫరా చేస్తారు. ఎంజీ ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు ప్రత్యేకతల విషయానికి వస్తే ఈవీ వెనుక ఐదు లింక్ ఇండిపెండెంట్ సస్పెన్షన్, ఫ్రంట్ డబుల్ విష్ బోన్, ఏరో డైనమిక్ కమ్ బ్యాక్ డిజైన్ తో ఆకట్టుకుంటోంది. అలాగే దేశంలో సీజర్ డోర్లు కలిగిన మొట్టమొదటి ఎలక్ట్రిక్ కారు ఇదే కావడం విశేషం. భద్రత కోసం డ్యూయల్ రాడార్ సెన్సార్లు, యాంటీ పించ్ మెకానిజం ఏర్పాటు చేశారు. ఈ ఓపెన్ టాప్ స్పోర్ట్స్ కారు పొడవు 4,533ఎంఎం, వెడల్పు 1,912 ఎంఎం, ఎత్తు 1,328 ఎంఎం, వీల్ బేస్ 2,689 ఎంఎం ఉంటాయని సమాచారం. ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు ప్రీమియం సెగ్మెంట్‌లో సైబర్ స్టర్ అత్యంత శక్తివంతంగా ఉంటుందని భావిస్తున్నారు. దీనిలో 77 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఇది సన్నగా ఆకట్టుకునేలా ఉంటుంది. దీన్ని ఒక్కసారి పూర్తిగా ఛార్జింగ్ చేస్తే 570 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. కారు ముందు, వెనుక చక్రాలపై డ్యుయల్ ఎలక్ట్రిక్ మోటారును అమర్చారు. దీని నుంచి 503 బీహెచ్ పీ శక్తి, 710 ఎన్ఎం టార్కు విడుదల అవుతుంది. గంటకు 200 కిలోమీటర్ల కంటే ఎక్కువ గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు.



## థర్డ్ పార్టీ యాప్స్‌తో చెల్లింపులకు ఓకే!

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** యూపీఐ లావాదేవీల విషయంలో భారత్ దూసుకుపోతోంది. రోజురోజుకు యూపీఐ చెల్లింపు వ్యవస్థ మరింత మెరుగు పడుతోంది. ఈ యూపీఐ చెల్లింపుల విధానంలో ఆర్బీఐ కీలక మార్పులు చేసింది. ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ (పిపిఐ)లను అందిస్తున్న కంపెనీల వాలెట్లలో ఉన్న మొత్తాన్ని ఇక నుంచి థర్డ్ పార్టీ మొబైల్ అప్లికేషన్లను వినియోగించి చెల్లింపులు చేసుకునే విధానంమార్పులు చేసింది. ఈ మేరకు ఆర్బీఐ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కేవైసీ చేసుకున్న వినియోగదారులు ఈ థర్డ్ పార్టీ యాప్స్ నుంచి లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది. సాధారణంగా కొంత డబ్బును ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల్లో (పిపిఐలు) ముందుగా డిపాజిట్ చేయవచ్చు. వాటిని వాలెట్లు లేదా ప్రీపెయిడ్ కార్డులు అని పిలుస్తారు. మీరు వాటి ద్వారా యుపిఐ, ఆన్‌లైన్ లావాదేవీలకు చెల్లింపులు చేయవచ్చు. మీ బ్యాంక్ ఖాతాతో సంబంధం లేకుండా పిపిఐ డబ్బును ఖర్చు చేసుకునే వెలుసుబాటు ఉంటుంది. ప్రస్తుతానికి, ఈ చెల్లింపులను పీపీఐ ప్రొవైడర్ నుండి యూపీఐ ద్వారా చేయవచ్చు. ఇప్పటి నుండి ఈ పీపీఐలను ఏదైనా యూపీఐ యాప్‌కి లింక్ చేసుకుని లావాదేవీలు జరుపుకోవచ్చని ఆర్బీఐతెలిపింది. వాలెట్, యూపీఐ యాప్ వేర్వేరు కంపెనీల యాజమాన్యంలో ఉన్నప్పటికీ, వినియోగదారులు తమ వాలెట్‌లను యూపీఐ యాప్‌కి కనెక్ట్ చేయవచ్చు. అంటే వాలెట్‌లోని మొత్తాన్ని వినియోగదారు ఇతర యూపీఐ అప్లికేషన్‌లలో కూడా ఉపయోగించవచ్చు. ఉదాహరణకు.. మీరు మీఫోన్‌పే, పేటిఎంవాలెట్‌లో ఒక మొత్తాన్ని డిపాజిట్ చేశారని అనుకుందాం. ఇంతకుముందు,కంపెనీలు ఉపయోగించినప్పుడు మాత్రమే ఈ మొత్తాన్ని చెల్లింపుల కోసం ఉపయోగించుకునేందుకు అవకాశం ఉండేది. ఇప్పుడు మీరు మీ ఫోన్‌పే వాలెట్‌లోని డబ్బుతో చెల్లించడానికి ఇతర యుపిఐ యాప్‌లను ఉపయోగించవచ్చు. ఇది డిజిటల్‌గా చెల్లించేటప్పుడు వినియోగదారులకు కొత్త సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా గిఫ్ట్ కార్డ్‌లు, మెట్రో రైల్ కార్డ్‌లు, డిజిటల్ వాలెట్‌లను ఉపయోగించే పీపీఐ వినియోగదారులు మరింత ఉపయోగకరంగా ఉంటుంది.




## వచ్చే యేడాదిలో భారత్ ఎగుమతులకు కొత్త అవకాశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** భారత్ ఎగుమతులు భవిష్యత్తులో మరింత వేగంగా పెరగనున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా అధిక విలువైన మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో సామర్థ్యాన్ని పెంచుకుంటున్న నేపథ్యంలో అంతర్జాతీయ సవాళ్లను అధిగమించి అవకాశాలను భారత్ అందిపుచ్చుకోగలదని వారు చెబుతున్నారు. ప్రపంచ అనిశ్చితి, ఇతరసంఘర్షణలు ఉన్నప్పటికీ, 2025లో దేశం నుంచి ఎగుమతులు గణనీయంగా పెరగనున్నాయి. వచ్చే నెలలో అమెరికాలో కొత్త ప్రభుత్వం చైనా, మెక్సికో, కెనడాలపై అధిక సుంకాలను విధిస్తే, ఆ అవకాశాలను భారతీయ ఎగుమతిదారులు అందిపుచ్చుకుని ప్రయోజనం పొందవచ్చు. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రయత్నిస్తే ఎర్ర సముద్ర సంక్షోభం ఓ కొలిక్కి రావొచ్చు. తద్వారా రవాణాలో ఉన్న ఇక్కట్లు తొలగుతాయి. ప్రపంచ సరఫరా మెరుగుపడి, వ్యాపారులకు షిప్పింగ్ ఖర్చులు తగ్గుతాయి. ఇదే సమయంలో అదనపు సుంకాలు ఎగుమతిదారులపై ప్రభావం చూపుతున్నాయి. భారతీయ వస్తువులపై మన ప్రభుత్వం తరహాలోనే సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ధోరణి ఎగుమతి రంగంపై ఒత్తిడి కలిగించవచ్చు. మరో వైపు యూరోపియన్ యూనియన్ గ్రీన్ రెగ్యులేషన్స్, కార్బన్ బోర్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం (సిబిఎఎం),అటవీ నిర్మూలన చట్టాలు కూడా ఎగుమతి ఖర్చుల పెంపు, స్వేచ్ఛావాణిజ్య చర్చలను క్లిష్ట తరం చేయనున్నాయి. అంతర్జాతీయంగా వివిధ సవాళ్లు ఉన్నప్పటికీ అధిక విలువైన రంగాల మద్దతుతో భారత్ ఎగుమతుల రంగంలో తన సత్తాను చాటుందని థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు.



## వాణిజ్యం


## పిఎం సహాయనిధికి పోటెత్తిన విరాళాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కోవిడ్ మహమ్మారి తర్వాత పీఎం సహాయనిధికి విరాళాలు పోటెత్తాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పీఎం సహాయనిధికి రూ.912 కోట్ల విరాళాలు వచ్చాయి.స్వచ్ఛందవిరాళాలుగా రూ.909.64 కోట్లు, విదేశీ విరాళాలుగా రూ.2.57 కోట్లు వచ్చాయి. విరాళాలతో పాటు, వడ్డీ ఆదాయంగా రూ.170.38 కోట్లు కూడా పీఎం కేర్స్‌కు ముట్టాయి. ఇందులో రూ.154 కోట్లు సాధారణ ఖాతాలపై వడ్డీ ద్వారా, విదేశీ విరాళాల ఖాతా నుంచి 16.07కోట్లు వచ్చాయి. ఇంకా రూ.225 కోట్లు రీఫండ్‌ల రూపంలో వచ్చాయి. కేంద్రం సహా ఇతర రాష్ట్రాలు నిర్వహించే ప్రభుత్వ ఆస్పత్రులకు 50 వేల మేడ్ ఇన్ ఇండియా వెంటిలేటర్లు అందజేయడంతో రూ.202 కోట్లు రీఫండ్‌లుగా వచ్చాయి. రూ.439కోట్లు పంపిణీ కాగా.. 2022-23ఆర్థిక సంవత్సరంలో పీఎం సహాయనిధి నుంచి అవసరాలకోసం మొత్తం రూ.439 కోట్లను పంపిణీ చేసింది. పిల్లల కోసం రూ.346 కోట్లు, 99,986 ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల సేకరణకు రూ.91,87కోట్లు.. రీఫండ్‌లపై రూ.1.51కోట్లు, ఇతర ఛార్జీలరూపంలో రూ.24 వేలు ఖర్చయ్యాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం చివరినాటికి బ్యాలెన్స్‌రూ.6,284 కోట్లుగా ఉంది. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరం చివరినాటికిరూ.5,416 కోట్లతోపోలిస్తే 16శాతం ఎక్కువ. 2020-21 చివరినాటికి రూ.7,014 కోట్లు,2019-20 చివరి నాటికి రూ.3,077 కోట్లుగా పీఎం సహాయనిధి ముగింపు బ్యాలెన్స్ ఉంది. మొత్తంమీద పీఎం సహాయనిధికి 2019-20నుండి2022-23వరకు ఇలా నాలుగేళ్లలో మొత్తం రూ.13,605కోట్లు విరాళాలు అందాయి. స్వచ్ఛంద విరాళాలు రూ.13,067 కోట్లు కాగా.. విదేశీ విరాళాలు రూ.538 కోట్లుగా ఉన్నాయి.




## ఈ యేడాదిలో లగ్జరీ కార్ల విక్రయాలు రయ్..రయ్

**ముంబై, డిసెంబరు 28:** దేశంలో లగ్జరీ కార్లపై మోజు పెరుగుతోంది. రూ.50 లక్షలకు పైబడి ప్రీమియం మోడల్ విక్రయాలు ఈ ఏడాది మెరుగైన వృద్ధిని నమోదు చేశాయి. 2024లో గంటకు సగటున ఆరు కార్లు చొప్పున అమ్ముడయ్యాయి. ఐదేళ్ల క్రితం గంటకు రెండు చొప్పున మాత్రమే లగ్జరీ కార్ల అమ్మకాలు జరగ్గా.. నేడు అవి రెండు రెట్లు పెరిగాయి. సంపన్నులు పెరగడం, అభిరుచులు మారడం ఇందుకు కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో మరిన్ని కొత్త మోడల్స్‌ను తీసుకొచ్చేందుకు కార్ల కంపెనీల తయారీ ఆలోచన చేస్తోంది. 2020లో దేశీయంగా ప్రీమియం విక్రయాలు 20,500గా నమోదయ్యాయి. 2021లో ఆ సంఖ్య 28,600కు చేరగా, 2022లో 38వేలు, 2023లో 48 వేలుగా నమోదయ్యాయి. 2024లో ఈ సంఖ్య తొలి సారిగా 50వేల మార్కు దాటొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో మెర్సిడెస్ బెంజ్ అత్యధిక మార్కెట్ వాటాతో ముందు వరుసలో నిలిచింది. 2024లో సుమారు 20 వేల యూనిట్ల మార్కును అందుకోబోతోంది. ఈ కేలెండర్ సంవత్సరం తొలి 9 నెలల్లోనే 13శాతం వృద్ధితో 14,379 వాహనాలను ఈ సంస్థ విక్రయించింది. బీఎండబ్ల్యూ 5శాతం వృద్ధితో తొలి 9 నెలల్లో 10,556 కార్లను విక్రయించింది.సప్లయ్ చైన్ అవరోధాల మూలంగా ఆడియా ఇండియా సంస్థ.. విక్రయాల్లో 15 శాతం క్షీణత నమోదు చేసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.